Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 250 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 05-10-2025 పేజీలు : 12 వెల : 2/-

## హైదరాబాద్ నగరంలో పెరగనున్న బస్సు ఛార్జీలు... ఎందుకంటే?




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) బస్సు ఛార్జీలను సవరించనుంది. భాగ్యనగరం పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలను పెంచాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఆర్డినరీ బస్సుల్లో మొదటి స్టాప్ నుంచి మూడు స్టాపుల వరకు ఛార్జీని రూ. 5, నాలుగు స్టాపుల తర్వాత ఛార్జీని రూ. 10 వరకు పెంచనున్నారు.మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టాప్ వరకు రూ. 5, రెండో స్టాప్ నుంచి రూ.10 వరకు ఛార్జీలను పెంచాలని సంస్థ నిర్ణయించింది. పెరిగిన ధరలు అక్టోబర్ 6వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం విదితమే. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల డీజిల్ బస్సుల స్థానంలో రాబోయే రెండేళ్లలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారీగా ప్రవేశపెట్టాలని సంస్థ భావిస్తోంది. ఇందుకోసం మరో పది డిపోలను అదనంగా ఏర్పాటు చేయాలని

## దేశం కోసం అవసరమైతే మేం సరిహద్దులు దాటుతాం: రాజ్‌నాథ్ సింగ్



భారత ప్రజల రక్షణ, దేశ సమగ్రత కోసం ఎన్డీయే ప్రభుత్వం సరిహద్దులు దాటేందుకు కూడా సిద్ధంగా ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. దేశానికి ముప్పు వాటిల్లితే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకైనా వెనుకాడబోమని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా నిరూపించామని ఆయన అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ వైమానిక దాడులను కూడా ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.పహల్గామ్‌లో ఉగ్రవాదులు పౌరులను వారి మతం ఆధారంగా కాల్చి చంపారని, అయితే భారత్ మాత్రం మతం కోణంలో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు


# అల్లకల్లోలం.. దూసుకొస్తున్న శక్తి తుఫాన్..




ఇటీవలే భారీ వర్షాలు, వరదలతో తల్లడిల్లిన ముంబై మహా నగరానికి మరోసారి భారీ వర్ష సూచన చేసింది.ప్రస్తుతం అరేబియా సముద్రంలో శక్తి తుఫాన్ ఎక్కడ కేంద్రీకృతమై ఉందో చూడండి..శక్తి తుఫాన్ గుజరాత్‌లోని ద్వారకకు 420 కి.మీ. దూరంపాక్‌లోని కరాచీకి 290 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై నైరుతి దిశగా కదులుతోందిఆదివారానికి పశ్చిమ మధ్య అరేబియా సముద్రానికి చేరనుందిసోమవారం ఈశాన్య దిశగా కదులుతుందని % అంచనాశక్తి తుఫాన్ దూసుకొస్తున్న నేపథ్యంలో, మహారాష్ట్రలో హై అలర్ట్ ప్రకటించారు. ఉత్తర మహారాష్ట్ర తీరం, గుజరాత్ తీరం అల్లకల్లోలంగా మారింది. 'శక్తి' తుఫాను ప్రభావంతో ముంబైలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మహారాష్ట్రలోని థానే, పాల్ఘర్, రాయ్‌గడ్, రత్నగిరి, సింధుదుర్గ్‌లలో ఇవాల్టి నుంచి ఈ నెల 7 వరకు భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అక్టోబర్ 4 నుంచి 5 వరకు ఉత్తర మహారాష్ట్ర తీరం వెంబడి విపరీతమైన వేగంతో గాలులు వీస్తాయని, గంటకు 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.ఉత్తర కొంకణ్ జిల్లాలకు వరద ముప్పు ఉందని సూచించింది. ఇక గుజరాత్‌లోని ద్వారక, జామ్‌నగర్, పోర్‌బందర్, సూరత్, నవ్‌సారి, వల్సాడ్, దామన్, దాద్రానగర్ హవేలి ప్రాంతాలకు భారీ వర్ష సూచన ఇచ్చారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందాలను అలర్ట్ చేశారు. గుజరాత్, మహారాష్ట్రపై ఈ 'శక్తి' తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.శక్తి తుఫాన్ నైరుతి దిశగా కదులుతోంది. ఇది సోమవారం నాటికి ఈశాన్య దిశగా కదిలి, క్రమేపీ బలహీనపడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తమిళనాడులోని పలు జిల్లాలకు కూడా తుఫాన్ ముప్పు పొంచి ఉందని %×వీణ% తెలిపింది. పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తీర ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని సూచించింది.

**అరేబియా సముద్రంలో ఏర్పడిన శక్తి తుఫాన్.. తీవ్ర తుఫాన్‌గా మారిందని వెల్లడించింది. దీని ధాటికి గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. మహారాష్ట్ర, గుజరాత్ తీర ప్రాంతాల్లో దీని ప్రభావం కనిపిస్తోంది. ఈ తుఫాను భారత తీరానికి పశ్చిమ దిశగా, గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని %xవీణ% తెలిపింది. శక్తి తుఫాను ఈ ఏడాది అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుఫాన్.**

**శక్తి తుఫాన్ ధాటికి, అరేబియా సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఇక రుతుపవనాల ప్రభావంతో తుఫాన్ తీవ్రతరం అయింది. గుజరాత్ తీరంలో అరేబియా సముద్రం భయంకరంగా మారింది. మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లొద్దని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. గుజరాత్‌లోని ద్వారక దగ్గర పశ్చిమ నైరుతి దిశగా తుఫాను అరేబియా సముద్రంలో కదులుతోంది. ఆదివారం వరకు గుజరాత్, ఉత్తర మహారాష్ట్ర తీరం, పాకిస్తాన్ తీరం వెంబడి సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, తీరం ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది.**



## దేశవ్యాప్తంగా 47 స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు.. పీఎం-

ప్రధానమంత్రి రూ. 60,000 కోట్ల పెట్టుబడితో కేంద్ర ప్రాయోజిత పథకం అయిన %ూవీ-ూజుఖ% అడ్వాన్స్డ్ ఐటీఐల ద్వారా ప్రధానమంత్రి నైపుణ్యం, ఉపాధి పరివర్తనను ప్రారంభించారు. ఈ పథకం కింద, దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను 200 హబ్ ఐటీఐలు, 800 స్పోక్ ఐటీఐలతో కూడిన హబ్-అండ్-స్పోక్ మోడల్‌గా అప్‌గ్రేడ్ చేస్తారు.%భారత ప్రధానమంత్రి మోదీ రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత-కేంద్రీకృత కార్యక్రమాలను ఆవిష్కరించారు. ప్రధానమంత్రి రూ. 60,000 కోట్ల పెట్టుబడితో కేంద్ర ప్రాయోజిత పథకం అయిన %ూవీ-ూజుఖ% అడ్వాన్స్డ్ ఐటీఐల ద్వారా ప్రధానమంత్రి నైపుణ్యం, ఉపాధి పరివర్తనను ప్రారంభించారు. ఈ పథకం కింద, దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐలను 200 హబ్ ఐటీఐలు, 800 స్పోక్ ఐటీఐలతో కూడిన హబ్-అండ్-స్పోక్ మోడల్‌గా అప్‌గ్రేడ్ చేస్తారు. ప్రతి హబ్ సగటున నాలుగు స్పోక్‌లకు అనుసంధానించి, అధునాతన మౌలిక సదుపాయాలు, ఆధునిక ట్రేడ్‌లు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్‌లు, ఇంక్యుబేటర్ సౌకర్యాలతో కూడిన క్లస్టర్‌లను ఏర్పాటు చేస్తారు.ప్రధాన మంత్రి మోదీ బీహార్‌లో ముఖ్యమంత్రి నిశ్చయ్ స్వయం సహాయ భత్య పథకాన్ని కూడా ప్రారంభించారు. దీని కింద ఐదు లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రెండేళ్లపాటు నెలకు రూ. 1,000 భత్యం అందించడం జరుగుతుంది. పరిశ్రమ ఆధారిత కోర్సులు, వృత్తి విద్యను ప్రోత్సహించడానికి బీహార్‌లోని జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించారు. బీహార్‌లోని నాలుగు విశ్వవిద్యాలయాలలో కొత్త విద్య, పరిశోధన సౌకర్యాలకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. బీహార్‌లో పాట్నా కొత్త

మిగితా 2లో




## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మారదు

- మావోయిస్టులతో చర్చలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేవన్న అమిత్ షా
- లొంగిపోతారా లేక కూంబింగ్ ఎదుర్కొంటారా అంటూ వ్యాఖ్యలు

## ఇక మాట్లాడుకోవడాలు లేవు... లొంగిపోవడమే!: మావోయిస్టులకు తేల్చిచెప్పిన అమిత్ షా



మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కరాఖండిగా తేల్చి చెప్పారు. ఆయుధాలు వీడి లొంగిపోవడం లేదా భద్రతా బలగాల కూంబింగ్ ఆపరేషన్లను ఎదుర్కోవడం మినహా వారికి మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ఉన్న ఆయన శనివారం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు 2026 మార్చి 31వ తేదీని డెడ్‌లైన్‌గా నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు బస్తర్ వచ్చిన అమిత్ షా, జగదల్‌పూర్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడారు. ఇటీవల మావోయిస్టులు చర్చలకు సిద్ధమంటూ కరపత్రాలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశంలోనే అత్యుత్తమ పునరావాస విధానం అమలులో ఉంది. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం

మిగితా 2లో




## ఉన్న మాటంటే ఉలుకెందుకు?




## బ్యాంకుల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల అన్ క్లెయిమ్డ్ ఆస్తులు.. మీ సొమ్ము మీరు తీసుకోండి

# ఇక మాట్లాడుకోవడాలు లేవు... లొంగిపోవడమే!: మావోయిస్టులకు తేల్చిచెప్పిన అమిత్ షా

దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. చర్చల్లో మాట్లాడుకోవాల్సింది ఇంకేం మిగిలుంది?" అని అమిత్ షా ప్రశ్నించారు.దారి తప్పిన మావోయిస్టులను తిరిగి జనజీవన స్రవంతిలోకి రప్పించేందుకు గ్రామస్తులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికే 4.40 లక్షల కోట్ల రూపాయలు విడుదల చేశామని, దీని ఫలితంగా కొత్త పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఏర్పాటయ్యాయని వివరించారు. నక్సల్ హింస బాధితుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 15,000 ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు సత్ఫలితాలనిస్తున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. గడిచిన నెలలోనే 500 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. ఏదైనా గ్రామం నక్సల్ రహితంగా మారితే, దాని అభివృద్ధికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయలు విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం, గత 13 నెలల్లో భద్రతా బలగాలు జరిపిన ఆపరేషన్లలో 305 మంది మావోయిస్టులు హతమవగా, 1,177 మంది అరెస్ట్ అయ్యారు. మొత్తం 985 మంది లొంగిపోయారు. ఒక్క బీజాపూర్ జిల్లాలోనే ఈ ఏడాది 410 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.మావోయిస్టులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని మరోసారి పేర్కొన్నారు. మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు.. మావోయిస్టులతో మాట్లాడటానికి ఏమీ లేదు.. ఆయుధాలు వదిలేసి లొంగిపోతామంటే స్వాగతిస్తాం.. లొంగిపోయిన వారందరికీ పునరావసం కల్పిస్తాం..అంటూ స్పష్టంచేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా శనివారం చత్తీస్‌గఢ్‌లో సుడిగాలి పర్యటన చేశారు. బస్తర్‌లో దసరా దర్బార్‌కు హాజరయ్యారు. ఆదివాసీలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. బస్తర్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. మావోయిస్టులు ఆయుధాలు విడిచి లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్నారు అమిత్‌షా .మావోయిస్టులు ఆయుధాలు వదిలి లొంగిపోయేలా ఆదివాసీ నేతలు ఒత్తిడి తేవాలన్నారు అమిత్‌షా. మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్నారు. ఏవిషయంపై చర్చలు కావాలంటున్నారో చెప్పాలన్నారు. మార్చి 31, 2026 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. ప్రభుత్వంతో చర్చల విషయంలో మావోయిస్టుల అగ్రనేతల మధ్య విభేదాలు నెలకొన్న సమయంలో అమిత్‌షా ప్రకటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని.. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు అమిత్‌షా. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని.. పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని అమిత్‌షా ప్రశ్నించారు. బస్తర్ లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు.మార్చి 31, 2026 తర్వాత ఇటువంటి గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అమిత్‌షా స్పష్టం చేశారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని.. భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

# ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మారదు

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెం డర్ ప్రక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడారు. 2017-18లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీ జినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే బిఆర్ఎస్ ప్ర భు త్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వ హించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభు త్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉ న్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధ ర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేటు ఇప్పించి రైతులను ఒప్పించానన్నారు. తాను మంత్రి అయిన కొత్తలో 6 శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూ ర్తి చేశామని చెప్పారు. 4లేన్ల రీజినల్ రింగ్ రో డ్డుపై 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6 లేన్లుగా మా ర్చుకున్నామని తెలిపారు. సంగారెడ్డి నుండి న ర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవపూర్ వ యా భువనగిరి, చౌటుప్పల్ వరకు 161.518 కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. %ూశ్రీంశీ =ఝుం% - సిటీ బస్సు ఛార్జీల పెంపు %ూఀజవతీఅంవఎవత్% మరిన్ని కనుగొనండి కెరీర్ గైడెన్స్ జ్యోతిష్య సేవలు ఆంధ్రప్రదేశ్ వార్తలు సినిమా ప్రీమియర్ టిక్కెట్లు వ్యాపార వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు జాబ్ నోటిఫికేషన్స్ సినిమా రివ్యూ బ్లాగులు క్రైమ్ థ్రిల్లర్ పుస్తకాలు ఈ-పేపర్ చందా భూసేకరణ కోసం రూ. 6వేల కోట్లు : భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం, రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్‌మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని, జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన, ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల ఓఆర్ఆర్ ను రూ.7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్‌ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని, వాళ్ల ట్రాప్ లో పడవద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలేదని, రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యం ఇవ్వలేదని, ఇంటికి ఉచిత కరెంట్ ఇవ్వలేదు కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేశారని ఎద్దేవా చేశారు. నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తి అని, తన పేరు చెప్పి గౌరెల్లి - భద్రాచలం హైవే , ఎల్బీనగర్ - మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ విజయవాడ హైవే 8 లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని మరోమారు స్పష్టం చేశారు.

# ఉన్నమాటంటే ఉలుకెందుకు?

హైదరాబాద్: ఉన్న మాట అంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉలికిపడుతున్నారని అసెంబ్లీలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానందగౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రశ్నించారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎల్బీనగర్ టిమ్స్‌ను సందర్శిస్తే కాంగ్రెస్ నేతలు ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. హరీశ్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను శనివారం సంయుక్త ప్రకటనలో ఖండించారు.24 /7 ప్రజా సమస్యల పరిషారం కోసం తపించే నాయకుడు హరీశ్‌రావు అని తెలిపారు. ఎల్బీనగర్ టిమ్స్‌ను హరీశ్‌రావు సందర్శిస్తే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే అని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. వర్షాలు ఉన్నపుడే ఉ సిర్లు వచ్చినట్టు ఎన్నికలున్నపుడే కాంగ్రెస్ నేతలు వస్తారని, అది కాంగ్రెస్ నేతల లక్షణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నాయకుల అలవాటును హరీశ్‌రావుకు ఆపాదిస్తే ప్రజలు నవ్వుకోరా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు ఇటీవలే సిద్దిపేటలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని సందర్శించారని, అకడేమీ ఎన్నికలు లేవని చురుకలంటించారు. బీఆర్ఎస్ పాలనలో వైద్య ఆరోగ్య మంత్రిగా హరీశ్‌రావు ఎన్ని సంసరణలు తెచ్చి ప్రజల మన్ననలు పొందారో అందరికీ తెలుసని, కళ్లుండీ చూడలేని కబోదులు కాంగ్రెస్ నేతలేనని వివేకానందగౌడ్, కాలేరు వెంకటేశ్ విమర్శించారు. హరీశ్‌రావు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం చేతకాక ఆయనపై కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టులు, కమీషన్ల దందాల్లో తలమునకలయ్యే కాంగ్రెస్ నేతలా హరీశ్‌రావు చిత్తశుద్ధిని శంకించేది? అని మండిపడ్డారు. జిల్లాకో మెడికల్ కాలేజీ, బస్తీ దవాఖానలు కేసీఆర్ హయాంలో కట్టించకపోతే కాంగ్రెస్ నేతలు కట్టించారా? అని నిలదీశారు. హరీశ్‌రావు టిమ్స్ సందర్శించేదాకా కాంగ్రెస్ నేతలకు టిమ్స్ భవనాలు కడుతున్నారనే విషయం తెలుసా? అని ప్రశ్నించారు. వైద్య ఆరోగ్యరంగానికి సంబంధించి కాంగ్రెస్ నేతలు ఏమైనా చెప్పదలచుకుంటే సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాలి గానీ, హరీశ్‌రావుకు కాదని హితవుపలికారు.

# బ్యాంకుల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల అన్ క్లెయిమ్డ్ ఆస్తులు.. మీ సొమ్ము మీరు తీసుకోండి:

బ్యాంకులు, నియంత్రణ సంస్థల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల విలువైన ఆర్థిక వనరులు ఎటువంటి క్లెయిమ్ చేయబడకుండా నిలిచిపోయాయని, ఆయా సంస్థలు వాటిని అర్హులకు చేరేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం నాడు సూచించారు. గుజరాత్ గాంధీనగర్‌లో మూడు నెలల పాటు జరగనున్న 'మీ సొమ్ము - మీ హక్కు' అనే కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ, అవగాహన, ప్రచారం, కార్యాచరణ అనే మూడు అంశాలపై దృష్టి సారించాలని కోరారు.సదరు నిధులకు సంబంధించిన క్లెయిమ్‌లు పరిష్కరించబడని కారణంగా, అవి సరైన లబ్ధిదారులకు చేరకుండా ఉన్నాయని ఆమె తెలిపారు. బ్యాంకు డిపాజిట్లు, బీమా, ప్రావిడెండ్ ఫండ్, షేర్లు మొదలైన రూపాల్లో ఈ నిధులు బ్యాంకులు, ఇతర నియంత్రణ సంస్థల వద్ద ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన పత్రాలతో వచ్చి తమ సొమ్మును తిరిగి పొందాలని ఆమె సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వం కేవలం సంరక్షకుడి పాత్ర పోషిస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఎవరూ క్లెయిమ్ చేయని నగదు దీర్ఘకాలంలో ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు బదిలీ అవుతూ ఉంటుందని నిర్మలా సీతారామన్ వివరించారు. బ్యాంకుల నుంచి ఆర్బీఐకి, సెబీ నుంచి మరో సంస్థకు ఇలా నగదు మారుతుందని ఆమె తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థిక వనరుల కోసం ప్రభుత్వం 'ఉద్గమ్' పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిందని, దీని ద్వారా పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు.

పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని నిర్మలా సీతారామన్ నొక్కి చెప్పారు. అవసరమైతే బ్యాంకులు గ్రామాల్లో ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. క్లెయిమ్ చేయని మొత్తాన్ని అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు.

## కోల్డ్రిఫ్ సిరప్‌ను వాడొద్దు.. ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిక

హైదరాబాద్: పిల్లల్లో దగ్గు నివారణకు కోల్డ్రిఫ్ (పారాసిటమల్, ఫినైల్ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్, క్లోర్‌ఫెనిరమిన్ మలేట్) సిరప్‌ను ) వాడొద్దని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఈ సిరప్ తాగి 11 మంది చిన్నారులు మృతి చెందడంతో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శనివారం ఈ హెచ్చరికలు జారీ చేసింది. తమిళనాడు కాంచిపురం జిల్లా సుంగువచతిరంలోని శ్రేసన్ ఫార్మా కంపెనీలో తయారైన ఎస్ఆర్ 13 బ్యాచ్ నంబర్ కోల్డ్రిఫ్ సిరప్‌లో డైఇథిలీన్ ట్గ్లైకాల్ (%ణజు+%) అనే విషపూరిత పదార్థాలు ఉన్నట్టు ఆరోపణలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం




ప్రజలను అప్రమత్తం చేసింది.ఇప్పటికే ఎవరైనా ఈ సిరప్‌ను కలిగి ఉన్నట్టయితే వెంటనే డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ టోల్ ఫ్రీ నంబర్ 1800-599-6969 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించింది. ప్రస్తుతం తెలంగాణలో రిటైలర్లు, హోల్‌సేలర్లు, దవాఖానాల్లో ఉన్న ఎస్ఆర్ 13 బ్యాచ్ నంబర్ కోల్డ్రిఫ్ సిరప్‌ను ఫ్రీజ్ చేయాలని డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లను ఆదేశించింది. కాగా, ఐదేండ్ల కంటే తక్కువ వయసున్న చిన్నారులకు దగ్గు సిరప్‌లను సిఫారసు చేయవద్దని, ఐదేండ్ల కంటే ఎక్కువ వయసున్న చిన్నారులకు సైతం తగిన మోతాదులో మందులు సిఫారసు చేయాలని శు క్రవారం కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని వైద్యులకు సూచించింది.

## దేశవ్యాప్తంగా

### 47 స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు.. పీఎం-

క్యాంపస్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు.యువత కోసం వివిధ పథకాలను ప్రారంభిస్తూ, ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, గత పదేళ్లలో తమ ప్రభుత్వం 4000 ఐటీఐలను ఆధునీకరించిందని ప్రధాని మోదీ తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై యువత ఫోకస్ పెట్టాలన్నారు. యువతకు ఎంతో శక్తి ఉందని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జీఎస్టీ సంస్కరణల లాభాలు కూడా బిహార్ యువతకే ఎక్కువగా అందుతున్నాయన్నారు. "గత రెండు దశాబ్దాలలో, బీహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతను ఉపాధితో అనుసంధానించింది. బీహార్ యువతకు దాదాపు 10 లక్షల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వబడ్డాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.

## హైదరాబాద్ నగరంలో

### పెరగనున్న బస్సు ఛార్జీలు... ఎందుకంటే?

నిర్ణయించింది.హైదరాబాద్ సికింద్రాబాద్ పరిధిలోని సిటీ బస్సు ఛార్జీలు పెరిగాయి. ఈ నెల 6 నుంచి అదనపు చార్జీలు అమలులోకి రానున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల మౌలిక సదుపాయాల వ్యయాన్ని సమకూర్చుకునేందుకు సిటీ బస్సుల్లో అదనపు ఛార్జీని విధిస్తున్నట్లు ఆర్‌టిసి సంస్థ వెల్లడించింది. ఇందుకు ప్రభుతం ఇదివరకే అనుమతించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో అదనపు ఛార్జీని వసూలు చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈఆర్డినరీ, ఈఎక్స్‌ప్రెస్ బ స్సుల్లో మొదటి మూడు స్టేజిలకు రూ. 5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీని సంస్థ విధించింది. మెట్రో డీలక్స్, ఈమెట్రో ఎసి సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ. 5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీని వసూలు చేయనున్నారు. హైదరాబాద్ భవిష్యత్ బాగు కో సం వాడకలోకి తీసుకువస్తోన్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలు ఆదరించాలని, నగర ప్రజా ర వాణా ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చబోతున్న ఈ గ్రీన్ జర్నీలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆర్‌టిసి ప్రజలకు సూచించింది. పర్యావరణహిత %ూఀజవతీఅంవఎవత్% మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తాపత్రికలు చందా జ్యోతిష్య సేవలు వార్తల సబ్‌స్క్రిప్షన్ లైఫ్ స్టైల్ ఉత్పత్తులు స్థానిక వార్తలు ఆధ్యాత్మిక కంటెంట్ క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు టెక్ ట్రెండ్స్ వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ లైఫ్ స్టైల్ కార్యక్రమానికి సహకరించి గతంలో మాదిరిగానే ఆర్‌టిసి సేవలను ప్రోత్సహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. హైదరాబాద్ లో కాలుష్యరహిత ప్రజా రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. నగరవాసులను అనారోగ్యానికి గురి చేసే వాయు కాలుష్యాన్ని తగ్గించడం, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను వినియోగించాలని ప్రభుత్వం ఆర్‌టిసిని ఆదేశించింది. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల 2027 నాటికి 2800 ఎలక్ట్రిక్ బస్సులను డీజిల్ బస్సుల స్థానే ప్రవేశ పెట్టాలని నిర్దేశించింది. నగరంలోని ప్రజా రవాణా వ్యవస్థను క్లీన్ అండ్ గ్రీన్ దిశగా నడిపించేందుకు ఈ నిర్ణయం ఒక శుభ సంకేతం. పర్యావరణ పరిరక్షణలో ఇది విప్లవాత్మక అడుగుగా సంస్థ భావిస్తోంది. పూర్తి స్థాయిలో 2800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు వినియోగంలోకి వస్తే వ్యక్తిగత వాహనాల కొనుగోళ్లు తగ్గడంతో పాటు ప్రజా రవాణా వినియోగం పెరుగుతోందని, ఫలితంగా వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలు తగ్గుతాయని, నగరవాసులకు శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బులు తగ్గి, ప్రజల ఆయుర్థాయం మెరుగుపడుతుంది భావిస్తోంది. ప్రభుత్వ ఆదేశాలతో 2800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు ఆర్‌టిసి యాజమాన్యం ఇప్పటికే చర్యలు చేపట్టింది. రాబోయే రెండేళ్లలో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను వాడకంలోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందించింది. ఎలక్ట్రిక్ బస్సులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకుంటోంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ లో 25 డిపోలున్నాయి. అందులో 6 డిపోల పరిధిలో 265 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, ఈ ఏడాదిలో మరో 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తున్నాయి. ఒక్కో డిపోలో రూ.8 కోట్ల వ్యయంతో పూర్తిస్థాయిలో చార్జింగ్ కోసం హెచ్‌టీ కనెక్షన్లను టిజిఎస్‌పిడిసిఎల్, ట్రాన్ కో ద్వారా నిర్మించింది. రాబోయే 2800 కొత్త ఎలక్ట్రిక్ బస్సుల కోసం 19 డిపోల్లో చార్జింగ్ కోసం హెచ్‌టీ కనెక్షన్లను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా హైదరాబాద్ లో ప్రజా రవాణాను మరింతగా విస్తరించేందుకు కొత్తగా 10 డిపోలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కొత్తగా 10 చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మౌలిక సదుపాయాలకు రానున్న సంవత్సరంలో రూ.392 కోట్ల మేర వ్యయమవుతుందని ఆర్‌టిసి అధికారులు అంచనా వేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్‌టిసి ఈ ఆర్థిక భారాన్ని మోయలేదు. ప్రభుత్వం, ప్రజల సహకారంతో ఈ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటోంది.

## అన్ని పార్టీలకు అగ్నిపరీక్ష

ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎ న్నికలు అధికార కాంగ్రెస్, ప్రధాన ప్ర తిపక్ష బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీలకు అగ్నిపరీక్షగా మారాయి. ఈ రెండు గండాలతో మన : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎ న్నికలు అధికార కాంగ్రెస్, ప్రధాన ప్ర తిపక్ష బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీలకు అగ్నిపరీక్షగా మారాయి. ఈ రెండు గండాలతో అధికార, ప్రతిపక్ష పార్టీల రాజకీయ భవితవ్యం ముడిపడి ఉండటంతో అన్ని పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఒకవై పు స్థానిక ఎన్నికలు, మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఒకదాని వెంట ఒక టి జరుగనుండటంతో సర్వశక్తులు ఒ డ్డి ఏ విధంగా అయినా గెలిచితీరాలన్న గట్టి పట్టుదలతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎత్తుకు పైఎత్తులతో పావులు కదుపుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల కంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక జరుగబోతున్నట్టు అధికార కాంగ్రెస్ పార్టీ ముందుగా సంకేతాలు ఇవ్వడంతో %ూశ్రీంశీ =ఝుం% - సిటీ బస్సు ఛార్జీల పెంపు %ూఀజవతీఅంవఎవత్% మరిన్ని కనుగొనండి ఈ-పేపర్ చందా తెలంగాణ న్యూస్ రాజకీయ పార్టీ సభ్యత్వం ఫోటోగ్రఫీ పరికరాలు ఆధ్యాత్మిక పర్యటనలు జ్యోతిష్య సేవలు తాజా వార్తలు టెక్ ట్రెండ్స్ ఆధ్యాత్మిక కంటెంట్ వ్యాపార సమావేశాలు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీతను ప్రకటించింది. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాన్ని మార్చుకొని ఉప ఎన్నిక కంటే ముందే స్థానిక ఎన్నికలకు శంఖం పూరించింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరో తేలిపోవడంతో అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదునుపెట్టి అభ్యర్థి ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇంచార్జీలుగా నియమించిన ముగ్గురు మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగే శ్వరరావు, వివేక్ వెంకటస్వామిలకు అభ్యర్థి ఎంపికపై ప్రతిపాదనలు పంపించాలని కోరింది. అభ్యర్థి ఎంపిక మొదలు గెలిపించే వరకు ఈ ముగ్గురు మంత్రులదే బాధ్యత అని పార్టీ అధిష్ఠానం టాస్క్ విధించింది. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే వారి కుటుంబ సభ్యులకు టికెట్ ఇవ్వడం వల్ల సానుభూతితో గెలుస్తారన్న ప్రతిపక్ష బీఆర్ఎస్ అంచనా నెరవేరదని, కంటోన్మెంట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమియే ఇందుకు నిదర్శనమని, అక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దించడంతో విజయం సాధించినట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలోనూ అన్ని కోణాల నుంచి బలమైన అభ్యర్థిని రంగంలోకి దించడానికి అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. గత శాసనసభ ఎన్నికలలో హైదరాబాద్ నగరం నుంచి ఒక్కరు కూడా గెలువకపోయినప్పటికీ కంటోన్మెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో అంతకుముందు బీజేపీ నుంచి పోటి చేసి ఓటమి పాలైన శ్రీ గణేశ్‌కు టికెట్ ఇచ్చి వ్యూహత్మకంగా కాంగ్రెస్ విజయం సాధించిన విషయం తెలిసిందే. %ూశ్రీంశీ =ఝుం% - అమెరికాలో కాల్పులు..హైదరాబాద్ విద్యార్థి మృతి అదేరకమైన వ్యూహాలకు కాంగ్రెస్ పార్టీ పదును పెడుతోంది. ఉప ఎన్నిక జరిగే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ముగ్గురు మంత్రులను ఇన్‌చార్జీలుగా నియమించడమే కాకుండా గడిచిన రెండు నెలలుగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ నియోజకవర్గ ప్రజలకు చేరువకావడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు ఈ నియోజకవర్గంలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో మైనార్టీ ఓటర్లు ఉండటంతో ముందుగానే ఎంఐఎం పార్టీతో అవగాహనకు వచ్చింది. ఇక్కడి నుంచి ఎంఐఎం అభ్యర్థిని బరిలోకి దించకుండా ఆ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చే విధంగా వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగానే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా అమేర్‌ఖాన్‌ను తప్పించి అజారుద్దీన్‌ను ఎంపిక చేసినట్టు రాజకీయ వర్గాలలో గుసగుసలు వినిపించాయి. బీఆర్ఎస్ ఎంపిక చేసిన అభ్యర్థి కుటుంబ నేపథ్యం నాన్ లోకల్ కావడంతో పూర్తిగా స్థానికత, సామాజిక సమీకరణ కోణాలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థిని ఎంపిక చేసే దిశగా కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. మరోవైపు జూబ్లీహిల్స్ సిట్టింగ్ సీటు కాంగ్రెస్‌ది కాదు. ఇక్కడ తిరిగి గెలువడమనేది కాంగ్రెస్ కంటే సిట్టింగ్ సీటు అయిన బీఆర్ఎస్‌కే అత్యంత ప్రతిష్టాత్మకం. పైగా గత శాసనసభ ఎన్నికలలో హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరు కూడా గెలుపొందలేదు. అలాంటి చోట ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడం ద్వారా బీఆర్ఎస్‌ను రాజకీయంగా మరింత బలహీనపరిచినట్టు అవుతుందని అంచనా వేస్తోంది.

సత్యమేవ జయతే

ఆదివారం 05 అక్టోబర్ 2025

# ఐటీ శాఖ మంత్రిని కలిసిన మాజీ శాసనసభ్యులు

# మైనంపల్లి హన్మంత్ రావ్, బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4,సత్యమేవ జయతే ప్రతినిధి:- దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబుని తన నివాసంలో మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావ్,రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, ఆనంద్,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ బి ఆర్ ఎస్ కైవసం చేసుకుంటుంది: వికారాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..శనివారం వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి నివాసంలో కలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యేమహేష్ రెడ్డి గారు మరియు తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి .భేటీ అయ్యారు.

ఈ సందర్బంగా వారు ఒకరికొకరు జమ్మి పెట్టుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా ప్రస్తుత రాజకీయాలు మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైన సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని త్వరలో కలుస్తామని తెలిపారు...

## జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు.... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్:జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవ్వరు కూడ రావద్దని తెలిపారు..

## బెల్టు షాపులు ఎత్తివేయాలంటూ ఎక్సైజ్ ఆఫీసు ముట్టడి.

## - చర్యలు లేకపోతే ఆఫీసుకు తాళం వేస్తాం.

## - పాత తాండూరు ప్రజల నిరసన...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా:తాండూరు, : రాత్రి, పగలు తేడా లేకుండా నిర్వహిస్తున్న బెల్టు షాపుపై తాండూరు మున్సిపల్ పరిధి పాత తాండూరు ప్రజలు భగ్గుమన్నారు. బెల్టుషాపు ఎత్తివేయాలంటూ తాండూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించారు.శనివారం ఎక్సైజ్ కార్యాలయం వద్ద పాత తాండూరు వాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాత తాండూరులోని తెలుగు గడ్డ ప్రాంతంలో రెండు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాత్రింబవుళ్లు నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపడుతున్నారని, పెద్దలు. యువకులు మద్యానికి బానిసలు అవుతన్నారని అన్నారు. మద్యం విక్రయాల వల్ల పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం మత్తులో ఓ వ్యక్తి కూడా చనిపోయాడని గుర్తుచేశారు. బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్సైజ్ కార్యాలయానికి తాళం వేసేందుకు అయినా వెనుకాడేది లేదని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఉన్నతాధికారులకు విషయం తెలిపి చర్యలు తీసుకునేలా చూస్తామని చెప్పడంతో ప్రజలు శాంతించి నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రం శ్రీధర్, గుండప్ప, పాత తాండూరు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు..

# అడవి పందుల నుండి పంటలను రక్షించుకుందాం..

## రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలి - ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పంట పొలాల చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేయవద్దంటూ పరిగి ఎమ్మెల్యే %ం% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ...

గ్రామాల్లోకి వచ్చి పంట పొలాలను పాడుచేస్తున్న అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దామని అన్నారు.

పంట పొలాలను రక్షించేందుకు వేసిన విద్యుత్ కంచె రైతులనే బలి తీసుకుంటుందని,పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 మంది రైతులు పంటలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన కంచెకు బలి అయ్యారని తెలియజేశారు.లి

తమ పంటను రక్షించేందుకు విద్యుత్ కంచె ఏర్పాటు చేసి పక్క పొలం రైతులకు కూడా ప్రాణాలను బలి తీసుకుంటున్నారన్నారు. తమ పంట పొలాలకు కంచెలుగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి రైతులను బలి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.

రైతుల పంట పొలాలను పాడు చేసే అడవి పందులు ఉన్న వివరాలను లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకుంటే చట్టపరంగా ఏర్పాటు చేసిన (హంటర్) షూటర్ ద్వారా అడవి పందులను అంతం చేస్తున్నారని తెలియజేశారు.రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలియజేశారు.

అడవి పందుల బేడుద ఉన్న రైతులు మీ గ్రామం యొక్క స్పెషల్ ఆఫీసర్ లేదా పంచాయతీ కార్యదర్శి ద్వారా క్రింద ఉన్న ఫార్మ్ పై సంతకం చేయించి అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్,భాస్కర్ రెడ్డి, శ్రీధర్, రహీం పటేల్, పెంటన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# జపాన్ తొలి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించినబోతున్న ఐరన్ లేడీ సనే తకైచి..!



లిబరల్ డెమోక్రటిక్ పార్టీ కొత్త అధ్యక్షురాలిగా మాజీ ఆర్థిక భద్రతా మంత్రి సనే తకైచిని ఎన్నికయ్యారు. మాజీ ప్రధాన మంత్రి జునిచిరో కోయిజుమి కుమారుడిని ఓడించి తకైచి ఎన్నికల్లో విజయం సాధించారు. కోయిజుమి ప్రస్తుతం దేశ వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. ప్రధాన మంత్రిగా తకైచి నియామకంపై పార్లమెంట్ త్వరలో ఓటు వేయనుంది.%జపాన్ చరిత్రలో తొలిసారిగా ఒక మహిళ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించబోతున్నారు. జపాన్ ఉక్కు మహిళగా పేరుగాంచిన సనే తకైచి లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (%ాణ్రూ%) అధ్యక్ష పదవిని గెలుచుకున్నారు. దీంతో తకైచి తదుపరి ప్రధానమంత్రి అవుతారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జపాన్‌లోని అత్యంత ఉదారవాద రాజకీయ నాయకులలో ఒకరిగా మాజీ ప్రధాన మంత్రి జునిచిరో కొయిజుమి కుమారుడు, పర్యావరణ మంత్రి షింజిరో కొయిజుమిని అధికార పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో సనే తకైచి ఓడించారు. జపాన్‌లో మెజారిటీ పార్టీ అధినేత ప్రధానమంత్రి అవుతారు. కాబట్టి, ఆమె తదుపరి ప్రధానమంత్రి కావడం దాదాపు ఖాయం..!

లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (%ాణ్రూ%) కొత్త అధ్యక్షురాలిగా మాజీ ఆర్థిక భద్రతా మంత్రి సనే తకైచిని ఎన్నికయ్యారు. మాజీ ప్రధాన మంత్రి జునిచిరో కోయిజుమి కుమారుడిని ఓడించి తకైచి ఎన్నికల్లో విజయం సాధించారు. కోయిజుమి ప్రస్తుతం దేశ వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. ప్రధాన మంత్రిగా తకైచి నియామకంపై పార్లమెంట్ త్వరలో ఓటు వేయనుంది. జూలైలో జరిగిన ఎగువ సభ ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రధాన మంత్రి షిగెరు ఇషిబా స్థానంలో తకైచి బాధ్యతలు చేపడతారు. పార్టీలో ఇషిబాపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఆయన పార్టీ ఓటమి పాలైంది.

షిగేరు ఇషిబా సెప్టెంబర్ 2024లో ప్రధానమంత్రి అయ్యారు. పార్టీలో ఆయన బయటి వ్యక్తి, అంటే ఆయనకు గాడ్ ఫాదర్ లేడు. ద్రవ్యోల్బణం, ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కానీ ఆయన పాలనను గాడిలో పెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. %ాణ్రూ%-కొమైటో సంకీర్ణం 2024 అక్టోబర్‌లో దిగువ సభ (ప్రతినిధుల సభ) ఎన్నికలలో మెజారిటీని కోల్పోయింది. ఆ తర్వాత జూలై 2025లో ఎగువ సభ (కౌన్సిలర్ల సభ) ఎన్నికలలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 1955 తర్వాత ఆ పార్టీ మొదటిసారిగా రెండు సభలలో మెజారిటీని కోల్పోయింది. ఓటమి తర్వాత, పార్టీ అంతర్గత కుమ్ములాటలతో ఇషిబాను రాజీనామా చేయమని ఒత్తిడి చేయడం ప్రారంభించారు. పార్టీకి సంప్రదాయవాద నాయకుడు అవసరం అయితే, ఇషిబా చాలా ఉదారవాది అనే ఆరోపణలు వచ్చాయి. ఇషిబా సెప్టెంబర్ 7, 2025న రాజీనామా చేస్తూ, నేను పార్టీలో చీలికను కోరుకోవడం లేదు. ఇప్పుడు నేను కొత్త తరానికి అవకాశం ఇస్తాను అని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎన్నికలు జరిగాయి. లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (%ాణ్రూ%) కొత్త అధ్యక్షురాలిగా మాజీ ఆర్థిక భద్రతా మంత్రి సనే తకైచిని ఎన్నికయ్యారు.

# సౌరకుటుంబంలోకి కొత్త అతిథి.. భూమికి ప్రమాదం ఉందా?... నాసా క్లారిటీ

మన సౌరకుటుంబంలోకి బయటి నుంచి వేగంగా దూసుకొస్తున్న '3ఐ/అట్లాస్' అనే తోకచుక్కతో భూమికి ఎలాంటి ప్రమాదం లేదని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా స్పష్టం చేసింది. సెకనుకు 61 కిలోమీటర్ల (గంటకు సుమారు 2.21 లక్షల కిలోమీటర్లు) అసాధారణ వేగంతో ఇది ప్రయాణిస్తున్నప్పటికీ, దీని వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ప్రస్తుతం ఈ తోకచుక్క కదలికలను నిరంతరం గమనిస్తున్నట్లు నాసా పేర్కొంది.

మన సౌర వ్యవస్థకు చెందని ఖగోళ వస్తువులను గుర్తించడం ఇది మూడోసారి. గతంలో 2017లో 'ఔముఆముఆ', 2019లో '2ఐ/బోరిసోవ్' అనే వస్తువులను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇప్పుడు గుర్తించిన 3ఐ/అట్లాస్‌ను సౌరకుటుంబం బయటి నుంచి వచ్చిన మూడో అతిథిగా పరిగణిస్తున్నారు. దీని పేరులోని 'ఐ' అక్షరం 'ఇంటర్‌స్టెల్లార్' (నక్షత్రాల మధ్య నుంచి వచ్చింది) అని సూచిస్తుంది. ఈ తోకచుక్కను తొలిసారిగా ఈ ఏడాది జూలై 1న చిలీలోని రియో హర్టాడోలో ఉన్న అట్లాస్ (ఆస్టరాయిడ్ టెరెస్ట్రియల్-ఇంపాక్ట్ లాస్ట్ అలర్ట్ సిస్టమ్) టెలిస్కోప్ ద్వారా గుర్తించారు. "సూర్యుడికి దగ్గరయ్యే కొద్దీ దీని వేగం మరింత పెరుగుతుంది" అని నాసా ఒక ప్రకటనలో వివరించింది. అక్టోబర్ 30 నాటికి ఇది సూర్యుడికి అత్యంత సమీపంగా, అంటే సుమారు 21 కోట్ల కిలోమీటర్ల దూరానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇది అంగారక గ్రహ కక్ష్యకు కొద్దిగా లోపలి భాగంలో ఉంటుంది.భూమికి, ఈ తోకచుక్కకు మధ్య దూరం చాలా ఎక్కువగా ఉంటుందని నాసా స్పష్టం చేసింది. "ఈ తోకచుక్క భూమికి అత్యంత దగ్గరగా వచ్చినప్పుడు కూడా దాని దూరం సుమారు 27 కోట్ల కిలోమీటర్లు (1.8 ఆస్ట్రానామికల్ యూనిట్లు) ఉంటుంది. కాబట్టి భూమికి దీనివల్ల ఎలాంటి ముప్పు లేదు" అని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

హబుల్, జేమ్స్ వెబ్ వంటి శక్తిమంతమైన టెలిస్కోపుల ద్వారా దీని గమనాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. అక్టోబర్ చివరిలో సూర్యుడి వెనుక నుంచి ప్రయాణించి, మార్చి 2026 నాటికి బృహస్పతిని దాటి తిరిగి మన సౌర వ్యవస్థ నుంచి శాశ్వతంగా దూరంగా వెళ్లిపోతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

## (డిస్ట్రిక్ట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్) ను ప్రారంభించిన ఎమ్మెల్యే. టీ రామ్మోహన్ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో (డిస్ట్రిక్ట్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి పరిగి ఎమ్మెల్యే %డ% డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి టోర్నమెంట్ ను ప్రారంభించారు.క్రీడాకారులకు అన్ని రకాలుగా అండదండగా ఉంటానని, ఎలాంటి సాయం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని.. క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం ఉంటుందని ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

## మాజి సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



సత్యమేవ జయతే జహీరాబాద్ అక్టోబర్ 4మాజి సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ కు కాలుకు గాయం కారణంగా హైదరాబాద్ కొండాపూర్ లోని అపోలో ఆసుపత్రిలో చేరడం జరిగింది. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆసుపత్రి కి చేరుకుని ప్రమాద వివరాలు మరియు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు ....

## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల పై ప్రభుత్వం మొండి వైఖరీ వీడాలి



సత్యమేవ జయతే – ఇల్లందు ఇల్లందు : ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు గత 23 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెపై ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని జేఏసీ నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. ఇల్లెందు పట్టణ, మండల పరిధిలో ఉన్న బాలికల, బాలుర ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలలో పనిచేస్తున్న డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు శనివారం సమ్మెను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, జేఏసీ నాయకులు లక్ష్మణ్, లక్ష్మీనారాయణ రామకళా ,మంగలు రొంపెడు బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ ఊడిగం చేయిస్తుందని వాపోయారు. పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా, కొత్త మెనూ ప్రకారం మరింత పని భారం పెంచిందని ఆరోపించారు. టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో స్వామి, తారబాయ్,నాగేశ్వరరావు, వజ్జ నగేష్, కుమార్, హాస్టల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సత్యమేవ జయతే – కందుకూరు కందుకూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మండల నాయకులు శనివారం క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు.
ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ప్రభుత్వ మోసాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లలో మెజార్టీ స్థానాలను కేవసం చేసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని రాజశేఖర్‌రెడ్డి, గంగాపురం లక్ష్మీనర్సింహరెడ్డి,దేవరశెట్టి చంద్రశేఖర్,ఆనేగౌని అంజయ్యగౌడ్, లచ్చా నాయక్, ఎలుక మేఘనాధ్‌రెడ్డి, డైరెక్టరు పొట్టి ఆనంద్,మాజీ సర్పంచ్‌లు పరంజోతి, జంగయ్య,కరుణాకర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, సురుసాని సుదర్శన్‌రెడ్డి, రామక్రిష్ణ, రవీందర్,లు పాల్గొన్నారు.

# బొబ్బిలిగామ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**బొబ్బిలిగామ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**-నేటివ్ ఇండియన్స్ ఫోరం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించబడింది.**

సత్యమేవ జయతే – బొబ్బిలిగామబొబ్బిలిగామ : బొబ్బిలిగామ గ్రామంలో అక్టోబర్ 4, 2025 శనివారం నాడు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను గ్రామంలోని మహిళలు సమూహాలుగా తీసుకువచ్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆట పాటలతో గ్రామ వాతావరణాన్ని పండగ శోభతో నింపారు. ఈ వేడుకలో ప్రఖ్యాత జానపద గాయకురాలు తేలు విజయ బృందం ప్రదర్శించిన ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ జానపద కళలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన ఈ ప్రదర్శనలు గ్రామ ప్రజలను అలరించాయి. జానపద గేయాలు, సంప్రదాయ నృత్యాలు పల్లె వాతావరణాన్ని కళలతో మేళవించాయి. ఈ సందర్భంగా నేటివ్ ఇండియన్స్ ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు అందరూ ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.బతుకమ్మ పండుగ ద్వారా గ్రామమంతా పూల వాసనలతో, ఆట పాటల సందడితో నిండిపోయింది. ఈ వేడుకలు కొత్త తరానికి తెలంగాణ సంప్రదాయాలపై అవగాహన కలిగించడంతో పాటు, పల్లె జీవితానికి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయని నిర్వాహకులు తెలిపారు."తెలంగాణ కళలు వర్ధిల్లాలి, బతుకమ్మ వేడుకలు తరతరాలకు ఆదర్శంగా నిలవాలి" అని నిర్వాహకులు ఆకాంక్షించారు.





# అక్టోబర్ 6న చలో హైదరాబాద్

# ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలి.



**ఆర్ ఆర్ ఆర్ బలవంతపు భూ సేకరణ రద్దు చెయ్యాలి. 2013 చట్టం ప్రకారం పేద రైతులకు న్యాయం చేయాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్.**

సత్యమేవ జయతే మోమిన్ పెట్:శనివారం మోమిన్ పేట్ మండల పరిధిలోని దేవర%శీ% పల్లి, టేకులపల్లి గ్రామంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ జిల్లా కమిటీ సభ్యులు సతీష్ లు భూ బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ ఆర్ ఆర్ ఆర్ లో భూ బాధితులతో మాట్లాడి వారి అభిప్రాయాలు లేకుండా బలవంతపు పంట పొలలలో భూ సేకరణ చెయ్యడం వెంటనే ఆపాలన్నారు. ఈ పాలకుల ప్రభుత్వ నియంత పోకడలు ఆపాలి. ఈ నియంత పోకడలు ఎండగడుతూ, ఈ నెల '6'న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 'హెచ్ఎండీఏ ముందు నిర్వాసితుల ధర్నా నిర్వహిస్తున్నము. భూ బాధితులు అందరూ పాల్గొనాలని.పిలుపు నిచ్చారు.
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ తెలిపారు.
రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఆలైన్మెంట్ మార్పు, ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు, ఆరోపణలతో పాటు నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలనీ, 2013 చట్టం ప్రకారం పేర రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ ప్రభుత్వనికి డిమాండ్ చేసింది. ఈ నెల 6న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హైదరాబాదులో హెచ్ఎండీఏ కార్యాలయం ముందు నిర్వాసితులతో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు, నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. అలాంటి పరిస్థితి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొత్తం 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో 200 మీటర్ల వెడల్పుతో ఆ రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు.. దీనికోసం భూములు తీసుకుంటామనీ, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని చెప్పారు. ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా లేకుండా ఎకరం, రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. 2013 చట్టం ప్రకారం గ్రామ సభల ద్వారా రైతుల ఆమోదం తీసుకోవాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు తగిన విధంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ భూములను నమ్ముకునే బ్రతుకుతున్నామనీ, మరో అవకాశం లేదనీ' రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రింగ్ రోడ్డు అలైన్మెంటును ఎందుకు మార్చుతున్నారో స్పష్టతనివ్వాలనీ, కొద్దిమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్యమైన చిన్నరైతుల జీవితాలను దెబ్బతీసేవైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈనెల 6న జరగనున్న హైదరాబాదులో జరగనున్న ఆర్ ఆర్ ఆర్ నిర్వాసితుల ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ ఆర్ భూ బాధితులు పాల్గొన్నారు. కృష్ణ రెడ్డి శశికళ నాగిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి,నర్సింలు ప్రభు సిద్ధ రెడ్డి, బాబు బాలరాజు అనిల్ రెడ్డి రామచంద్రారెడ్డి రవి మానేయా నర్సింలు దేవయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.


# రిజర్వేషన్లు మారే చాన్స్

**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కోర్టులో బ్రేక్ పడే అవకాశం**

**- 8వ తేదీన కోర్టు తీర్పు..**

**- అనుమతించని పక్షంలో పాత రిజర్వేషన్లే కొనసాగింపు**

**- ఆశావాహుల్లో సర్వత్రా ఉత్కంఠ**



సత్యమేవ జయతే – మంచిర్యాల మంచిర్యాల :స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇటీవల ఖరారైన రిజర్వేషన్లు మారనున్నాయా.. అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో 42 శాతం బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం.. దీన్ని సవాల్ చేస్తూ పలువురు కోర్టును ఆశ్రయించడంపై ఉత్కంఠ నెలకొన్నది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీ చేసిన తీర్మానం గవర్నర్ దగ్గరే పెండింగ్‌లో ఉండగా, ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు ప్రభుత్వమే జీవో ఇవ్వాల్సిన అవసరం ఏమిటని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికలకు పది రోజులు ఆగాలని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో రిజర్వేషన్ల అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. కోర్టు విచారణ అనంతరం ఎన్నికలపై ప్రభుత్వం ముందుకెళ్తుందని అంతా భావించారు. కానీ, కోర్టులో కేసు ఉండగానే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు విడుతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో 8న కోర్టు ఏం తీర్పు ఇస్తుంది.. మొన్న చేసిన రిజర్వేషన్లు ఉంటాయా%ఔ% మారుతాయా%ఔ%. అన్న ఆందోళన నెలకొన్నది.

– 69 శాతానికి చేరనున్న రిజర్వేషన్లు..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్ర స్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో.. ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే ఉన్న 27 శాతం కలిపితే రిజర్వేషన్లు 69 శాతం దాటిపోతున్నాయి. రా జ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. 2018లో అప్పుడున్న బీఆర్ఎస్ సర్కారు బీసీల రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లడంతో పాత రిజర్వేషన్లను అనుసరించే ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో పెంచిన రిజర్వేషన్లకు కోర్టు బ్రేకులు వేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కోర్టు తీర్పును మరో తేదీకి వాయిదా వేస్తే తుది తీర్పు వచ్చే దాకా ప్రభుత్వం ఎదురుచూడక తప్పదు. ఒకవేళ కోర్టులో కేసు పెండింగ్ ఉండగానే ఎన్నికలకు వెళ్తే.. ఆ ఎన్నికలను సైతం కోర్టు రద్దు చేయొచ్చు. అంత దూరం తీసుకురావడం కంటే తుది తీర్పు వెలువడే వరకూ వేచి చూడడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వేషన్ల పెంపు సాంకేతికంగా సాధ్యం కాదని నిపుణులు సైతం చెబుతున్నారు. దీంతో ఇటీవల ఖరారైన రిజర్వేషన్లు మారడం తప్పనిసరిగా కనిపిస్తున్నది. అదే జరిగితే అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చాయంటూ సంబురపడుతున్న ఆశావహుల ఆశలు అడియాసలు కానున్నాయి.

– వేడెక్కిన రాజకీయాలు.. ఆచీతూచి అడుగులు..

రిజర్వేషన్ల ఖరారు.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ నేపథ్యంలో గ్రామాలు, మండల స్థాయిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కొత్తగా ఖరారైన రిజర్వేషన్లను అనుసరించి ఆశావాహులు చాలా మంది అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి తామే అభ్యర్థులమనే ప్రచారం చేసుకుంటున్నారు. సర్పంచ్ ఎవరు, ఎంపీటీసీ ఎవరు, జడ్పీటీసీ ఎవరు అంటూ జనాల్లో చర్చ మొదలైంది. ఎవరెవరు బరిలో ఉంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశాలున్నాయి. అన్న అంశాలపై జోరుగా చర్చ నడుస్తున్నది. రిజర్వేషన్లు ఖరారవడంతో ప్రతి స్థానానికి ఒక్కో పార్టీ నుంచి నలుగురైదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. ఎవరికి వారు పార్టీల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.
ఎవరి పంథాలో వారు రాజకీయం మొదలుపెట్టారు. సద్దుల బతుకమ్మ.. దసరా పండుగల్లో రాజకీయ ఉనికి చాటుకునే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. కాగా, ఈ రిజర్వేషన్లు ఉంటాయా.. ఉండవా అన్న దానిపై స్పష్టత లేకపోవడం ఆశావాహులకు ఇబ్బందిగా మారింది. ఓ వైపు తాము బరిలో ఉంటామనే సంకేతాలు ఇస్తూనే.. ఖర్చుల విషయంలో చాలా మంది ఆచీతూచి అడుగులు వేస్తున్నారు. దీంతో ఈ నెల 8వ తేదీన కోర్టు ఏం చెబుతుంది అన్నది కీలకంగా మారింది. కోర్టు బీసీ రిజర్వేషన్లపై అనుకూలంగా స్పందించాలని కొందరు, పాత రిజర్వేషన్లకే కొనసాగించేలా తీర్పు ఇవ్వాలని మరికొందరు కోరుకుంటున్నారు. దీంతో కోర్టు ఏం చెబుతుందో అన్న ఆసక్తి ఆశావాహుల్లో ఎక్కువైపోయింది.

– ఆ గ్రామాల్లో మార్పు అనివార్యం..

రిజర్వేషన్ల కేటాయింపు ఎలా ఉంటుందన్నది పక్కనపెడితే%ఔ% ఉమ్మడి జిల్లాలో వేమనపల్లి, నెన్నెల, దస్తురాబాద్, ఖనాపూర్, తాంసి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్లు గందరగోళంగా మారాయి. అసలు ఎస్సీ జనాభా లేని గ్రామాల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడం, బీసీలే లేని గ్రామాల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై ఆయా గ్రామాల వాసులు నిరసనలు, ఆందోళనలకు చేపట్టారు. తమ గ్రామాలకు కేటాయించిన రిజర్వేషన్లు మార్చాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లు మార్చక తప్పనిపరిస్థితి నెలకొంది. కోర్టు తీర్పు అనంతరం చోటుచేసుకునే పరిణామాలకు అనుకూలంగా ఆయా గ్రామాల్లో రిజర్వేషన్లను మార్చడం అనివార్యం కానున్నది. మొత్తం రిజర్వేషన్లు మార్చాల్సి వస్తే అప్పుడైనా తమ గ్రామాలకు న్యాయం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జోరుగా ఇసుక అక్రమ రవాణా..! ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కొనసాగుతున్న దందా..!



సత్యమేవ జయతే - మాగనూర్

మాగనూర్ : మాగనూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. పగలూ రాత్రి తేడా లేకుండా ఇసుక తోడేస్తున్నారు. మాగనూరు మండల కేంద్రంతో పాటు కృష్ణ, మక్తల్ మండలాలకు తరలిస్తున్నారు. మరో వైపు మాగనూరు మండల పరిధిలోని అడవి సత్యారం గ్రామంలో రాత్రి 7 గంటల మధ్యలో అందరూ చూస్తుండగానే జేసీబీని పెట్టి ఇసుక తోడి ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు.

ఇదేమని అడిగితే.. ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి అధికారుల కండ్లు కప్పుతున్నారు. ఈ ఇసుక అక్రమ దందాకు దీనికి తోడు మండల ప్రజా ప్రతినిధుల అండదండలు ఉన్నాయి. ట్రాక్టర్లు పట్టుకున్న పది నిమిషాలకే ఎలాంటి జరిమానా లేకుండానే విడిపించుకుని తీసుకెళ్లడంతో.. ఇసుక మాఫియా ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది. అయితే, అడవి సత్యారం గ్రామంలో అక్రమ ఇసుక రవాణాపై తహసీల్దార్ సురేష్‌ను వివరణ కోరగా.. మాగనూరు ఎస్ఐకి సమాచారం అందించి ఎవరైతే ఇసుక తరలిస్తున్నారో వారి జేబీసీ, ట్రాక్టర్లు స్వాధీనం చేసుకోవాలని సూచిస్తామన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో పోలీసు సిబ్బందికి ఆర్థిక ఇబ్బందులు!




సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లాలో పోలీసు సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన టీఏ బిల్లులు, సరెండర్ లీవ్ బకాయిలు చాలా కాలంగా విడుదల కాకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు.

సంగారెడ్డి జిల్లాలో పోలీస్ విభాగానికి సంబంధించి రూ.11.34 కోట్లు టీఏ బిల్లులు, రూ.24 కోట్లు సరెండర్ లీవ్ అమౌంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఒక్కొక్క పోలీస్ సిబ్బందికి సగటున రూ.94,500 చొప్పున బకాయిలు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక ఇంధన భత్యాలు, యూనిఫామ్ అలవెన్సులు, హెచ్‌ఆర్ఏ చెల్లింపులు కూడా ఆలస్యమవుతున్నాయని చెబుతున్నారు. దీంతో సంగారెడ్డి జిల్లా పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బకాయిల చెల్లింపులపై ఉన్నతాధికారులు, జిల్లా కార్యాలయానికి పోలీసులు ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పైగా పండుగ వేళ కూడా ఈ బకాయిల చెల్లింపులు జరగకపోవడంతో కుటుంబ ఖర్చులు వెల్లదీయడం కూడా కష్టంగా మారిందని పోలీసులు ఆవేదన చెందుతున్నారు.

## హైదరాబాద్ జంట జలాశయాలకు మరోసారి భారీగా వరద.. మూసీలోకి నీటి విడుదల



సత్యమేవ్ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు ఎగువ నుంచి భారీగా వరద పోటెత్తింది. దీంతో అధికారులు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీకి వరద ఉధృతి పెరిగింది. మూసీ నది పరవళ్లు తొక్కుతోంది.

ఉస్మాన్ సాగర్(గండిపేట్) 3 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి దిగువకు 920 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్ సాగర్‌కు 100 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. హిమాయత్ సాగర్ 2 గేట్లను మూడు అడుగుల మేర ఎత్తి 1,017 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే వరద భారీగా ఉన్న నేపథ్యంలో ఉస్మాన్ సాగర్ నుంచి 3 వేల క్యూసెక్కుల వరకు, హిమాయత్ సాగర్ నుంచి 2 వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు జలమండలి అధికారులు పేర్కొన్నారు. అంటే మొత్తంగా మూసీలోకి శనివారం రాత్రి నాటికి 5 వేల క్యూసెక్కుల నీరు విడుదలయ్యే అవకాశం ఉంది.

మూసీకి వరద పెరగడంతో.. నది పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. లంగర్ హౌజ్, పురానాపూల్, చాదర్‌ఘాట్, అంబర్‌పేట్, చైతన్యపురితో పాటు తదితర ప్రాంతాల ప్రజలను హెచ్చరిస్తున్నారు.

దసరా పండుగకు ముందు.. మూసీకి వరద పోటెత్తడంతో.. నదీ పరివాహక ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఎంజీబీఎస్‌ను కూడా వరద నీరు చుట్టుముట్టింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాదర్‌ఘాట్, అంబర్‌పేట వద్ద పలు ఇండ్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఈ ఘటనల నుంచి తేరుకోక ముందే మళ్లీ మూసీకి వరద పెరగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరవు

సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరవైంది. జిల్లాలోని 294 మద్యం దుకాణాలకు కేవలం 8 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ పరిణామంతో అబ్కారీ శాఖ అధికారులు అవాక్కవుతున్నారు.



తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం షాపులకు సంబంధించి టెండర్ నోటిఫికేషన్‌ను గత నెల 25న జారీ చేసింది. జిల్లాల వారీగా గత నెల 26వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నది. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 294 మద్యం దుకాణాలకు సంబంధించి మాత్రం టెండర్లకు స్పందన కరవైంది. కేవలం 8 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. వరంగల్ జిల్లాలో 57 షాపులకు కేవలం 3 దరఖాస్తులు వచ్చాయి. హన్మకొండ జిల్లాలో 67 షాపులకుగానూ ఒకటి, జనగామ జిల్లాలో 50 షాపులకుగానూ 2, మహబూబాబాద్ జిల్లాలో 61 షాపులకు రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇక ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో 59 షాపులకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం.

వైన్‌షాపు టెండర్లకు సంబంధించి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అనంతరం 23న డ్రా పద్ధతిన దుకాణాలను ఎంపిక చేయనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వైన్ షాపులకు రెండేళ్ల గడువు వచ్చే డిసెంబర్‌తో ముగియనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల ముందుగానే అంటే డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు షాపుల నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేసింది.

- పాత పద్ధతిన రిజర్వేషన్లు

గత కేసీఆర్ ప్రభుత్వం మద్యం షాపులకు రిజర్వేషన్లు అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ సారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. గౌడ్స్‌కు 15శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5శాతం షాపులు కేటాయించనున్నారు.

- టెండర్ ఫీజు రూ. లక్ష పెంపు..

మద్యం షాపుల టెండర్ ఫీజును రాష్ట్ర ప్ర భుత్వం రూ. లక్ష పెంచింది. ఇంతకుముందు రూ. 2 లక్షలుండగా, ప్రస్తుతం రూ. 3 లక్షలుగా నిర్ణయించింది. రెండేళ్లకు ప్రభుత్వానికి చెల్లించే పన్నుల వివరాలను వెల్లడించింది. 5వేల జనాభా ఉన్న షాపులకు రూ.50 లక్షలు, 5వేల నుంచి 50 వేలుంటే రూ. 55 లక్షలు, లక్షలోపుంటే రూ. 60 లక్షలు, 5 లక్షలలోపు జనాభా ఉన్న దుకాణాలకు రూ. 65 లక్షలు, 5లక్షల నుంచి 20 లక్షలుంటే రూ. 85 లక్షలు, 20 లక్షలకు పైన జనాభా ఉన్న షాపులకు రూ.1.10 కోట్లు ఆరు దఫాల్లో చెల్లించాలని పేర్కొంది.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్..

సత్యమేవ జయతే - న్యూఢిల్లీ

న్యూఢిల్లీ : తెలంగాణలోని బీసీ రిజర్వేషన్ల పంచాయితీ సుప్రీంకోర్టు గడప తొక్కింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోకు వ్యతిరేకంగా భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో వంగా గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయడం చట్ట విరుద్ధమని గోపాల్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 6వ తేదీకి వాయిదా వేసింది. ఇక ప్రతివాదులుగా తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని చేర్చాడు.



జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో 42 శాతం బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం.. దీన్ని సవాల్ చేస్తూ పలువురు కోర్టును ఆశ్రయించడంపై ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీ చేసిన తీర్మానం గవర్నర్ దగ్గరే పెండింగ్‌లో ఉండగా, ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు ప్రభుత్వమే జీవో ఇవ్వాల్సిన అవసరం ఏమిటని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికలకు పది రోజులు ఆగాలని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో రిజర్వేషన్ల అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. కోర్టు విచారణ అనంతరం ఎన్నికలపై ప్రభుత్వం ముందుకెళ్తుందని అంతా భావించారు. కానీ, కోర్టులో కేసు ఉండగానే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు విడుతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో 8న కోర్టు ఏం తీర్పు ఇస్తుంది.. మొన్న చేసిన రిజర్వేషన్లు ఉంటాయా.. మారుతాయా.. అన్న ఆందోళన నెలకొన్నది.

# ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి






సత్యమేవ జయతే - నల్గొండ

నల్గొండ : ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 4 నుండి 12వ తేదీ వరకు మానసిక ఆరోగ్యం- శ్రేయస్సుపై లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరూ ఎదో రకంగా మానసికంగా బాధపడుతున్నారని, మరికొందరు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. అయినప్పటికీ మనం ఈ సమస్యను పక్కన పెడుతున్నామని, మానసిక ఒత్తిడి తగ్గాలంటే జీవన విధానం మార్చుకోవాలని, స్మార్ట్ ఫోన్ వాడకంను సాధ్యమైనంతగా తగ్గించాలని, ప్రత్యేకించి పాఠశాల, కళాశాల విద్యార్థులు స్మార్ట్ ఫోన్ ను పక్కన పెట్టాలన్నారు.

పెద్దలు సైతం రాత్రి సమయాల్లో ఒత్తిడి లేకుండా ఉన్నప్పుడే మంచి నిద్రతో పాటు, మానసికంగానూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మానసిక ఆరోగ్యంపై లయన్స్ క్లబ్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనిషి శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నంత మాత్రాన సరిపోదని, మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, దీనికై ఉదయపు నడక, ప్రశాంతత, ఒత్తిడికి లోను కాకుండా ఉండడమే ముఖ్యమని అన్నారు. ఇటీవల కాలంలో చిన్న వయసు వారు సైతం గుండె జబ్బులతో చనిపోతున్న విషయాన్ని మనం గమనిస్తున్నామని, మనిషి అనేక రకాల ఒత్తిళ్లకు గురికావడం జరుగుతున్నదని, ఈ ఒత్తిడికి అన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానసికంగా దృఢంగా ఉండేలా చూసుకోవాలని, మెదడుకు ఆ విధంగా శిక్షణ ఇవ్వాలని, ఇందుకు గాను తప్పనిసరిగా ఒత్తిడి కల్పించని అంశాలను చదవాలని చెప్పారు. పోటీ పరీక్షలు, ఇతర అంశాలలో పేద పిల్లలకు సహాయం చేసేందుకు నల్లగొండలో ఒక టౌన్ హాల్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ విషయంలో లయన్స్ క్లబ్ సహకరించాలని కోరారు. లయన్స్ క్లబ్ లాగా అందరూ ముందుకు వచ్చి సామాజిక సేవా పద్ధతిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ మదన్ మోహన్, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నువ్వు దేవుడు సామీ..! బ్రేక్‌ఫాస్ట్‌లో 10కిలోల మిరపకాయలు, ఎర్రటి కారం పొడితో స్నానం..



సోషల్ మీడియాలో ప్రతిరోజూ ప్రతిక్షణం ఏదో ఒకటి వైరల్ అవుతూనే ఉంటుంది. అది ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది. క్షణంలో చర్చనీయాంశంగా మారుతుంది. ప్రస్తుతం మేఘాలయలోని తూర్పు జైంటియా హిల్స్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు ప్రత్యేక సామర్థ్యం మరోసారి వైరల్ అవుతోంది. ఈ రైతు కిలోల కొద్దీ మిరపకాయలు తినడమే కాకుండా, కారం పొడితో స్నానం చేస్తాడు. అతనికి ఉన్న ఈ అద్భుతమైన సామర్థ్యాన్ని చూసి స్థానికులతో పాటు నెటిజన్లు సైతం షాక్ అవుతున్నారు. అతన్ని మానవాతీతుడు అంటూ ప్రశంసిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే...

%మేఘాలయలోని దట్టమైన అడవులు, కొండల మధ్య సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న ఒక వ్యక్తి నివసిస్తున్నాడు. రామ్ పీర్తుహ్ అనే ఈ వ్యక్తి తూర్పు జైంటియా హిల్స్ జిల్లాలోని బటావ్ గ్రామానికి చెందిన ఒక సాధారణ రైతు. కానీ, అతను తన అసాధారణ సామర్థ్యాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. రామ్ పీర్తుహ్ అల్పాహారంగా 10 కిలోగ్రాముల మిరపకాయలు తింటాడు. ఇందుకు సంబంధించిన పాత వీడియో ఒకటి తాజాగా వైరల్‌గా మారింది. అది కూడా చుక్క కన్నీళ్లు, చెమట లేకుండా.! కథ ఇక్కడితో ఆగదు. ఇంకా అతను స్నానానికి సబ్బుగా మిరపకాయ పొడిని ఉపయోగిస్తున్నాడు. రామ్ తన ప్రైవేట్ భాగాలను ఎర్రటి కారం పొడితో కడుక్కుంటున్నాడు. కనీసం అపానవాయువు కూడా పోనివ్వడని వైరల్ పోస్టులు చెబుతున్నాయి. ఇది మానవాతీత శక్తులు లేక కేవలం పుకారా? అంటూ జనాలు షాక్ అవుతున్నారు.రామ్ పీర్తుహ్ ప్రత్యేక ప్రతిభ 2021 లో వార్తల్లో నిలిచింది. అతను మిరపకాయల ప్యాకెట్లను తింటున్నట్లుగా వీడియోలో చూపించబడింది. ఆ వీడియోకు మేఘాలయకు చెందిన ఈ వ్యక్తి ఒకేసారి 10 కిలోగ్రాముల ఘాటైన మిరపకాయలు తినగలడు అని పేరు పెట్టారు. ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన ఈ వీడియో మిలియన్ల కొద్దీ వ్యూస్ సంపాదించింది. ఆ తరువాత ఏం జరిగిందోనని ఆ వ్యక్తి గురించి చర్చించుకోవడం ప్రారంభించారు. దీని వెనుక ఉన్న నిజం తెలుసుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు అతన్ని వెతుక్కుంటూ రావడం ప్రారంభించారు.ఈ సందర్భంగా 50 ఏళ్ల రైతు రామ్ ఇలా అన్నాడు.. మిరపకాయ నా జీవితంలో ఒక భాగం. నేను చిన్నప్పటి నుంచి తింటున్నాను, కాబట్టి ఇప్పుడు దానిలోని కారపు రుచి కూడా నాకు అనిపించడం లేదు అని చెప్పాడు. ఉదయం నిద్ర లేవగానే మిరప టీ, మధ్యాహ్నం మిరపకాయ మటన్ కర్రీ, సాయంత్రం పచ్చి మిరపకాయలు తింటాను. ఇలా మిరపకాయ నా ఔషధం, దానితో నాకు ఎలాంటి అనారోగ్యం అనిపించదు అని ఆయన అన్నారు.

## పిల్లలు భద్రం..! ఆ మందులపై కేంద్రం హెచ్చరిక.. అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు

దీని అర్థం పిల్లల మరణాలకు ఔషధంతో నేరుగా సంబంధం లేదు, కానీ పిల్లల భద్రతకు ఈ హెచ్చరిక చాలా ముఖ్యమైనది. చాలా సందర్భాల్లో ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. అందువల్ల రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు రాయడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదు. సాధారణంగా ఇలాంటివి 5 ఏళ్లలోపు చిన్నారులకు సిఫార్సు చేయరు. అంతకుమించిన..కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ముఖ్యమైన ఆరోగ్య హెచ్చరిక జారీ చేసింది. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గు సిరప్‌లు ఇవ్వకూడదని స్పష్టంగా పేర్కొంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో దగ్గు సిరప్ వల్ల 12 మంది పిల్లలు మరణించినట్లు వార్తలు రావడంతో కేంద్రం ఉలుకుపడి హెచ్చరిక జారీ చేసింది. రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు సూచించడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దేశించింది. ఈమేరకు కేంద్ర వైద్యఆరోగ్యశాఖ శుక్రవారం అన్ని రాష్ట్రాల వైద్యారోగ్య సేవల డైరెక్టర్లకు లేఖలు రాసింది. పరీక్షించిన నమూనాలలో మూత్రపిండాలకు హాని కలిగించే విషపూరిత రసాయనాలు ఏవీ కనుగొనబడలేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీని అర్థం పిల్లల మరణాలకు ఔషధంతో నేరుగా సంబంధం లేదు, కానీ పిల్లల భద్రతకు ఈ హెచ్చరిక చాలా ముఖ్యమైనది. చాలా సందర్భాల్లో ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. అందువల్ల రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు రాయడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదు. సాధారణంగా ఇలాంటివి 5 ఏళ్లలోపు చిన్నారులకు సిఫార్సు చేయరు. అంతకుమించిన వయసు వారికి ఇలాంటి మందులు వాడేట్లయితే తప్పనిసరిగా ఔషధ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంత మోతాదు ఎంతకాలం ఇవ్వాలన్న విషయంలో నిబంధనలు పాటించాలని కేంద్రం తన లేఖలో పేర్కొంది.మరోవైపు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో పెద్దలకు వాడే దగ్గు సిరప్ తాగి 12మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సిరప్‌ను జైపూర్‌కు చెందిన కేసన్స్ అనే ఔషధ సంస్థ తయారు చేసింది. రెండేళ్లుగా ఈ సిరప్‌పై జరిపిన నాణ్యతా పరీక్షల్లో 40 నమూనాలు విఫలమైనట్లు గుర్తించిన అధికారులు తాత్కాలికంగా నిషేధం విధించారు.

## వాయమ్మో..! ఏందయ్యా ఇది.. ఆయుధ పూజనా?.. వెపన్స్ దుకాణమా..?

అసలే గృహ హింస కేసు.. పైగా ఆయుధాలతో అడ్డంగా బుక్కయ్యాడు ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌కు చెందిన ఎమ్మెల్యే రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజాభయ్యా. దసరా ఆయుధ పూజ ఆయనకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టింది. వందల కొద్దీ ఆయుధాలు. పిస్టల్స్, స్టన్ గన్స్, అత్యాధునిక ఆయుధాలు కూడా ఇందులో ఉన్నాయి.అసలే గృహ హింస కేసు.. పైగా ఆయుధాలతో అడ్డంగా బుక్కయ్యాడు ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌కు చెందిన ఎమ్మెల్యే రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజాభయ్యా. దసరా ఆయుధ పూజ ఆయనకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టింది. వందల కొద్దీ ఆయుధాలు. పిస్టల్స్, స్టన్ గన్స్, అత్యాధునిక ఆయుధాలు కూడా ఇందులో ఉన్నాయి. ఇవన్నీ ఓ సాధారణ ఎమ్మెల్యే దగ్గర ఉన్నటువంటివి. దసరా ఆయుధ పూజ సందర్భంగా.. దాదాపు 200కు పైగా ఆయుధాలను పేర్చి పూజ నిర్వహించారు. ఇప్పుడిదే వీడియో యూపీలో వైరల్ అయింది. ఇలా బహిరంగంగా ఆయుధాలు ప్రదర్శించడంపై వివాదం చెలరేగింది.యూపీ ప్రతాప్‌గఢ్ జిల్లా కుండా ఎమ్మెల్యే రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజాభయ్యా ఆయుధాలే ఇవి. రాజాభయ్యా భార్య భన్వీసింగ్.. భర్తపై ఇప్పటికే గృహ హింస కేసు పెట్టడంతో పాటు.. ఆయుధాల నిల్వపై స్వయంగా హోం మినిస్టర్ దగ్గరకు వెళ్లి కంప్లైంట్ ఇచ్చారు. ఇన్నాళ్లు అలాంటిదేం లేదని కవర్ చేస్తూ వచ్చిన రాజాభయ్యా.. ఇప్పుడు ఆయుధ పూజతో అడ్డంగా బుక్కయ్యారు. భార్య భన్వీ ఆరోపణలు నిజం అయ్యాయి.వన్ని తనవే, తన అనుచరులవే అంటున్నారు ఎమ్మెల్యే రాజాభయ్యా. తన రక్షణ కోసం వీటిని పెట్టుకున్నా అని చెబుతున్నా, 200కు పైగా ఆయుధాలుండటంపై పోలీసులు నజర్ పెట్టారు. ఇన్ని ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి?. వీటన్నింటికి పర్మిట్ ఉందా లేదా అనేది తెలుసుకుంటున్నారు.

## ప్రయాణికులకు షాక్ ఇచ్చిన ఆర్టీసీ.. బస్ చార్జీలు పెంచుతూ నిర్ణయం..!

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జంట నగరాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ షాక్ ఇచ్చింది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో బస్సు చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ -ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో తొలి మూడు స్టేజీల వరకు రూ.5 చొప్పున పెంచింది. ఇక నాల్గో స్టేజీ నుంచి అదనంగా రూ.10 వసూలు చేయనున్నారు. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ తర్వాత అదనంగా రూ.10 వసూలు చేయనున్నారు. పెరిగిన ధరలు సోమవారం నుంచి అమలులోకి వస్తాయని సంస్థ పేర్కొంది. అయితే, టికెట్ల ధరలను ఎలక్ట్రిక్ బస్సుల మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు పెంపు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. దశలవారీగా హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల రాబోయే రెండేళ్లలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులను దశలవారీగా ప్రవేశపెట్టేందుకు ఆర్టీసీ కసరత్తు చేస్తుంది. డీజిల్ బస్సుల స్థానంలో ఈవీ బస్సులను తీసుకురావాలని భావిస్తుంది. ఇందు కోసం అదనంగా మరో పది డిపోలను ఏర్పాటు చేయాలని.. పది ఛార్జింగ్ స్టేషన్లు అవసరమని అధికారులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని ఆర్టీసీ ఓ ప్రకటనలో కోరింది.



## గిరిజన గ్రామ విజన్ 2030తో గిరిజనులకు పరివర్తన కలిగించే క్షణంః కేంద్ర మంత్రి జువల్ ఓరం

భారతదేశంలో గిరిజన సంక్షేమానికి, ఆదివాసీల అభివృద్ధియే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం సంకల్ప దీక్ష చేపట్టింది. సామాజిక ఆర్థిక అసమానతలు, సాంస్కృతిక సవాళ్లను ఎదుర్కొంటున్న వారికి చేయూతను అందిస్తోంది. అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ప్రభుత్వం విద్య, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధితో సహా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోంది.గిరిజన గ్రామ విజన్ 2030తో గిరిజను%భారతదేశంలో గిరిజన సంక్షేమానికి, ఆదివాసీల అభివృద్ధియే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం సంకల్ప దీక్ష చేపట్టింది. సామాజిక ఆర్థిక అసమానతలు, సాంస్కృతిక సవాళ్లను ఎదుర్కొంటున్న వారికి చేయూతను అందిస్తోంది. అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ప్రభుత్వం విద్య, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధితో సహా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోంది. గిరిజన జనాభా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ.. వారి సంప్రదాయాలను గౌరవించే సమగ్ర విధానంతో ముందుకు వెళ్తోంది. గిరిజనులు ఎక్కువగా నివసించే గ్రామాలు, తండాల్లో ఆది సేవా పర్వ్ %-% గిరిజన గ్రామ విజన్ 2030 చారిత్రాత్మక దత్తత గిరిజన గ్రామ విజన్ 2030 ప్రకటనను అక్టోబర్ 2, 2025న ప్రత్యేక గ్రామ సభలలో ఆమోదించారు.

ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన గ్రాస్‌రూట్స్ లీడర్‌షిప్ మిషన్ ను అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలలోని ఒక లక్ష గ్రామాలు, తండాల్లో 11.5 కోట్ల పౌరులకు సాధికారత కల్పిస్తుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత ప్రభుత్వం 2024 నవంబర్ 15 నుండి 2025 నవంబర్ 15 వరకు జన జాతీయ గౌరవ్ వర్షంగా ప్రకటించింది. ఈ చారిత్రాత్మక వేడుకలో భాగంగా, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆది కర్మయోగి అభియాన్‌ను ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన అట్టడుగు నాయకత్వ మిషన్‌గా భావించడం జరుగుతోంది. ఇది 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని ఒక లక్ష గ్రామాలు, తండాల్లో 11.5 కోట్లకు పైగా గిరిజన పౌరులను చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి 2025 సెప్టెంబర్ 17న మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో అధికారికంగా ప్రారంభించారు.

2025 అక్టోబర్ 2న ప్రత్యేక గ్రామ సభల సందర్భంగా గిరిజన గ్రామాలు, తండాల వారి గిరిజన విజన్ 2030 ప్రకటనను అధికారికంగా ఆమోదించడం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయి సాధించారు. ఈ భాగస్వామ్య ప్రక్రియ ప్రతి గిరిజన సమాజం రాబోయే దశాబ్దానికి దాని స్వంత అభివృద్ధి ప్రాధాన్యతలను నమోదు చేస్తుందని భావిస్తున్నారు. ఇది వికసిత్ భారత్‌@2047తో అనుసంధానించడం జరిగింది. ఈ చొరవతో లక్ష గ్రామ విజన్లు, ఆది సేవా కేంద్రాలు పురోగతిలో ఉన్నాయి.

గిరిజన గ్రామ విజన్ 2030 డిక్లరేషన్ ముఖ్య లక్షణాలు:

1 కమ్యూనిటీ నేతృత్వంలోని అభివృద్ధి: స్థానిక అవసరాలు, అవకాశాలను గుర్తించడానికి గ్రామస్తులు ట్రాన్సెక్ట్ వాక్స్, ఫోకస్ గ్రూప్ డిస్కషన్స్ (%ఖ+ణ%) గ్యాప్ అనాలిసిస్‌లో చురుకుగా పాల్గొన్నారు.



గ్రామ స్థాయి ప్రాధాన్యతలు: ప్రతి డిక్లరేషన్ విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక ఆర్థిక చేరిక మౌలిక సదుపాయాలలో కార్యాచరణ లక్ష్యాలను వివరించడం జరుగుతుంది.

ప్రభుత్వ పథకాలతో ఏకీకరణ: %జేవీ జీఆఏహెచ్%, ధర్తి ఆబా జంజాతియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ 2.0 ఇతర కేంద్ర రాష్ట్ర కార్యక్రమాల కింద రూట్ మ్యాప్ రూపొందించడం జరిగింది.

సంస్థాగత యంత్రాంగం: ప్రతి గ్రామంలో ఆది సేవా కేంద్రాలను సింగిల్-విండో పౌర సేవా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. గ్రామస్తులు వారానికి ఒక గంట స్వచ్ఛంద సేవ (ఆది సేవా సమయం) అందిస్తారు.

టెక్నాలజీ-ఎనేబుల్డ్ గవర్నెన్స్: %ళా×%-ఆధారిత ఆది వాణి యాప్ ప్రభుత్వ అధికారులను గిరిజన సంఘాలతో స్థానిక భాషలలో అనుసంధానిస్తుంది. రియల్-టైమ్ కమ్యూనికేషన్, చివరి-మైల్ పథకం డెలివరీని తెలియజేస్తుంది.

ఈ భాగస్వామ్య విధానం గ్రామాలను వాటి అభివృద్ధిలో చురుకైన సహ-సృష్టికర్తలుగా మార్చడానికి దోహదపడుతుంది. జవాబుదారీతనాన్ని పెంపొందిస్తుంది. ప్రతి పౌరుడి స్వరం వారి సమాజ భవిష్యత్తును రూపొందిస్తుంది.

భాగస్వామ్య స్థాయి (ఆది కర్మయోగి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన డేటా ప్రకారం) విజన్ విజన్ 2030 లో సుమారు 300 జిల్లాలు, 46,040 గ్రామాలు, 78 లక్షలకు పైగా పాల్గొంటున్నాయి. 7.5 లక్షలకు పైగా ఆది సతి సహయోగిని నిమగ్నమై ఉన్నారు. ఈ కాలంలో, ఆధార్, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, పీఎం జన్ ధన్ వంటి వ్యక్తిగత అర్హత కార్డులను సృష్టించి 23 లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

గ్రాస్‌రూట్స్ లీడర్‌షిప్ మోడల్:

జూలై 10, 2025 నుండి, 20 లక్షల మంది సీనియర్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు గిరిజన యువత 7 రోజుల నివాస పాలన ప్రక్రియ ప్రయోగశాలల ద్వారా ఆది కర్మయోగులుగా శిక్షణ పొందారు.

ప్రభుత్వ పథకాలు చివరి మైలు వరకు అందేలా చూసుకోండి

శాఖాపరమైన వనరుల కలయికను ప్రోత్సహించండి

పాలనలో గిరిజన వర్గాలను సమాన భాగస్వాములుగా చేర్చుకోండి

ఆది కర్మయోగి అభియాన్ ముఖ్యాంశాలు:

1. 20 లక్షల మందికి పైగా నిర్వాహకులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువత శిక్షణ పొందారు. 2. 1 లక్ష గ్రామాలు, 1 విజన్ %-% గిరిజన గ్రామ విజన్ 2030 అధికారికంగా స్వీకరించడం జరిగింది. 3. 1 లక్ష ఆది సేవా కేంద్రాలు %-% వారపు ఆది సేవా గంటతో సింగిల్-విండో పౌర సేవా కేంద్రాల ఏర్పాటు. 4. గ్రామ నేతృత్వంలోని ఫిర్యాదుల పరిష్కారం %-% సమస్యల సకాలంలో పరిష్కారం పథకం అమలు.

"గిరిజన గ్రామ విజన్ 2030ని స్వీకరించడం అనేది భారతదేశంలోని గిరిజన వర్గాలకు పరివర్తన కలిగించే క్షణమని గిరిజన వ్యవహారాల కేంద్ర మంత్రి జువల్ ఓరం అన్నారు. ఈ చొరవ ప్రతి గ్రామం దాని స్వంత అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకోవడానికి అధికారం ఇస్తుందన్నారు. ప్రజలచే, ప్రజల కోసం నిర్ణయాలు తీసుకుంటారు. ఇది స్థానిక పాలనను బలోపేతం చేస్తుంది. భాగస్వామ్యాన్ని పెంచుతుంది. అట్టడుగు స్థాయి ఆకాంక్షలను వికసిత్ భారత్@2047 అనే దార్శనికతతో సహపడుతుందని కేంద్ర మంత్రి శ్రీ జువల్ ఓరం అన్నారు.

ఆది సేవా కేంద్రాల స్థాపన, పాలనలో గ్రామస్తుల చురుకైన భాగస్వామ్యం ద్వారా, సేవల పంపిణీని పునర్నిర్వచిస్తున్నామని కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే అన్నారు. ప్రత్యేక గ్రామ సభలు, ట్రాన్సెక్ట్ వాక్‌లు, %ఖ+ణ%ల వంటి భాగస్వామ్య యంత్రాంగాలు %జేవీ% జన్ ధన్, %జేవీ% కిసాన్ ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ఎవరినీ వదిలిపెట్టకుండా ప్రతి ఇంటి గుమ్మానికి సమర్థవంతంగా చేరేలా చూస్తాయని కేంద్ర సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే తెలిపారు.

## నిర్మాణం పూర్తి కాని బిల్డింగ్‌లో పనులు ప్రారంభించేందుకు వచ్చిన కూలీలు! అక్కడుంది చూసి వణికిపోయారు..

బెంగళూరు కొత్తనూర్ అపార్ట్‌మెంట్‌లో పదేళ్లుగా నిలిచిపోయిన భవనంలో ఓ అస్థిపంజరం లభ్యం కావడం నగరంలో కలకలం రేపింది. 7-8 నెలల క్రితం మరణించిన 35-40 ఏళ్ల వ్యక్తిదిగా భావిస్తున్నారు. పోలీసులు అసహజ మరణం కేసు నమోదు చేసి, ఎఫ్.ఎస్.ఎల్ కి పంపి దర్యాప్తు చేస్తున్నారు.బెంగళూరులో ఒక షాకింగ్ సంఘటన జరిగింది. నగరంలో నిర్మాణంలో ఉన్న భవనంలో ఒక అస్థిపంజరం లభ్యమైంది. ఇప్పుడు ఈ సంఘటన నగరంలో భయాందోళనలను సృష్టించింది. ఈ అస్థిపంజరం కొత్తనూర్ సమీపంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో లభ్యమైంది. ఈ అస్థిపంజరం 7-8 నెలల క్రితం మరణించిన వ్యక్తికి చెందినదని చెబుతున్నారు.

భవనానికి సంబంధించిన కేసు కోర్టులో ఉన్నందున గత 10 సంవత్సరాలుగా ఇక్కడ ఎటువంటి నిర్మాణ పనులు జరగలేదు. అందువల్ల ఈ భవనం శిథిలావస్థలో ఉంది. ఇక్కడ అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది.

పదేళ్లుగా భవనం నిర్మాణం నిలిచిపోయింది. తాజాగా యజమాని భవనంలోకి తిరిగి పని ప్రారంభించి దానిని శుభ్రం చేయడానికి కూలీలతో కలిసి వచ్చాడు. ఈ సమయంలో ఈ అస్థిపంజరం చూసి వాళ్లు కంగారుపడ్డారు. యజమానితో సహా కార్మికులు ఆ ప్రదేశానికి వచ్చి శుభ్రం చేస్తున్నప్పుడు ఈ అస్థిపంజరం కనిపించిందని పోలీసులకు చెప్పారు. అస్థిపంజరం ఉన్న ప్రదేశానికి చేరుకున్న సోకో బృందంతో పాటు పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ విషయంపై పోలీసులు ఇప్పుడు దర్యాప్తు చేపట్టారు.సోకో బృందం అస్థిపంజరాన్ని పరిశీలించి కి పంపింది. కొత్తనూర్ పోలీసులు అసహజ మరణం కేసు నమోదు చేశారు.

కొత్తనూర్ సమీపంలోని ఒక అపార్ట్‌మెంట్‌లోని నాల్గవ అంతస్తులో దొరికిన అస్థిపంజరం సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిది అని చెబుతున్నారు. ప్యాంటు, చొక్కా ధరించి పడి ఉన్న అస్థిపంజరం కనుగొనబడింది. మరణానికి కారణం, అది ఎవరి అస్థిపంజరం అనేది గుర్తించాల్సి ఉంది.

# కృష్ణవేణి తీరంలో పవిత్ర క్షేత్రాలు



**పుష్కరాల సమయంలో కృష్ణలో స్నానాదులు, పూజలు, దానధర్మాలు, పితృ దేవతలకు పిండప్రదానాలు, జపాలు చేస్తే పుణ్య ఫలాలు సంప్రాప్తిసాయని పురాణాలు చెబుతున్నాయి. పుష్కరాలలో నదీ స్నానం చేస్తే పన్నెండు సంవత్సరాలపాటు ఆ నదులలో నిత్యం స్నానం చేసినంత పుణ్య ఫలం లభిస్తుందంటారు. అలాగే జన్మజన్మల పాపాలూ నశించి, మోక్షప్రాప్తి కలుగుతుంది. ఏ నదికి పుష్కరాలు వస్తాయో ఆ నదిపేరును మనం స్నానం చేసేటప్పుడు ముమ్మారు మనస్సులో తలచుకున్నా కొంతమేర పుష్కర స్నానఫలితం పొందచ్చునని శాస్త్రవచనం.**

పుష్కర కాలంలో చేసే ఆయా కర్మల వలన శారీరక, మానసిక మలినాలు తొలగి పవిత్రత, ఆధ్యాత్మిక తేజస్సు కలుగుతాయి. బంగారం, వెండి, భూమి, ధనం, గోవులు, ధాన్యం, లవణం, రత్నాలు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు, తైలం, కూరగాయలు, తేనె, పీట, అన్నం, పుస్తకం %ా% ఇలా ఎవరి శక్తిని బట్టి వారు ఈ పుష్కర సమయంలో దానం చేస్తే పుణ్య ఫలాలు సిద్ధిస్తాయంటారు. మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతశ్రేణిలో మహాబలేశ్వరం వద్ద ఉద్భవించిన క ృష్ణా నది మహాబలేశ్వర లింగం పైనుంచి ప్రవహించి నదిగా మారింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని హంసలదీవి మీదుగా ఏటిమొగ, ఎదురుమొండి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. తుంగభద్ర, వేణి, మూసీ, దిండి, పాలేరు, మున్నేరు దీనికి ఉప నదులు. వీటిలో తుంగభద్ర, మూసీ నదులు ఇతర జీవ నదులకు మల్లే ప్రఖ్యాతి చెందాయి. క ృష్ణానది పుష్కర కాలంలో ఆయా నదిలో స్నానాదికాలు, జప, తపాలతో పాటు ఆయా నదికి సమీపంలో ఉన్న ఆలయాల సందర్శనం ఆధ్యాత్మికానందాన్ని సొంతం చేయడంతో పాటు, మానసికానందన్నిచ్చి, పుణ్య ఫలాలు సొంతమవుతాయని పెద్దలు చెబుతారు. ఆకారణంగా నదికి సమీపంలోనూ, నది ఒడ్డున ఉన్న ఆలయాల సందర్శనం సర్వ విధాల మేలు చేస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. మహారాష్ట్ర నుంచి కర్ణాటక లోకి ప్రవేశించిన క ృష్ణా నది మహబూబ్ నగర్ జిల్లాకు సమీపంలో మక్తల్ మండలంలో తెలంగాణలోకి ప్రవేశిస్తుంది.

### దత్తాత్రేయ స్వామి దేవాలయం వల్లభాపురం(మక్తల్ )

మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండల కేంద్రంలో గల వల్లభాపురం గ్రామంలో వెలసిన మహిమాన్వితమైన దత్తాత్రేయ క్షేత్రం శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేవాలయం . దత్తాత్రేయ స్వామి మొదటి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి వెలసిన క్షేత్రమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి జన్మ స్థలం పిఠాపురం అయితే తన తపస్సు, ధ్యానం అన్ని కురవాపురం లోనే జరిగాయని పురాణాల ద్వారా అవగతమవుతోంది. వల్లభాపురం తెలంగాణా, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న మహిమాన్విత దత్త క్షేత్రం. క ృష్ణా నదికి ఇవతలి వైపు వల్లభాపురం ఉండగా, అవతలి వైపు కురువాపురం ఉంటుంది.

కృష్ణా నది సమీపంలో వెలసిన మహిమాన్విత దత్త పీఠమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేశమంతా తిరుగుతూ, ఈ క్షేత్రానికి వచ్చి కొన్ని రోజులు ఇక్కడ నివాసముండి భక్తుల కష్టాలు తీర్చాడట. కష్టాలు, కలతలతో బాధపడేవారు, దుష్ట శక్తుల బారి నించి విముక్తి కోరుకునేవారు ఇక్కడ స్వామిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని స్థల పురాణం చెబుతోంది.

కురుపురం, కురువాపురం, కురుంగడ్డ తదితర పేర్లతో పిలుచుకునే శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉంది. మక్తల్ నుంచి అనుగొండ వెళ్ళే బస్సులో పంచదేవ్ పహాడ్ గ్రామాన్ని చేరుకుని అక్కడ నుంచి సమీపంలోనే ఉన్న కురుపురం చేరుకోవచ్చు. కురుపురం ఒక ద్వీపంలో ఉంది. చుట్టూ క ృష్ణా నది. ఈ నది దాటితే స్వామి వారి ఆలయం ఉంది. శ్రీపాద శ్రీవల్లభులు చాలా సంవత్సరాలు కురుపురంలో తపస్సు చేశారు. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి తపస్సు చేసిన ఈ ప్రాంతంలో ఒక చిన్న ఆలయం ఉంది. సమీపంలోనే వాసుదేవానంద సరస్వతి స్వామి వారు తపస్సు చేసిన గుహ, శివాలయం దర్శించుకోవచ్చు. కురు మహారాజుకు జ్ఞాన సిద్ధి కలిగిన ప్రదేశం కాబట్టి కురుపురమనే పేరు వచ్చింది. దీనికి సమీపంలోనే పంచదేవ పహాడ్ ఉంది. మక్తల్ మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో పాండురంగ స్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, వినాయకునితో పాటు అనఘ దత్త దేవాలయాలు ఒకే చోట దర్శనమిస్తాయి.

### ఆంజనేయ స్వామి ఆలయం, బీచుపల్లి

మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాల మండలం క ృష్ణా నది ఒడ్డున బీచుపల్లి గ్రామంలో వెలసిన మహిమాన్విత ఆలయమిది. పదహారవ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం, తొమ్మిదవ శతాబ్దానికి చెందిన చోళ రాజ్యంలో ప్రాచుర్యం పొందిందని ఇక్కడి చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. ఇక్కడ స్వామిని బీచుపల్లిరాయుడని భక్తులు భక్తితో పిలుచుకుంటారు. ఇక్కడ ఈ ఆలయంలో స్వామివారి మొదటి పూజను బోయవారు చేయడం ఈ ఆలయం విశేషంగా చెబుతారు. స్వామి వారి ఆదేశం మేరకు ఈ సంప్రదాయం ఇలా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇక్కడ స్వామివారిని వ్యాస రాయల వారు ప్రతిష్ఠించినట్లు ఇక్కడి స్థల పురాణాలు చెబుతున్నాయి. అలాగే రెండు శతాబ్దాల క్రితం గద్వాల రాజులు ఈ ఆలయాన్ని పునర్నిర్మించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలో స్వామివారి మూర్తితోపాటు ఎడమ వైపున మహేశ్వర లింగం, కుడివైపున సీతా లక్ష్మణ సహిత శ్రీరాముడు కొలువుదీరి ఉన్నారు.

### సోమేశ్వర స్వామి ఆలయం, సోమశిల:

మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సోమశిలలో సోమేశ్వర స్వామి ఆలయం ఉంది. ప్రశాంతమైన వాతావరణం, ప్రక ృతి అందాల నేపథ్యంగా అలరారుతున్న ఈ దివ్యాలయం ప్రాంగణంలోని క ృష్ణా నదిలో పుష్కర స్నానాదికాలు చేస్తే విశేష పుణ్యఫలాలు సొంతమవుతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. సోమశిలలోని శ్రీలలితా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని ఏడవ శతాబ్దంలో నిర్మించినట్లు చెబుతారు. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ఈ ఆలయం నదిలో మునిగిపోకుండా గట్టున ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించారు. ఈ ఆలయం పదిహేను ఆలయాల సముదాయంగా విరాజిల్లుతోంది. జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధమైన ద్వాదశ లింగాల ప్రతిరూపాలను ఒకే చోట ఆలయంలో ప్రతిష్టించారు. ఈ ఆలయాలలోని అన్ని గర్భగుడుల లలాట బింబంగా గజలక్ష్మి ఉండడం ఈ ఆలయ విశేషంగా చెబుతారు. ఆలయం ముందు భాగంలో రెండు శాసనాలున్నాయి. కళ్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్ల ఒకటవ సోమేశ్వరుని పాలన కాలంలో, కాకతీయ మహారాజు రెండో ప్రతాప రుద్రుని కాలంలోనూ ఈ శాసనాలు వేసినట్లు ఇక్కడి ఆధారాల ద్వారా అవగతమవుతోంది.









### అలంపురం ఆలయాలు

అలంపురం సమీపంలో క ృష్ణా, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశిగా అభివర్ణిస్తూ ఉంటారు. మహబూబ్‌నగర్‌కి 90 కిలోమీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామీ చాళుక్యులు ఈ ఆలయాలను నిర్మించారు. అలంపురం చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపురం ఆలయం ఉంది. శాతవాహన, బాదామీ చాళుక్యులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గోల్కొండకి చెందిన కుతుబ్ షాహీ ల కాలంలో ఈ ఆలయం అభివ ృద్ధి చెందింది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి. అలంపురాన్ని పూర్వం హలంపురంగానూ, హటాంపురంగానూ వ్యవహరించేవారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది. జోగుళాంబ ఆలయం అలంపురంలో ఆగ్నేయ దిశగా నెలకొని ఉంది. ఈ ఆలయాన్ని 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులు ధ్వంసం చేయగా, జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. సతీదేవికి చెందిన పై దవడ పంటితో సహా ఇక్కడ పడినట్టు పురాణకథనం. అమ్మవారు ఉగ్రరూపంతో దర్శనమిస్తారు. మొదట అమ్మవారి విగ్రహం ఇక్కడున్న బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉండేది. 2008లో అమ్మవారికి ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించి, తిరిగి ప్రతిష్టించారు. అలంపూర్‌కు ఈశాన్యంలో క ృష్ణా, తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో కూడవెల్లి అనే గ్రామంలో సంగమేశ్వరాలయం ఉండేది. ఈ గ్రామం, ఆలయం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురికావడంతో ఇక్కడి సంగమేశ్వరాలయాన్ని తరలించి అలంపూర్‌లో పునర్నిర్మించారు. ఈ ఆలయ శిల్పసంపద ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం కూడా చాళుక్యుల నిర్మాణ శైలిలోనిదే. అలాగే, అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శనమిస్తాయి. ఈ ఆలయం మహాద్వారాన్ని రాష్ట్ర కూటుల హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీక ృష్ణ దేవరాయలు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి అనేక మాన్యాలిచ్చినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, మట్టంపల్లి, నల్గొండ జిల్లా

నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ సమీపంలోని మట్టంపల్లి గ్రామంలో క ృష్ణా నదీ తీరాన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. తెలుగునాట పంచ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమే మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. ఈ ఆలయానికి దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. మట్టపల్లిలో వెలసిన స్వామి కొన్నాళ్లు ఎవరికీ కనిపించకుండా గుహలో దాగి ఉండేవాడట. ఇదే గుహలో భరద్వాజ మహర్షి తపస్సు చేయడంతో ప్రత్యక్షమైన స్వామి ఇక్కడే వెలిశాడని, ఒక్క భరద్వాజ మహర్షి మాత్రమే అప్పట్లో స్వామివారిని ఆరాధించుకునేవారని ప్రతీతి. ఈ ఆలయంలో దేవనాగరి లిపిలో ఉన్న శిలాశాసనం ఆధారంగా ఈ ఆలయం 1100 సంవత్సరాల కిందటిదని తెలుస్తోంది. కొండ మీద స్వామి స్వయంభువుగా వెలిశాడు. ఇక్కడ స్వామితో పాటే ఒక దక్షిణావ ృత శంఖం కూడా ఆవిర్భవించింది. గుంటూరు జిల్లాలోని తంగెడ గ్రామానికి చెందిన మాచిరెడ్డి అనే భక్తుడికి స్వామి కలలో కనిపించి, తాను ఇక్కడ కొండగుహలో వెలిశానని, తనను వెలికితీసి, పునఃప్రతిష్ఠించమని ఆదేశించాడట. ఆ భక్తుడు గుహలోనున్న స్వామి విగ్రహాన్ని వెలికితీసి, ఆలయం నిర్మించినట్లు ఇక్కడి స్థలపురాణాలు చెబుతున్నాయి. నాటి నుంచి ఈ ఆలయంలో రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు పూజించడం మొదలైంది. ఈ ఆలయంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆరె ఆకులను దండలుగా చేసి అలంకరిస్తారు. పశ్చిమాభిముఖంగా ఉన్న స్వామివారి గుహాలయానికి అనుకుని గోదాదేవి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, నాగేశ్వర ఆలయం తదితర ఆలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రానికి యమమోహిత క్షేత్రమని కూడా పేరుంది. యమధర్మరాజు స్వయంగా ఈ ఆలయంలో స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేయడం వల్ల దీనికాపేరు వచ్చిందంటారు. హైద్రాబాద్ నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో కోదాడ వరకు వచ్చి అక్కడ నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే మిర్యాలగూడ మీదుగా కూడా ఇక్కడకు చేరుకోవచ్చు.

### శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం, దామెరచర్ల

నల్గొండ జిల్లా దామెరచర్ల మండలంలో విష్ణుపురానికి సమీపంలో క ృష్ణా, మూసీ నదుల సంగమ క్షేత్రంలో వెలసిన పుణ్య క్షేత్రమిది. ఇదో ప్రాచీన మహానగరం. 11,12 శతాబ్దాల కాలంలో ఈ క్షేత్రం గొప్ప ఓడరేవుగా ఉండేదని, వోడపల్లి కాలక్రమంలో వాడపల్లిగా, వజీరాబాద్ గా మారిందని చెబుతారు. అలాగే ఈ ప్రాంతాన్ని పూర్వం బదరికారణ్యం అని పిలిచేవారు. ఆరు వేల సంవత్సరాలకు పూర్వం అగస్త్య మహాముని, తన ధర్మపత్ని లోపాముద్రతో శివకేశవులను తన పూజా కావిడిలో ఉంచుకుని, వారిని ప్రతిష్టించే పవిత్ర ప్రదేశం కొరకు ముల్లోకాలు తిరుగుతూ భూలోకం చేరారట. ఉత్తరకాశీకి వెళ్ళే క్రమంలో ఈ బదరికారణ్యాన్ని చేరుకున్నారట. ఈ పవిత్ర క్షేత్రంలోకి రాగానే నరసింహ స్వామి తానా ప్రదేశంలోనే ఉండ దలచినట్లు ఆకాశవాణి వినిపించిందట. అంతట ఆ ముని దంపతులు శ్రీ లక్ష్మీసమేతునిగా నరసింహుని ప్రతిష్ఠించి ఈ క్షేత్ర పవిత్రతను ఇనుమడింప చేశాడని ఇక్కడి స్థల పురాణాల ద్వారా అవగతమవుతోంది. మరో కథనం మేరకు వ్యాస భగవానుడి కోరిక మేరకు లక్ష్మీనరసింహ స్వామి ఈ క్షేత్రంలో కొలువుదీరినట్లు చెబుతారు. ఈ ఆలయం దక్షిణ ముఖంగా ఉంటుంది. విష్ణుకుండినులు, చాళుక్యులు, కుందూరు చోళులు, రేచర్ల పద్మ నాయకులు, రెడ్డి రాజులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తోంది. శిథిలమైన ఆలయాన్ని 13వ శతాబ్దంలో అనవేమారెడ్డి పునర్నిర్మాణం చేసి వసతులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎరయ తొండయ చోళుడు క్రీ.శ. 1050, 1065 మధ్య అద్భుతమైన వాడపల్లి దుర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. 12వ శతాబ్దంలో రెడ్డి రాజులు ఈ ప్రదేశంలో పట్టణ నిర్మాణానికై తవ్వకాలు జరుపుతుండగా స్వామి వారి విగ్రహం బయట పడిందని, వారు అక్కడే ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి క్రీ.శ. 1377లో ఆలయ నిర్మాణం చేసినట్లు శాసనాల ద్వారా అవగతమవుతోంది.

### పుష్కరాల సమయంలో దర్శించుకోదగ్గ ఇతర ఆలయాలు

వీటితో పాటు మాగనూరు మండలం తంగిడి పుష్కర ఘాట్ సమీపంలోని వల్లభేశ్వరస్వామి ఆలయం, దత్తాత్రేయస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి, గుడెబల్లూరు ఘాట్ స్వయంభూ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, మక్తల్ మండలం పస్పుల ఘాట్ సమీపంలోని శ్రీదత్తాత్రేయస్వామి . పరెవుల ఘాట్ సమీపంలోని శంకర లింగేశ్వర స్వామి ఆలయాలు దర్శించుకోవచ్చు. అలాగే ఆత్మకూరు మండలం నందిమళ్ల ఘాట్ సమీపంలోని శివాలయం, మూలమళ్ల ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం, జూరాల ఘాట్ దగ్గర శివాలయాలు. పెబ్బేరు మండలం రంగాపూర్ ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకునే వీలుంది. ధరూర్ మండలం పెద్దచింతరేవుల ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, వీపనగండ్ల మండలం పెద్దమరూర్ ఘాట్ ఈశ్వర ఆలయం, జటప్రోలు మదనగోపాల స్వామి, కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం, శ్రీ అగస్తేశ్వర ఆలయాలు కూడా పుష్కరాల సమయంలో దర్శించుకోవచ్చు. అలాగే, అమరగిరి ఘాట్ అమరేశ్వర ఆలయం, పెబ్బేరు మండలం గుమ్మడం ఘాట్ సమీపంలోని చెన్నకేశవస్వామి ఆలయం, రామ్‌పూర్ ఘాట్ శ్రీరామాలయం, ముంగమందిన్నె ఘాట్ శ్రీ ఆంజనేయస్వామి, రామాలయాలు. వీపనగండ్ల మండలం చెల్లపాడు ఘాట్ శివాలయం, కొల్లాపూర్ మండలం మంచాలకట్ట, మల్లేశ్వరం ఘాట్ సమీపంలోని శ్రీ రామతీర్థస్వామి ఆలయం, శివాలయం. అచ్చంపేట మండలం పాతాళగంగ పుష్కరఘాట్ దగ్గర్లోని దత్తాత్రేయ స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. వీటితో పాటు ధరూర్ మండలం నెట్టెంపాడు శివాలయం, ఉప్పేరు, రేవులపల్లి ఘాట్ సమీపంలోని శివాంజనేయస్వామి ఆలయాలు, గద్వాల మండలం రేకులపల్లి ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, నదీ అగ్రహారం రామావధూత మఠం, బీరెల్లి చెన్నకేశవస్వామి ఆలయాలు, అలంపూర్ మండలం క్యాతూరు వెంకటేశ్వరస్వామి ఆలయం, గొందిమళ్ల ఘాట్ సమీపంలోని జూంకారేశ్వరీదేవి ఆలయాలు కూడా పుష్కర సమయంలో దర్శించుకునే మహాద్భాగ్యం కలుగుతుంది.

## జన్మనక్షత్ర పాదమును బట్టి శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం



హరిః ఓమ్..

అశ్వని 1వ పాదం
విశ్వం విష్ణు ర్వషట్కారో భూత భవ్య భవత్ ప్రభుః 01
భూతకృత్ భూతభృద్భావో భూతాత్మా భూతభావనః
అశ్వని 2వ పాదం
పూతాత్మా పరమాత్మా చ ముక్తానాం పరమాగతిః 02
అవ్యయః పురుష స్సాక్షీ క్షేత్రజ్ఞో క్షర ఏవచ
అశ్వని 3వ పాదం
యోగో యోగవిదాం నేతా ప్రధాన పురుషేశ్వరః 03
నారసింహవపు శ్శ్రీమాన్ కేశవః పురుషోత్తమః
అశ్వని 4వ పాదం
సర్వ శ్శర్వ శ్శివ స్థాణుః భూతాది ర్నిధి రవ్యయః 04
సంభవో భావనో భర్తా ప్రభవః ప్రభురీశ్వరః
భరణి 1వ పాదం
స్వయంభూ శ్శంభు రాదిత్యః పుష్క రాక్షో మహాస్వనః05
అనాదినిదనో ధాతా విధాతా ధాతు రుత్తమః
భరణి 2వ పాదం
అప్రమేయో హృషీకేశః పద్మనాభో మరప్రభుః 06
విశ్వకర్మా మనుస్త్వష్టా స్థవిష్ఠః స్థవి రో ధ్రువః
భరణి 3వ పాదం
అగ్రాహ్య శ్శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్దనః 07
ప్రభూత స్త్రికకుద్ధామ పవిత్రం మంగళం పరమ్
భరణి 4వ పాదం
ఈశానః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః 08
హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః
కృత్తిక 1వ పాదం
ఈశ్వరో విక్రమీ ధన్వీ మేధావీ విక్రమః క్రమః 09
అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతి రాత్మవాన్
కృత్తిక 2వ పాదం
సురేశ శ్శరణం శర్మ విశ్వరేతాః ప్రజాభవః 10
అహ స్సంవత్సరో వ్యాళః ప్రత్యయ స్సర్వదర్శనః
కృత్తిక 3వ పాదం
అజ స్సర్వేశ్వర స్సిద్ధః సిద్ధి స్సర్వాది రచ్యుతః 11
వృషాకపి రమేయాత్మా సర్వయోగ వినిస్సృతః
కృత్తిక 4వ పాదం
వసు ర్వసుమనా స్సత్యః సమాత్మా సమిత స్సమః 12
అమోఘః పుండరీకాక్షో వృషకర్మా వృషాకృతిః
రోహిణి 1వ పాదం
రుద్రో బహుశిరా బభ్రుః విశ్వయోని శ్శుచిశ్రవాః 13
అమృత శ్శాశ్వతః స్థాణుః వరారోహో మహాతపాః
రోహిణి 2వ పాదం
సర్వగ స్సర్వవిద్భానుః విష్వక్సేనో జనార్దనః 14
వేదో వేదవి దవ్యంగో వేదాంగో వేదవిత్ కవిః
రోహిణి 3వ పాదం
లోకాధ్యక్ష స్సురాధ్యక్షో ధర్మాధ్యక్షః కృతాకృతః 15
చతురాత్మా చతుర్వ్యూహః చతుర్దంష్ట్ర శ్చతుర్భుజః
రోహిణి 4వ పాదం
భ్రాజిష్ణు ర్భోజనం భోక్తా సహిష్ణు ర్జగదాదిజః 16
అనఘో విజయో జేతా విశ్వయోనిః పునర్వసుః
మృగశిర 1వ పాదం
ఉపేంద్రో వామనః ప్రాంశుః అమోఘ శ్శుచి రూర్జితః 17
అతీంద్ర స్సంగ్రహ స్సర్గో ధృతాత్మా నియమో యమః
మృగశిర 2వ పాదం
వేద్యో వైద్య స్సదాయోగీ వీరహా మాధవో మధుః 18
అతీంద్రియో మహామాయో మహోత్సాహో మహాబ లః
మృగశిర 3వ పాదం
మహాబుద్ధి ర్మహావీర్యో మహాశక్త ర్మహాద్యుతిః 19
అనిర్దేశ్యవపు శ్శ్రీమాన్ అమేయాత్మా మహాద్రిధృత్
మృగశిర 4వ పాదం
మహేష్వాసో మహీభర్తా శ్రీనివాస స్సతాంగతిః 20
అనిరుద్ధ స్సురానందో గోవిందో గోవిదాం పతిః
ఆరుద్ర 1వ పాదం
మరీచి ర్దమనో హంసః సుపర్ణో భుజగోత్తమః 21
హిరణ్యనాభ స్సుతపాః పద్మనాభః ప్రజాపతిః
ఆరుద్ర 2వ పాదం
అమృత్యు స్సర్వదృక్ సింహః
సంధాతా సంధిమాన్ స్థిర ?

# శరీర శ్రమ



పరగణాలపల్లిలో నివసించే ప్రతాప్ పెద్ద సోమరి. ఏ పనీ చేసేవాడు కాదుబీ ఎక్కడికీ వెళ్ళేవాడు కాదుబీ ఏ బాధ్యతా మోసేవాడు కాదు. ఇంట్లోనే కూర్చుని, భార్య మంగమ్మతో రుచికరంగా వంటలు చేయించుకొని తింటూ, కాలం గడిపేవాడు.మంగమ్మ ఓర్పు గల ఇల్లాలు. భర్తను పల్లెత్తు మాట అనకుండా, అతను చెప్పినట్లల్లా వింటూ ఉండేది– 'ఏదో ఒకనాడు భర్తలో మార్పు రాకపోతుందా' అని ఆశగా ఎదురు చూస్తూ ఉండేది.'కూర్చొని తింటే కొండంత ఆస్తులైనా కరిగిపోతాయి' అని సామెత. 'పనీ పాటా లేకుండా తింటూ పోతే వచ్చే పాట్లు తప్పుతాయా?' అని ఆమె చాలా రోజుల పాటు మథనపడింది, చివరికి ఒక రోజున కచ్చితంగా నిర్ణయించుకొని, ఉదయాన్నే లేచి పెద్ద మార్కెట్టుకు వెళ్ళింది. తన దగ్గరున్న డబ్బులకు సరిపడా కాయగూరల్ని పెద్ద మొత్తాల్లో హోల్–సేల్ ధరల్లో కొన్నదిబీ ఆటోలో వేసుకొని వచ్చింది !ఆ మూటల్ని ఆమె ఒక్కతే ఆటోలోంచి దింపుతుంటే, భర్త ప్రతాప్ ఊరికే చూస్తూ కూర్చున్నాడు తప్ప, కనీసం దగ్గరకు వెళ్ళి చేతి సాయం కూడా చెయ్యలేదు.మంగమ్మ ఒక్కతే వాటిని అన్నిటినీ మోసుకొచ్చి, ఇంటి ముందు వసరాలోకి చేర్చి, తక్షణమే అక్కడ అంగడి ప్రారంభించింది. కొద్ది రోజులు గడిచేసరికి చుట్టుప్రక్కల ఇళ్లవాళ్లంతా కూరగాయల కోసం ఆమె దగ్గరికే రాసాగారుబీ కానీ ప్రతాప్ మటుకు ఆ పని తనది కానట్లు, వసారాలో ఉన్న అరుగుమీదనుండి కదలకుండా గుండ్రాయిలాగా కూర్చుని ఉండేవాడు. మంగమ్మ వంటపనిలో ఉన్నప్పుడు ఎవరైనా ఇరుగు పొరుగులు వచ్చి, తమకు కావలసిన కాయగూరలేంటో చెప్పినా, అతను వినీ విననట్లు ఊరుకునేవాడు తప్ప ఆ కూరలు తూచి ఇచ్చేవాడు కాదు. ఒక్కోసారి వాళ్ళు గొడవకు కూడా దిగేవాళ్ళు– "ఏం మనిషివయ్యా నువ్వు? భార్య కష్టపడుతుంటే కూర్చొని తినడమేనా, నీ పని?! అంగట్లో కూర్చోవటం కూడా చేతకాదా, నీకు? ఛీ! ఏం బతుకయ్యా?!" అని ముఖం మీదే తిట్టేవాళ్ళు. అలాంటి సందర్భాలలో కూడా ప్రతాప్ లేచి పని చేసేవాడు కాదు: మంగమ్మే, తను చేస్తున్న పనిని ఆపుకొని వచ్చి, వాళ్ళకు కావలసిన కూరగాయలు ఇచ్చి పంపేది!అయినా, కాయగూరలు అందరికీ అవసరమే కాబట్టి, మంగమ్మ మాట తీరు బాగుంటుంది కాబట్టి, ఆమె వ్యాపారం బాగానే సాగింది.రాను రాను ప్రతాప్ బరువు పెరగసాగాడు. నడిస్తే కూడా ఆయాసం అవుతున్నది. మంగమ్మకు భర్త ఆరోగ్య విషయమై భయం వేసింది. దీనికోసం ఏంచేయాలో చెప్పమని తనకు పరిచయం ఉన్న ఓ డాక్టర్ గారిని సలహా అడిగింది.ఆ డాక్టరుగారు స్థానికుడు,బీ ప్రతాప్ గురించి చిన్నప్పటినుండి బాగా తెల్సినవాడు– కనుక అతనితో చనువుగా "ప్రతాప్! మీ ఇంటి ముందు చాలా స్థలముంది కదా, అక్కడ ఆకు కూరలో, కాయగూరలో పండించకూడదూ? నీకూ బాగుంటుంది, మంగమ్మ కూరగాయల అంగడికీ కొంత ఆదాయం వస్తుంది?!" అని చెప్పి చూసాడు. కానీ ప్రతాప్‌కు ఆయన మాటలు చెవికి ఎక్కలేదు.చూస్తూ చూస్తూండగానే ఒకనాడు ప్రతాప్ జబ్బు పడ్డాడు. మంగమ్మ అతన్ని ఆస్పత్రిలో చేర్చింది. డాక్టరుగారు రకరకాల పరీక్షలు చేయించి, 'శరీరంలో చెడు క్రొవ్వు చాలా పేరుకుపోయింది ప్రతాప్! నీ రక్తనాళాలు మూసుకుపోతున్నాయి.

రక్తపోటు ఎక్కువైంది. నువ్వు ఇట్లాగే ఉంటే తొందరలో గుండెజబ్బుతోపాటు, చక్కర రోగం లాంటివి కూడా వచ్చే ప్రమాదం ఉంది! దీనికి గాను నీ శరీరానికి బాగా ఎక్సర్‌సైజులు అవసరం. రోజూ ఉదయం పూట చకచకా నడవాలి, చెమట ఓడ్చే పనులు చెయ్యాలి, పట్నంలో నాకు తెలిసిన జిమ్ ఒకటి ఉన్నది. వాళ్ళు డబ్బులు తీసుకొని, నీకు చెమటలు తెప్పిస్తారు' అన్నాడు.'శరీరంలో కొవ్వు పేరుకోవటంబీ పట్నం, జిమ్, ఎక్సర్‌సైజు, డబ్బులు' అనగానే ప్రతాపుకు తెలివి మేలుకున్నది. "నేను ఇక్కడే బాగా శ్రమ పడతాను డాక్టరు గారు, మూటలు మోస్తాను, చెమటలు వచ్చేట్లు నేలను దున్నటం, కలుపు తియ్యటం, నీళ్ళు కట్టటం చేస్తాను. పట్నం వెళ్లకుండా సరిపోదా?" అన్నాడు."ఇక్కడ ఉంటే నువ్వు పని చేయవు ప్రకాశ్‌బీ చూస్తున్నాను కదా. ఇంట్లో ఉన్న చోటినుండి లేవవు నువ్వు. జిమ్ వాళ్లకైతే నీలాంటి వాళ్లచేత ఎట్లా ఎక్సర్ సైజులు చేయించాలో బాగా తెలుసు. నువ్వు వాళ్ల దగ్గరికి వెళ్తేనే నయం" అన్నారు డాక్టరు గారు. "ఈసారి ఆ మాటలు ప్రతాప్ మనసులో బాగా ప్రభావం చూపాయి. ఇంటికి వెళ్లగానే అతను పూనుకొని, పెరడునంతా బాగా గుల్ల చేసి, చదును చేసి, పాదులు కట్టి, తడి పెట్టాడు. సాయంత్రం కాగానే విత్తనాల అంగడికి పోయి. అక్కడ ఆకుకూరల, కాయకూరల విత్తనాలు తెచ్చి నాటాడు..ఆ రోజు అతను చాలా అలసిపోయాడు. శారీరక శ్రమ చేయటం వల్ల అతనికి ఇప్పుడు బాగా చెమట పట్టింది. రాత్రంతా కదలకుండా పడుకున్నాడు. మామూలుగా రాత్రిళ్ళు అసలు నిద్ర అన్నది ఎరుగక అలమటించే ప్రతాప్, ఆ రోజున ఒళ్ళు మరచి నిద్రించాడు. నిద్ర సుఖం ఎంత తియ్యనిదో అతనికి ప్రత్యక్షంగా తెలిసి వచ్చింది.ఇక అలా అతను ప్రతిరోజూ అతను ఉత్సాహంగా పనిచేయసాగాడు. చూస్తుండగానే వారాలు గడిచిపోయాయి. ఆకుకూరలు కోతకు వచ్చాయి. బీర, వంగ, మిరప, టమేటా వంటి కాయగూరల చెట్లన్నీ ఏపుగా పెరిగినై. కాత మొదలైంది. రోజులు గడిచే కొద్దీ వారికి వచ్చే ఆదాయం కూడా బాగా పెరిగింది. అంతకుముందు మజ్జుగా, సోమరిగా ఎక్కడబడితే అక్కడ కూలబడే ప్రతాప్ ఇప్పుడు తన పనిని తాను కల్పించుకుంటున్నాడు.

ఉత్సాహంగా కూడ ఉన్నాడు. మూడు నెలల తర్వాత మంగమ్మ అతను కలిసి డాక్టరు గారి దగ్గరికి వెళ్ళారు మళ్ళీ. ఈసారి పరీక్షల్లో అతను పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తేలింది!"శ్రమ చేసే శరీరం చూసావా, ఇలా చలాకీగా ఉంటుంది" అని డాక్టరుగారు అంటే మంగమ్మ, ప్రతాప్ ఒకరినొకరు చూసుకొని నవ్వుకున్నారు.

## వాటికి ఐదు కళ్లు... ఆరు కాళ్లు!

తేనె ఎలా వస్తుందో మీ అందరికీ తెలుసు. మరి ఆ తేనెటీగల విశేషాలు తెలుసా! తెలియకపోతే ఇదిగో చదవండి. పక్షులు, జంతువులు, చిన్న చిన్న ఎగిరే కీటకాలు....ఇలా అన్నింటికి రెండే కళ్లు ఉంటాయి. కానీ తేనెటీగలకు మాత్రం ఐదు కళ్లు ఉంటాయి. ఆరు కాళ్లు ఉంటాయి. తేనెటీగలు నివసించే ప్రదేశాన్ని హైవ్స్(కాలనీస్) అంటారు. ఈ కాలనీలలో నివసించే తేనెటీగలు మూడు రకాలుగా విభజించబడి ఉంటాయి. ఒకటి క్వీన్, రెండోది వర్కర్స్, మూడోది డ్రోన్స్. తేనెటీగలలో 20వేలకు పైగా రకాలున్నాయి. తేనెటీగలు ఎరుపు తప్ప అన్ని రంగులు చూడగలవు. వాసన ద్వారా పూలను గుర్తిస్తాయి.ఒక తేనెతుట్టెలో 50వేల వరకు తేనెటీగలు ఉంటాయి. వర్కర్ బీస్ పువ్వుల నుంచి మకరందాన్ని సేకరిస్తాయి. అవి ఒక ట్రిప్‌లో 50 – 100 పువ్వుల నుంచి మకరందాన్ని సేకరిస్తాయి. క్వీన్ బీస్ గుడ్లు పెడుతుంది. అవి సీజన్‌లో ఒకరోజుకి 2500 గుడ్లు పెడుతుంది. తేనెటీగలు గంటకు 25 కి.మీ వేగంతో ఎగరగలవు. రెక్కలను సెకనుకు 200 సార్లు ఆడించగలవు.



## భలే గుడ్లగూబ





### కావలసినవి

ఫోమ్ షీట్లు – ఏడు (పింక్, బ్లూ, వైట్, బ్లాక్, రెడ్, ఎల్లో, గ్రీన్), కత్తెర, జిగురు, గూగ్లీ కళ్లు, స్కెచ్‌పెన్ను.

తయారీ విధానం

ముందుగా బొమ్మలో చూపించిన విధంగా ఫోమ్ షీట్‌పై స్కెచ్ పెన్ను సహాయంతో బొమ్మగీయండి.

గుడ్లగూబ శరీరం కోసం అవుట్‌లైన్ గీయండి.

బ్లూ షీట్‌పై ముఖం, మెడ గీయండి.

పింక్ షీట్‌పై గుండె బొమ్మ గీసి కత్తిరించండి. రెండు వైట్ సర్కిల్స్, రెండు గ్రీన్ సర్కిల్స్, రెండు పసుపు పాదాలు, రెండు చిన్న త్రిబుజాలు గీసి కత్తిరించండి. ఒకటి ఎరుపు, మరొకటి పుసుపు షీట్‌పై గీయండి. పింక్, బ్లూ షీట్‌ను జుట్టు కోసం కత్తిరించండి.

టేబుల్‌పై రెడ్ అవుట్‌లైన్ షీట్‌ను పెట్టండి. దానిపైన కిందిభాగంలో పింక్ హార్ట్‌ను అతికించండి.

ఇప్పుడు వాటిపై బ్లూ కట్‌అవుట్‌ను బొమ్మలో చూపించిన విధంగా అతికించండి.

పైభాగంలో జుట్టుకోసం కత్తిరించిన పింక్, బ్లూ షీట్‌లు అతికించండి.

కళ్ల కోసం తెలుపు సర్కిల్స్ అతికించండి. వాటిపై గ్రీన్ సర్కిల్స్ అంటించండి. తరువాత వాటిపై గూగ్లీ కళ్లు అంటించండి.

ఎరుపు, పసుపు త్రిభుజాలతో ముక్కు తయారుచేయండి.

కింద పసుపు పాదాలు అంటిస్తే గుడ్లగూబ బొమ్మ రెడీ.

# మూడు కోతుల కథలు

కొత్తపల్లిలో వచ్చిన మూడు కోతుల బొమ్మ గుర్తుందా? ఇవిగో, పోరంకి వికాస విద్యావనంనుండి వచ్చిన మూడు కోతుల కథలు, ఒక నాలుగు.. వీటిలో మీకు ఏ కథ నచ్చిందో చెప్పండి?

అనగనగా ఒక అడవిలో రాము, చింటూ, కిట్టూ అనే మూడు కోతులు ఉండేవి. అవి చాలా అల్లరివి. అడవిలో అంతటా తిరుగుతూ, ఇష్టం వచ్చినట్లు అడుకుంటూ, కనబడ్డ పండునల్లా తింటూ ఉండేవి ఎప్పుడూ.

చెట్లకు చాలా వాటికి బంక ఉంటుంది, కదా? ఒకరోజున ఈ మూడు కోతులూ అట్లా అడవిలో చెట్ల మీద ఆడుకుంటూ ఉంటే, వాటి చేతులకు ఆ బంక అంటుకుంది. దాంతో వాటికి చేతులు కట్టేసినట్లు అయ్యిందిబీ ఒళ్ళంతా కంపరం మొదలైందిబీ మనసంతా 'కిచకిచ' మొదలైంది.రాముకు కళ్ళ దురద పుట్టాయి. అది కళ్ళు నలుచుకునే సరికి, ఏముంది, చేతులు కాస్తా కళ్ళకు అతుక్కుపోయాయి! ఎంత పీక్కున్నా చేతులు విడిపోలేదు! దాంతో అది 'కుయ్ కుయ్' మని గట్టిగా అరవటం మొదలు పెట్టింది.ఆ అరుపులు విని చింటూకి భయం వేసింది. 'అరవకు! అరవకు! నాకు భయం వేస్తున్నది!' అని తను కూడా గట్టిగా అరుస్తూ, చేతులకున్న బంక సంగతి మర్చిపోయి గట్టిగా చెవులు మూసుకున్నది. అంతే– దాని చేతులు కాస్తా చెవులకి అతుక్కుపోయాయి! సరిగ్గా ఆ సమయానికి 'ఏయ్! చేతులు.. జాగ్రత్త..' అని అరవబోయింది కిట్టూ. దాని మాటలు గొంతులో ఉండగానే చింటూ చేతులు చెవులకు అతుక్కుపోయాయి! దాంతో 'అయ్యో, పాపం!' అనుకుంటూ తన చేతులతో నోరు మూసుకున్నది చింటూ. ఇంకేమున్నది, చేతులు కాస్తా దాని నోటికి అతుక్కుపోయాయి! అట్లా చేతులు కట్టేసుకున్న మూడు కోతులూ వాటిని విడిపించుకుందామని ఎంత ప్రయత్నించినా పలితం లేకపోయింది. ఆ రోజు సాయంత్రం గాంధీ గారు అటుగా పోతూ వాటిని చూసారు. సరిగ్గా ఆ సమయానికి అక్కడికి దగ్గర్లోనే ఒక నక్క, ఎలుగు బంటి చనిపోయిన జింకను తినడానికి గొడవ పడుతూ కనిపించాయి. ఆ సమయంలో గాంధీ గారికి మన మూడు కోతులనూ చూసి చాలా ముచ్చట వేసింది. "అరే! మన మానవుల కంటే ఇవి ఎంతో మంచివే! చెడు చూడటం లేదుబీ అవి తిట్టుకునే తిట్లు వినటంలేదుబీ వాటిని తిట్టి తమ మనసును పాడు చేసుకోకుండా ఎంచక్కా నోరు మూసుకున్నాయి! మనకు ఎంత చక్కని పాఠాన్ని నేర్పుతున్నాయో కదా!" అనుకున్నారు. అట్లా మనందరికీ 'చెడు వినకు, చెడు చూడకు , చెడు మాట్లాడకు' అని ఒక సూక్తి పెట్టారు.ఇంతకీ మూడు కోతులకూ ఏమైంది, ఆ తర్వాత? అవి వాళ్ల అమ్మా వాళ్ల దగ్గరికి పోయినై. వాళ్ల అమ్మలు కొంచెం ఆలోచించి, వాటి చేత స్నానం చేయించాయి. స్నానంలో తేమకు వాటి చేతులు మళ్ళీ వాటి స్వాధీనంలోకి వచ్చేసినై!

రచన– ఎ.సూర్యతేజ్, ఆరవ తరగతి

### తగిన శిక్ష

అనగనగా మూడు కోతులు. చెడు వినటం, చెడు మాట్లాడటం, చెడు చూడటం– ఇవే వాటి పనులు. ఇంకేమీ లేవు. అందుకని ఏ జంతువూ వాటిని పట్టించుకునేది కాదు. ఒక రోజున వాటికో కుందేలు కనిపించింది.

చెడు మాట్లాడే కోతి దానిని ఆపి, 'నువ్వెందుకే, ఉండేది అడవిలో?! ఎందుకూ పనికిరావు నువ్వు!' అని హేళన చేసింది. చెడు వినే కోతి అది విని, ఇంకా ఎగతాళిగా ఇకిలించింది. కుందేలు ముఖం చిన్నబోయింది.

చెడుని చూసే కోతి దాన్ని చూసి చప్పట్లు కొట్టింది. కుందేలు ఆ మూడింటికేసీ కోపంగా చూసి, ఏమనాలో చేతగాక, పొదలోకి దూరింది.

మూడు కోతులూ నవ్వుకుంటూ ముందుకు పోయినై. ఈసారి వాటికి ఒక ఏనుగు ఎదురైంది.

మూడు కోతులూ దాన్ని ఆపినై.

"ఏంటి సంగతి?" అన్నది ఏనుగు.

"నువ్వు ఎందుకురా, ఈ అడవిలో?! ఒట్టి గడ్డి దండగ. ఎందుకూ పనికి రావు. పైగా అంత బండగా ఉంటావు" అన్నది చెడు మాట్లాడే కోతి.

"అహ్హహ్హహ్హ! భలే అన్నావు!" అంటూ ఇకిలించింది చెడు వినే కోతి. వాటిని చూసి ఏనుగు ముఖం ఎర్రబడింది.

"ఎంత మంచి దృశ్యం! చూస్తే దీన్నే చూడాలి! దీని ముఖం కందిరీగలకంటే ఎర్రగా ఉంది!" అన్నది చెడుని చూసే కోతి. ఏనుగు ఒక్క దూకు దూకి, మూడుకోతులనీ తొండంతో చుట్టి పైకెత్తింది. గిరగిరా తిప్పింది. అప్పటివరకూ ఎగతాళిగా నవ్వుతూన్న కోతులు మూడూ ఇప్పుడు భయంతో హాహాకారాలు చేసాయి.

అంతలోనే అక్కడికొచ్చిన కుందేలు ఏనుగును ఆపి– "ఏనుగు మామా! వీటికి శిక్ష వేయాల్సింది నువ్వు కాదు– సింహరాజు దగ్గరికి తీసుకుపోదాం. తప్పు చేసినవాళ్ళను శిక్షించే అధికారం రాజుగారికి ఒక్కరికే ఉంది" అంది.

ఏనుగు ఒక్క క్షణం ఆలోచించింది. మూడు కోతులనూ కట్టగట్టి రాజుగారి దగ్గరకు ఈడ్చుకెళ్ళింది. జరిగిందంతా చెప్పింది. రాజుగారు మూడు కోతులకూ తగిన శిక్ష వేసాడు: చెడు మాట్లాడే కోతి వారం రోజులపాటు నోటిమీద చేతులు వేసుకొని కూర్చోవాలి. చెడు వినే కోతి అన్ని రోజులపాటూ చెవులు మూసుకొనే ఉండాలి. చెడు చూసే కోతి వారం రోజులపాటు చేతుల్తోటి కళ్ళు మూసుకొనేఉండాలి.

వారం రోజుల్లో కోతులు మూడూ మంచివైపోయాయి! ఇంక అప్పటి నుంచి చాలా బుద్ధిగా ఉండటం మొదలు పెట్టాయి.

చెడుని వినాలి, చూడాలి, పోరాడాలి!

ఒక అడవిలో మూడు కోతులు ఉండేవి. మూడు కోతులూ ఒకసారి 'చెడు వినకూడదుబీ చెడు మాట్లాడకూడదుబీ చెడు చూడకూడదు' అని నిర్ణయించుకున్నాయి.

సరిగ్గా ఆ సమయానికి ప్రక్క కొమ్మ మీద గూడు కట్టుకొని ఉన్న కోకిలమ్మ తన పిల్లలను గూటిలోనే వదిలి, మేతకోసం బయటికి వెళ్ళింది. అది అటు వెళ్ళగానే పరదేశం నుండి వచ్చిన గద్ద ఒకటి ఆ పిల్లల్ని ఎత్తుకు పోయేందుకు వచ్చి వాలింది. "ఓ! చెడు! చెడు! నేను దీన్ని చూడలేను!" అని ఒక కోతి కళ్ళు మూసుకున్నది."ఉం.. ఉం... బెబు!! బెబు!" అంటూ నోరు మూసుకున్నది మరొక కోతి."నేను ఈ అరుపులు వినలేను! వినలేను!" అంటూ చెవులు మూసుకున్నది మూడో కోతి.సంతోష పడిన గద్ద కోకిల పిల్లలకు ఇంకా దగ్గరికి వచ్చింది. కోకిల పిల్లలు ప్రాణ భయంతో అరవటం మొదలెట్టాయి. అంతలో మూడు కోతులకూ చాలా సిగ్గు వేసింది. "అసలు మంచి అంటే ఏమిటి?! చెడు అంటే ఏమిటి?! ఇతర జంతువులకూ, పక్షులకూ, కీటకాలకూ అబద్ధాలు చెప్పడం చెడు. అట్లాగే తోటి పక్షులను, జంతువులను ఆపదల్లోకి నెట్టటం చెడు. అసలు అక్రమాలను చూడకుండా, వాటిని గురించి వినకుండా, వాటిని గురించి మాట్లాడకుండా ఉండకూడదు! చెడును అర్థం చేసుకొని, ఎన్ని కష్టాలెదురైనా సరే, పోరాడి చెడును అరికట్టాలి! మనం 'చెడును వినకూడదు,చెడు మాట్లాడ కూడదు, చెడును చూడకూడదు' అనుకోవడం అసలు సరైనది కాదు! పోరాటమే మేలు!" అనుకున్నాయి.

చటుక్కున కోకిల పిల్లలను అవి ఉండే గూటితో సహా– తీసుకెళ్ళి చెట్టు తొర్రలో పెట్టి, తొర్రకు అడ్డంగా నిలబడ్డాయి. బెదిరించబోయిన గద్దను మూడూ కలిసి తరిమేసాయి. కోకిల పిల్లల్ని కాపాడాయి.




### మారిన కోతులు

అనగనగా మూడు కోతులు ఉండేవి. అవి ఎప్పుడూ చెడ్డ పనులే చేసేవి. రోడ్డు మీద వెళ్ళే వాళ్ళ మీద రాళ్ళు వేసేవిబీ అరటి తొక్కలు విసిరేవిబీ పిల్లల చేతుల్లోంచి పదార్థాలన్నీ ఎత్తుకుపోయేవిబీ వాళ్లని కొరికేవిబీ ఇళ్ళలోంచి గిన్నెలు, చెంచాలు ఎత్తుకెళ్ళేవి– ఎప్పుడూ ఏదో ఒక తుంటరి పని చేస్తూనే ఉండేవి. మిగిలిన కోతులు వాటికి నచ్చ జెప్పేందుకు ప్రయత్నించినై. "మీ మూలంగా కోతులన్నిటికీ చెడ్డ పేరు వస్తున్నది" అని చెప్పినై. అయినా అవి ఎట్టించుకోలేదు. తమ దారిన తాము అల్లరి చేస్తూ 'రౌడీ కోతులు' అని పేరు తెచ్చుకున్నై.అకస్మాత్తుగా ఒక రోజున "జూ" నుండి కోతుల్ని పట్టుకునేవాళ్ళు వచ్చారు. వలలు వేసారు. తాళ్ళు వేసారు. కనిపించిన కోతినల్లా వ్యాన్ ఎక్కించి తీసుకెళ్ళారు. 'వాళ్ళ నుండి తప్పించుకుందాం' అని రకరకాల ప్రయత్నాలు చేసాయి మన మూడు కోతులూనూ. ఒక్క ప్రయత్నం కూడా ఫలించలేదు సరికదా, 'ఇవే, దొంగ కోతులు!' అని జూలో పని చేసేవాళ్ళు వాటిని గుర్తించారు. వాటిని మూడింటినీ వేరుగా ఉంచి, తిండి పెట్టకుండా మాడ్చి, రకరకాలుగా సతాయించారు. అయినా అవి వాళ్లకు ఏమాత్రం లొంగలేదు. చివరికి ఒకరోజున ఓ సర్కస్ వాళ్ళు వచ్చారు. 'మా సర్కస్‌లో పని చేసేందుకు కొన్ని కోతులు ఇవ్వండి' అని జూ వాళ్లను అడిగారు. జూ వాళ్ళకి వాళ్లంటే ఇష్టం లేదుబీ కానీ వాళ్ళు మన మూడు కోతులతోటీ బాగా విసిగిపోయి ఉన్నారు. ఎట్లాగైనా వాటికి బుద్ధి రావాలని, ఆ మూడు కోతుల్నీ సర్కస్ వాళ్లకి అమ్మేసారు.

మూడు కోతులూ చాలా సంతోషపడ్డాయి. స్వేచ్ఛ దొరికినట్లే ననుకున్నాయి. కానీ వాటికి తెలీదు– సర్కస్‌లో పని చేయటం అంటే నరకమేనని. సర్కస్ వాళ్ళు వాటికి అన్నం పెట్టకుండా మాడ్చారు. కొరడాతో కొట్టి తాము చెప్పిన పనల్లా చేసేట్లు వాటి చేత సాధన చేయించారు. అవి తప్పించుకునేందుకు ప్రయత్నించిన ప్రతిసారీ మరిన్ని శిక్షలు వేసారు.కొన్ని వారాలు గడిచే సరికి కోతులు మూడింటికీ బుద్ధి వచ్చింది. "ఊళ్ళో అల్లరి చేయకుండా ఉండి ఉంటే హాయిగా ఉందుము కదా! మన అల్లరి వల్ల మనకి మనం కష్టాలు తెచ్చుకున్నాంబీ మిగిలిన కోతులకీ కష్టం తెచ్చి పెట్టాం!" అని చాలా బాధ పడ్డాయి.చివరికి ఒకరోజున అవకాశం చూసుకొని మూడూ పారిపోయి, మెల్లగా ఊరు చేరుకున్నాయి. ఇప్పుడవి మంచి కోతులైపోయాయి. అల్లరి అస్సలు చేయలేదు. చెడు చెయ్యద్దు, చెడువినద్దు, చెడు మాట్లాడద్దు'ని సంపూర్ణంగా అమలులో పెట్టాయి! రచన–యువ సాయి తేజ,ఐదవ తరగతి

# అభివృద్ధిలో అమ్మ భాషే కీలకం




మాతృభాషకు ప్రధాన అవరోధాలుగా గాంధీజీ రెండు కారణాలు పేర్కొన్నారు. పుడుతూనే పిల్లలు ఇంగ్లీషులో ఏడవాలనే కోరుకొనే తల్లిదండ్రుల అత్యాశ మొదటి కారణం. తెలుగులో బలమైన భావ వ్యక్తీకరణ సాధ్యం కాదనే అపోహ. ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటే తప్ప ఉద్యోగాలు రావనే కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రచారాన్ని నమ్మి అధిక ఫీజులు చెల్లించి తల్లిదండ్రులు అప్పులు పాలవుతున్న స్థితి రెండో కారణం. మాతృభాషలో కాకుండా పరభాషలో చదివే విద్యార్థులు ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న మహాత్ముడి అభిప్రాయం అక్షర సత్యం. పరాయి చదువు పిల్లల జన్మహక్కును హరిస్తుంది. విదేశీ బోధనా భాష అంటే పసికందుల నెత్తిన వారి మేధాశక్తిని చంపే బండ నెత్తడమే. అది వారి పురోభివృద్ధిని నిరోధించి స్వగృహం నుండి వేరుపరుస్తుంది. ఇలాంటి విషయాలను ప్రథమ శ్రేణికి చెందిన జాతీయ వినాశకాలుగా నేను పరిగణిస్తాను అని విదేశీ ఆంగ్ల మాధ్యమాన్ని తీవ్రంగా నిరసించాడు. మాతృభాష జీవశక్తిని అందిస్తుందనీ, ఆత్మికశక్తి, మనో వికాసాలను విద్యార్థులకు కలిగించి తమంతట తాము ఉన్నత పౌరులుగా ఎదిగేలా చేసే విద్య మాతృభాషలోనే సాధ్యమని మహాత్ముడు స్పష్టంగా చెప్పారు. సామాజిక, సాంస్కృతిక సమాచార మార్పిడి, సామాజిక బంధాలు ఏర్పడటం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలు అమ్మభాషతో ముడిపడి ఉంటాయని అమ్మభాష ఆవశ్యకతను గాంధీజీ వివరించాడు.

విశ్వకవి రవీంద్రనాథ్‌టాగూర్ మహాత్ముడి అభిప్రాయాన్ని సమర్థిస్తూ "పరభాష ద్వారా విద్యా బోధన అంటే సోపానాలు లేని సౌధం వంటిదన్నారు." కొమర్రాజు లక్ష్మణరావు 'మాతృభాష తల్లి పాల వంటిది. పరభాష దాది పాలు వంటిదని' మహాత్ముడి మార్గాన్ని సమర్థించాడు. మహోన్నతమైన మన మాతృభాష జాతీయస్థాయిలో ఒకప్పుడు రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు నాల్గో స్థానానికి చేరడం శోచనీయం. జాతీయ స్థాయిలో హిందీ మాధ్యమంలో 6,62,31,904 మంది విద్యార్థులున్నారు. రెండో స్థానంలో బెంగాలీ విద్యార్థులు 1,04,62,343 మంది ఉన్నారు. మూడో స్థానంలో మరాఠీ విద్యార్థులు 79 లక్షల 18వేల 420 మంది ఉన్నారు. నాలుగో స్థానంలో తెలుగులో చదివే విద్యార్థులు 47,71,981 మంది ఉన్నారు. మధురమైన మన మాతృభాష మృతభాషల అంచున ఉందన్న యునెస్కో గణాంకాల ప్రకారం (2002) హెచ్చరిక మాతృభాషాభి మానులకు అశనిపాతం లాంటిది. ఏ భాషా వ్యవహర్తల సంఖ్య 30 శాతానికి తక్కువగా ఉంటుందో దాన్ని మృతభాషగా పరిగణిస్తారు. మన మాతృభాష ఆ స్థితికి చేరితే దానికి కారకులెవ్వరు? మాతృభాష ఉనికిని దెబ్బ తీసే అనాలోచిత నిర్ణయాలు చేసే ప్రభుత్వా లదా? తల్లిభాష ఉనికి దెబ్బ తింటున్నా ఉపేక్షాభావంతో ఉన్న మనందరిదీనా? ప్రపంచ తెలుగు మహాసభలు, మాతృభాషా దినోత్సవాలు జరిపినంత మాత్రాన మాతృభాషా పరిరక్షణ జరగదు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ నేపథ్యం:

యునెస్కో 199 ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీమ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించింది. 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. పాకిస్తాన్ 1947లో తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుత పాకిస్తాన్) గా విభజించారు. అత్యధిక సంఖ్యాకులు బెంగాలీ భాషను మాట్లాడేవారు. 1948లో అప్పటి పాకిస్తాన్ ప్రభుత్వం 'ఉర్దూను'జాతీయ భాషగా ప్రకటించింది. అందుకు తూర్పుపాకిస్తాన్ ప్రజలు వ్యతిరేకించారు. ఉర్దూతో పాటు బెంగాలీ భాష కూడ జాతీయభాషగా ఉండాలని తూర్పు పాకిస్తాన్‌కు చెందిన దీరేంద్రనాథ్‌దత్తా 1948 ఫిబ్రవరి 23న పాకిస్తాన్ రాజ్యాంగ సభలో లేవనెత్తారు. తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) ప్రజలు తమ భాష గుర్తింపు కోసం ఉద్యమాన్ని నిర్వహించారు. ఢాకా నగరంలో 1952 ఫిబ్రవరి 21వ తేదీన వేలాది మంది విశ్వవిద్యాలయ, కళాశాలల విద్యార్థులు, సాధారణ ప్రజలు ర్యాలీ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారిపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సలాం, బర్కాట్, రఫీక్, జబ్బర్, షఫిమూర్ అనే విద్యార్థులు మరణించారు. వందలాది మంది గాయ పడ్డారు. ఇది చరిత్రలో అరుదైన సంఘటన. అమ్మభాష కోసం జరిగిన ఆత్మ బలిదానాలివి. 1971లో బంగ్లాదేశ్ ఏర్పడిన తర్వాత బెంగాలీని రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టింది. యునెస్కో మానవ భాష సాంస్కృతిక హక్కులను పురస్కరించుకొని బంగ్లాదేశ్ ప్రజల విన్నపాన్ని అనుసరించి 1999 ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవంగా ప్రకటించింది. ఫిబ్రవరి 2000సంవత్సరం 21వతేదీ నుండి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాలు జరుపుకుంటున్నారు. ప్రభుత్వాలు, ప్రజలు చిత్తశుద్ధితో మాతృభాషను పరిరక్షిస్తే లక్ష్యం నెరవేరుతుంది. రాష్ట్రప్రభుత్వాలు మాతృభాషను పరిరక్షించేందుకు కొన్ని సూచనలను పాటించాలి.తమిళ, కన్నడ రాష్ట్రాల వారు మాతృభాషా మాధ్యమాల్లో చదువుకున్న పట్టభద్రులకు 5 నుంచి 20 శాతం వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వాల అధినేతలు తెలుగు మాధ్యమంలో పట్టభద్రులైన వారికి తమిళ, కన్నడ రాష్ట్రాల మాదిరిగా ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి. 1970 ప్రాంతాల్లో తెలుగు మాధ్యమంలో ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రవేశపెట్టినప్పుడు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాధ్యమంలో డిగ్రీ చదివిన వారికి ఉద్యోగాల్లో 5 శాతం ప్రాధాన్యత కల్పించాలని తీర్మానించి కొన్నాళ్లు అమలుపరచారు. తర్వాత న్యాయస్థానాలు అడ్డుకోవటంతో ఆగిపోయింది. తెలుగులో మాట్లాడిన విద్యార్థులను శిక్షించే ఆంగ్ల మాధ్యమ పాఠశాలల యాజమాన్యాల గుర్తింపు రద్దుచేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ఐచ్ఛికంగా ప్రవేశపెట్టాలి. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల సర్వీసు కమిషన్ అధికారులు గ్రూపు1, 2 పరీక్షల ఐచ్ఛిక పాఠ్యాంశంగా తెలుగు భాషా సాహిత్యాల పేపరును గతంలో మాదిరిగా ఏర్పాటు చేయాలి. గతంలో ఎందరో అభ్యర్థులు తెలుగు పేపరును ఎన్నిక చేసుకుని ఉన్నత ఉద్యోగాల్లో రాణించి గొప్పగా సేవచేసి మెప్పు పొందారు. ఐచ్ఛిక పాఠ్యాంశాన్ని ప్రస్తుత సర్వీసు కమిషన్ అధికార్లు రద్దు చేయడం శోచనీయం. తెలుగు భాషా సాహిత్యాల సామర్థ్యాన్ని పరీక్ష పేపరును కనీస అర్హత మార్కులు పొందే విధంగా నియంత్రించాలి.


ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహించే ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయాల ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షల్లో తెలుగు భాషా సాహిత్య పాఠ్యాంశాలు ప్రస్తుతం 5 మార్కులకున్నాయి. వీటిని 20 మార్కులకు పెంచాలి. కార్పొరేట్ కళాశాలల్లో నిర్బంధ సంస్కృత పాఠ్యాంశ బోధన తెలుగు భాష ఉనికిని దెబ్బతీస్తుంది. దేవనాగర లిపిలో రాయగలిగిన విద్యార్థులకు మాత్రమే సంస్కృత పాఠ్యాంశాన్ని ఇవ్వాలి. ఇతర విద్యార్థులు విధిగా తెలుగు పాఠ్యాంశాన్ని చదివేట్లు చేయాలి. ప్రాచీన హెూదా కేంద్రం ద్వారా తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధికి కృషి చేయాలి. పాలనా భాషగా ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు భాష అమలును రాష్ట్ర అధికార భాషా సంఘంవారు ప్రత్యేక శ్రద్ధతో జిల్లా అధికార భాషా సంఘాలు పాలనా భాష విధిగా అమలు జరిగేట్లు సభ్యులను నియమించి పర్య వేక్షించాలి. బోధనా భాషగా, పాలనా భాషగా తెలుగు అమలు జరిగితే మాతృభాష మృత భాష కాకుండా అమృత భాషగా విలసిల్లుతుంది. అంత ర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఆశయం నెరవేరుతుంది.


## మతత్వవాదుల చెర నుంచి శివాజీని విడిపించిన పన్సారే



మంచి చెడు రెండూ జంటపదాలు. మంచిని మెచ్చే వారు సాధారణంగా చెడును విస్మరిస్తుంటారు. కానీ అదును చూసుకుని చెడు బుసలు కొడ్తుంది. మనం గోవింద్ రనడే, కార్వే, అగర్కర్, సాహూ మహా రాజ్, మహాత్మా పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ ను తలుచుకుంటూ ఉంటాం. నాథూరాం గాడ్సే మహాత్మా గాంధీని హతమార్చినవిషయాన్ని అంతగా పట్టించుకోం. కానీ గాడ్సేకు గుడి కట్టే వారు బయలుదేరారు. ఛత్రపతి శివాజీ అంటే చాలా మంది ఆరాధిస్తారు. అయితే ఆయన చేసిన అనేక మంచి పనులకోసం కాకుండా ఆయనను హిందువుల సం రక్షకుడిగా భావించి అభిమానిస్తారు. శివాజీ సామాన్య ప్రజలకు చేసిన మేలును ప్రస్తావించేవారు జాతీయతావాదం, మతతత్వం పెచ్చరిల్లిపోయిన స్థితిలో ఎక్కడోగాని తారసపడడం లేదు. శివాజీ న్యాయం కోసం నిల బడ్డారు. మహిళల భద్రతకు పూచీ పడ్డారు. కులమతాలకు అతీతంగా సైన్యాన్ని పటిష్ఠం చేశారు. కమ్యూనిస్టు నాయకుడు, సంస్కరణాభిలాషి గోవింద్ పన్సారే (1933 నవంబర్ 25 -2015 ఫిబ్రవరి 20) శివాజీలో ఉన్న ఈ ప్రజానుకూల అంశాలను వెలికి తీసి "శివాజీ ఎవరు" అనే చిరు పుస్తకం రాశారు. మతోన్మాదులు దీన్ని సహించలేక పన్సారేను 2015లో హతమార్చారు. శివాజీని హిందూ మత సంరక్ష కుడిగా చూడడంతో పాటు ఆయనను ప్రధానంగా మరాఠా వీరుడిగానే చూడడం జాతీయవాదులకు ప్రధానమైంది. కానీ శివాజీ బతికున్న రోజుల్లోనే కర్నాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో కూడా మంచి అభిమానం సంపాదించారు. దీనితో మతావేశం పూనిన వారికి ప్రమేయంలేదు. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమ సమయంలో పి.కె.ఆత్రే లాంటివారు ఆయనను మహారాష్ట్ర నాయకుడిగానే పరిమిత దృష్టితో చూస్తే శివసేన ఆయనను హిందూ రాజుగా కీర్తించింది. ఇది శివాజీ అసలు స్వభావానికి విరుద్ధమైన పోకడ. ముస్లిం వ్యతిరేక ఎజెండాను ముందుకు తోయడం కోసం శివసేన శివాజీ పేరును బాగా వాడుకుంది. "జై భవానీ, జై శివాజీ" అన్న నినాదాలిస్తూ దళితుల మీద విరుచుకుపడిరది.శివాజీ మహారాష్ట్ర సామాజిక-రాజకీయ సంస్కృతిలో భాగం అయిపోయాడు. శివాజీ మీద ఉన్న అభిమానానికి సంవేదన జోడిరచి కొన్ని రాజకీయ పార్టీలు తమ సంకుచిత లక్ష్యం నెరవేర్చుకున్నాయి. ఈ ధోరణులనే గోవింద్ పన్సారే "శివాజీ ఎవరు" అన్న గ్రంథంలో నిలదీశారు. శివాజీని హిందుత్వ ప్రచారానికి వాడుకోవడాన్ని పన్సారే తీవ్రంగా వ్యతిరేకించారు. శివాజీ నిర్భీకతను, ధైర్య సాహసాలను, వివేకాన్ని విస్మరించి ఆయనను హిందుత్వ వాదిగా దిగజార్చే యత్నాలను ఎండ గట్టారు. పన్సారే గ్రంథం ప్రచారంలో ఉన్న ఈ కూటవాదాలన్నింటినీ పటాపంచలు చేసింది. అలాంటప్పుడు మూర్తీభవించిన మూర?త్వం రాజ్యమేలుతున్న స్థితిలో పన్సారేను హతమార్చడంలో ఆశ్చర్యం ఏముంటుంది. దుండగుల తుపాకీ తూటాలకు బలై గాయపడి పన్సారే 2015 ఫిబ్రవరి 20న ప్రాణాలు వదిలారు. అంతకు ముందు యు.పి.ఎ. హయాంలోనే 2013 ఆగస్టు 20న ప్రసిద్ధ వైద్యుడు, సామాజిక కార్యకర్త, హేతువాది, రచయిత నరేంద్ర అచ్యుత్ దభోల్కర్ ను హతమార్చారు. ధభోల్కర్‌ను చంపిన వారు కూడా "జై భవానీ జై శివాజీ" అని నినాదాలు చేయడం యాదృచ్ఛికం ఏమీ కాదు. దభోల్కర్ మహారాష్ట్ర అంధశ్రద్ధ నిర్మూలన్ సమితి ఏర్పాటు చేసి మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడారు. నిర్దిష్ట చారిత్రక దశలో శివాజీ మొగల్ సామ్రాజ్యాధినేతలతో తలపడి ఉండవచ్చు. కానీ ఆ యుద్ధాలు సామ్రాజ్య విస్తరణలో భాగమే తప్ప ముస్లింలకు వ్యతిరేకమైనవి కావు. మొగలుల పరిపాలన కొనసాగుతున్న దశలోనే అనేక మంది హిందూ రాజులు తమ ఏలుబడిని విస్తరించు కోవడానికి, ఇతర రాజుల భూభాగాలను కాజేయడానికి యుద్ధాలు చేశారన్న వాస్తవం చరిత్ర అంతో ఇంతో తెలిసిన వారికి అంతుపట్టని విషయ మేమీ కాదు. శివాజీ పరిపాలన ఆధునికమైంది. ఈ ఆధునికతను, మనం సంపాదించిన స్వాతంత్ర్యాన్ని, సామాజిక సమానత్వాన్ని సహించని వారే శివాజీని హిందుత్వ గాటకు కట్టేయడానికి చేస్తున్న ప్రయత్నాన్ని నిర్భయంగా ఎదిరించినందుకే పన్సారే తన ప్రాణమే వదులుకోవలసినంత త్యాగం చేయవలసి వచ్చింది. శివాజీ వ్యక్తిత్వాన్ని వివరించడానికి దీక్షతో, మొక్కవోని సంకల్పబలంతో, నిజాయితీతో కృషి చేయడం మతో న్మాదులు జీర్ణించుకోలేక పోయారు. గౌరీ లంకేశ్, ఎం.ఎం.కల్బుర్గి, సతీశ్‌శెట్టి లాంటివారు కూడా పురోగామి విశ్వాసాలు ప్రోది చేసినందుకే "జై భవానీ, జై శివాజీ" అని నినదించే వారి తూటాలకు బలయ్యారు.శివాజీ ఎవరు గ్రంథ రచయిత పన్సారే 1952లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. మహారాష్ట్ర సీపీఐ విభాగం కార్యదర్శిగా ఉన్నారు. కార్మికోద్యమంలో కీలక పాత్ర పోషించారు. న్యాయవాద వృత్తిలోనూ కార్మిక వర్గానికే అండగా నిలిచారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. పన్సారే మంచి వక్త, బహుగ్రంథకర్త. శివాజీ ఎవరు అన్న గ్రంథం ఆయన మరాఠీలో రాస్తే అది తరవాత హిందీ, ఇంగ్లీషు లాంటి భాషల్లోకి అనువాదమైంది. దాదాపు లక్షన్నర ప్రతులు అమ్ముడైంది. సవ్యంగా ఆలోచించాలనుకునే వారు శివాజీ ఎవరు పుస్తకాన్ని తప్పకుండా చదవాలి.పన్సారే సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో, గోవా విమోచనోద్యమంలో చురుకుగాపాల్గొన్నారు. 1962లో భారత్-చైనా యుద్ధం జరిగినప్పుడు ఆయన చైనా సమర్థకుడన్న ఆరోపణతో అరెస్టు చేశారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పన్సారే నడిపిన ఉద్యమాలు ఎంత లోతైనవిఅంటే ఆయన పుత్రకామేష్టి యజ్ఞాలను వ్యతిరేకించారు. పుత్రకామేష్టి యజ్ఞం లక్ష్యం సంతాన ప్రాప్తి కాదు. కొడుకు పుట్టడంకోసం. అంటే ఈ యజ్ఞ లక్ష్యమే ఆడపిల్లల జననానికి విరుద్ధం అన్న మాట. టోల్ గేట్ల వద్ద పన్ను వసూలుచేయడాన్ని, నాథూరాం గాడ్సేను మహాపురుషుడిగా చిత్రించడాన్ని సైతం ఆయన వ్యతిరేకించారు.హిందుత్వ వాదులు ప్రచారం చేస్తున్నట్టుగా శివాజీ సంకుచిత హిందుత్వవాది కాదు. మేలిముత్యం లాంటి జాతీయవాది. ఆయన కేవలం రాజు కాదు. రైతుల ప్రయోజనాలను పరిరక్షించిన పరిపాలకుడు. ఆయనను గో సంరక్షకుడి స్థాయికి, బ్రాహ్మణ పరిరక్షకుడిగా కుదించడం అన్యాయం. ఆయన జనాన్ని లూటీచేసిన పాలకుడు కాదు. ఎంత చిన్నదైనా ఒక సామ్రాజ్య వ్యవస్థాపకుడు. బ్రిటిష్‌వారు మన దేశ చరిత్ర రాసేటప్పుడు హిందూ, ముస్లిం అని యుగ విభజనచేశారని ఈసడిరచేవారు పాలితుల విషయంలో ఏమాత్రం వివక్షచూపని శివాజీని మాత్రం హిందూ రాజుగా కట్టిపడేయడం మతోన్మాద పూరిత దుర్మార్గం.

# శతక సాహిత్య వికాసం




శతక సాహిత్య నందనవనంలో వికసించి తెలుగు నేల నలుచెరుగులా భక్తియుత సుగంధాన్ని వ్యాపింప జేసిన కుసుమాలు నరసింహ, శ్రీకృష్ణ శతకాలు. వాటి పుట్టినిల్లు జగిత్యాల జిల్లాలోని ప్రాచీన పుణ్యక్షేత్రం ధర్మపురి పట్టణం. ధర్మపురికి చెందిన శేషప్ప కవి విరచిత నరసింహ శతకంలోని సీస పద్యాలు గతంలో తెలుగు నాట ప్రతి ఇంటా సుపరిచితమైన పద్యాలే.

సీ. తల్లి గర్భమునుండి ధనముదేడెవ్వడు
వెళ్ళిపోయెడినాడు వెంట రాదు
లక్షాధికారైన లవణమన్నమెగాని
మెరుగు బంగారంబు మింగబోడు
విత్తమార్జనజేసి విర్రవీగుటేగాని
కూడబెట్టిన సొమ్ము గుడువబోడు!

అంటూ సాగుతుంది ఈ పద్యం.

ఇక సమాజంలోని కులాలకు భగవంతుడి దృష్టిలో విలువేలేదని, ఆయన ముందు అన్ని కులాలు సమానమేనని, తెలియజేసిన పద్యం..

సీ. వ్యాసుడేకులమందు వాసిగా జన్మించె?
విదురుడేకులమందు వృద్ధిబొందె?
కర్ణుడేకులమందు ఘనముగా వర్ధిల్లె?
నా వశిష్టుండెందు నవతరించె?
నింపుగా వాల్మీకి యే కులంబున బుట్టె?
గుహుడనుపుణ్యుడే కులము వాడు ?
శ్రీ శుకుండెచ్చట జెలగి జన్మించెను?
శబరి యే కులమందు జన్మమొందె?
తే. నే కులంబున వీరందఱొచ్చినారు?
నీ కృపాపాత్రులకు జాతినీతులేల?
భూషణ వికాస! శ్రీ ధర్మపురనివాస
దుష్టసంహార నరసింహ దురితదూర

అదేవిధంగా కాకుత్సం నరసింహదాసు విరచిత శ్రీకృష్ణ శతకంలోని ఈ కింది పద్యాలు తెలుగు ప్రజలకు సుపరిచితమే.

కం. నీవే తల్లివి దండ్రివి, నీవే నాతోడు నీడ
నీవే సఖుడౌ నీవే గురుడవు దైవము,
నీవే నా పతియు గతియు నిజముగ కృష్ణా!

కం.దండమయా విశ్వంభర
దండమయా పుండరీకదళ నేత్ర
హరీ దండమయా కరుణానిధి
దండమయా నీకునెపుడు
దండము కృష్ణా

చరిత్రకారుల పరిశోధనల ప్రకారం శేషప్ప క్రీ.శ.1735-1825 కాలానికి చెందిన కవి. ఈ కవి పూర్వీకులు తెలంగాణకు చెందిన నిర్మల్ జిల్లాలోని మోటాపూర్‌కు చెందినవారు. శేషప్ప మాత్రం ధర్మపురికి చెందినవాడు. తొలుదొలుత శేషప్ప శ్రీ లక్ష్మీనరసింహాలయంలో సంవత్సరానికి మూడు రూపాయల వేతనంతో దీప రక్షకుడిగా నియమించబడినాడు. ఈయన రచించిన శతకాలు మూడు. అవి నరసింహ, నరహరి, నృసకేసరి శతకాలు. ఇవి మాత్రమే కాకుండా ఈ కవి రచించిన ధర్మపురి రామాయణ యక్షగానం ఎంతో ప్రఖ్యాతి గాంచిన రచన. ఇందులో 252 పాటలు, 34 రకాల రాగాలు, 110 ద్విపదలు, 290 తేటగీతులు, 27 సీస పద్యాలు, 67 కందపద్యాలు ఉన్నాయి. వచన రహిత యక్షగానంగా ఈ రచన గోచరిస్తుంది..

శేషప్ప వేతనం ఆయన కుటుంబ పోషణకు సరిపోయేది కాదు. అంతేకాదు ఆ వేతనం కూడా సరైన సమయంలో లభించక ఎంతో బాధపడేవాడాయన. ఆ బాధాతప్త హృదయంతో కువలయ శ్యామ! నీ కొలువు జేసిన నాకు జీతమెందుకు ముట్టజెప్పవైతి? అంటూ మొరబెట్టుకున్నా డు. ఇక, ఒకసారి గోదావరి వర దల్లో ఆయన ఇల్లు కొట్టుకొని పోయింది. దానితో గంగ ఒడ్డున ఇల్లు కట్టినట్టు అంటూ బాధపడ్డాడు. భక్తియుత ఆత్మసమర్పణా భావంతో సాగిన నరసింహ శతకం మానవాళికి హితోపదేశం చేస్తూ సన్మార్గాన్ని సూచిస్తుంది. అంతేకాదు నాటి సమాజంలోని అవకతవకల్ని ఎత్తిచూపుతూ సమాజంలోని వివిధ తప్పులకు బాధ్యులెవరో తెలియజేస్తుంది.

ఈ శతకం ఏ సంవత్సరంలో రచించారో తెలియనప్పటికీ తొలి ముద్రణ క్రీ.శ.1868లో అయినట్టు తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి తెలిపారు. మలి ముద్రణ 1909లో ఆర్.వెంకటేశ్వర్ అండ్ కంపెనీ నుంచి వెలువడింది. మరొక ముద్రణ వెస్ట్ వార్డ్ అండ్ కంపెనీ వారు 1932లో ముద్రించారు. ఆ తర్వాత ఆనాటి సాహిత్య అకాడమి, గొల్లపూడి వీరస్వామి అండ్ సన్స్, బాల సరస్వతి బుక్ డిపో, పావని సేవా సమితి, వసుంధరా పబ్లికేషన్స్ లాంటి అరవైకి పైగా సంస్థలు ఈ శతకాన్ని ముద్రించాయి. అంతేకాదు మహా సంస్కృత విద్వాంసులు చిట్టి గూడూరు వరదాచార్యులు, ఆచార్య రవ్వా శ్రీహరిలు ఈ శతకాన్ని సంస్కృతంలోకి అనువదించారు. ఇక ఎస్.లక్ష్మి నరసింహశాస్త్రి కన్నడంలోకి, కె.రంగారావు తాత్పర్యాలతో ఆంగ్లంలోకి అనువదించారు. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం శతక పద్యాలను కమనీయంగా పాడి క్యాసెట్లు విడుదల జేశారు. ఈ విధంగా వివిధ వ్యక్తుల, సంస్థల కృషితో ఈ శతకం బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది.

ధర్మపురి గోదావరి వరదల్లో కొట్టుకొని పోయినప్పుడు నరసింహదాసు గంగపాట రచించాడు. రోహిల్లాలు క్రీ.శ. 1858 లో ధర్మపురిని దోచుకొన్నప్పుడు రొహిల్లాల పాట రచించాడు. తెలుగు తిథుల ప్రకారం కాళయుక్తి నామ సంవత్సర కార్తీక బహుళ దశమి నాడు రోహిల్లాలు ధర్మపురిని దోచుకొన్నారు. ఈ పాటలో రోహిల్లాల దురాగతాల్ని వివరించారు.ఇక కాకుత్సం నరసింహదాసు రచించిన శ్రీకృష్ణ శతకం కూడా తెలుగునాట బహు ప్రఖ్యాతి గాంచింది.

నరసింహదాసు కూడా ధర్మపురి క్షేత్రానికి చెందినవాడే. శేషప్ప కవికి మనుమడు. ఈయన క్రీ.శ.1800-1860 కాలానికి చెందినవాడు. శేషప్ప కూతురు గం గమ్మ కొడుకు. ధర్మపురిలోని ఈయన వంశీకులింటిలో చరిత్రకారులకు కొన్ని రచనలు లభించాయి అందులో యావదాంధ్ర ప్రసిద్ధ శ్రీకృష్ణ శతకం, మైరావణ చరిత్రము, (యక్ష గానము), మిశ్రితపాట, గంగపాట, రోహిల్లాల పాటలు ముఖ్యమైనవి.ధర్మపురి మరొకసారి గోదావరి వరదల్లో కొట్టుకొని పోయినప్పుడు నరసింహదాసు గంగపాట రచించాడు. రోహిల్లాలు క్రీ.శ.1858లో ధర్మపురిని దోచుకొన్నప్పుడు రొహిల్లాల పాట రచించాడు. తెలుగు తిథుల ప్రకారం కాళయుక్తి నామ సంవత్సర కార్తీక బహుళ దశమి నాడు రోహిల్లాలు ధర్మపురిని దోచుకొన్నారు. ఈ పాటలో రోహిల్లాల దురాగతాలను వివరించారు. నాటి దేశ కాల పరిస్థితులకు దర్పణంగా నిలిచి, జరిగిన సంఘటనల ను చరిత్రకు అందించి, మానవాళికి సన్మార్గ నిర్దేశనం చేసిన ఈ రెండు శతకాలకు తెలంగాణ పుట్టినిల్లు కావడం తెలంగాణ ప్రజలందరు హర్షించదగిన విషయం.

# మాతృభాషా సౌందర్యం



సీ:సవురుపూ గుత్తుల చివరంట జుర్రిన
తేటి పిండులపాట తెనుగుబాస
అలమావి చివురుల కలమావి గున్నపై
కోయిల కూసెడి కూత తెలుగు
భారతీ మంజీర చారణాంచలగీతి
తేనియలొలికించు తెలుగుకూయి
హాయిగా గగనాన హెూయలూరించెడి
పారవతశ్రేణి తేరుతెనుగు
తేగీ!!. మించు పల్కుల పూదోట మంచతేరి
పయన మయ్యెడి మాతెల్గు పైన వెలయు
అమ్మకమ్మ పల్కుల పైదమ్మిలడుగ
దలచి కొలుతునా తెలుగుపై దలిని గూర్చి!

# పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం..!

ఆరు నుండి ఎనిమిది వారాల వయసుగల నారును పొలములో నాతవలెను. ఆగష్టు, సెప్టెంబరు మాసము బీడీ పొగాకు, సెప్టెంబరు, అక్టోబరు మాసములు నాటు పొగాకు నాట్లు వేయుటకు అనువైనవి. బీడీ పొగాకు మొక్కలకు 75ఐ75 సెం.మీ దూరము, నాటు పొగాకుకు 70ఐ70 సెం.మీ దూరము ఇవ్వవలెను.అరోగ్యవంతమైన నారు మొక్కలు పొగాకు పంట అధిక దిగుబడికి, నాణ్యతకు ప్రథమ సోపానము. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ గత 6 దశాబ్దాలుగా ఆరోగ్యవంతమైన నారు మడులను పెంచడానికి, నాణ్యత గల పొగాకును పండించడానికి కృషి చేస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులను కనుగొని, వ్యవసాయంలో ఖర్చుతగ్గించడానికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది.

ప్రధాన పొలంలో మొక్కల స్థానాన్ని నిలువుగా, అడ్డంగా నడిపి గుర్తిస్తారు. పరస్పరం ఖండించుకునే బిందువుల వద్ద నారు మొక్కలు జాగ్రత్తగా నాటుతారు. నాటి సమయంలో తగినంత తేమ ఉండేట్లు చూస్తే వారు మొక్కలు స్థిరపడతాయి. వానలు లేకపోతే నాటి స్థలాలకు నారు మొక్కలు నాటే ముందు కుండతో నీరు పోస్తారు.

**ఎరువుల యాజమాన్యం:**

ఒక హెక్టారు బీడీ పొగాకుకు 110 కిలోల నత్రజని, 70 కిలోల పాస్ఫరసు 50 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను, నాటు పొగాకుకు 40 కిలోల నత్రజని, 50 కిలోల పాస్ఫరము, 50 కిలోల భాస్వరాన్నిచ్చే రసాయనక ఎరువులు వాడాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి నాటడానికి ముందు, నాటిన 25-30 రోజుల లోపల వేసుకోవాలి. భాస్వరము, పొటాష్ ఎరువులను ఒక మోతాదులో వేయాలి. పొటాష్ ఎరువును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాలి. ఎరువులను మొక్కలను నాటుటకు ఒక వారము రోజులు ముందుగా మొక్కలు నాటు దాళ్ళలో, నాగటి చాళ్ళు తీసి వేయాలి.

సేద్యం మూడు పళ్ళ గొర్రుతో గాని, గుంటకతో గాని చేయవలెను. నేలలో వున్న తేమను బట్టి పైరు పెరుగుదలను బట్టి చేనులో వున్న కలుపును బట్టి ఎడసేద్యము చేసుకొనవలెను.మొగ్గ ప్రారంభమయ్యే దశలో బీడి పొగాకులో 14 నుండి 16 ఆకులు, నాటు పొగాకులో 16 నుండి 18 ఆకులు వుంచి కొమ్మ త్రుంచవలెన్. కొమ్మ తుంచిన నాలుగైదు రోజులలో పిలకలు వచ్చుట ఆరంభమగును. అందువలన ప్రతి ఐదు, ఆరు రోజులకు ఒకసారి చేతితోగాని లేక రసాయనిక మందులతో గాని పిలకలను తీసివేయవలెను. పెండిమిథాలిన్ 1.5% లేదా డెకెనాల్ 7% లేదా రాయల్డన్ 4% లేదా నీమ్ ఆయిల్ ఎమల్షన్ 35% వాడి పిలకలు రాకుండా నివారించుకోవచ్చును.

నత్రజని అమ్మోనియం ఫాస్పేట్ రూపములోను భాస్వరమును, సింగిల్ సూపర్ ఫాస్పేట్, డై అమ్మోనియం ఫాస్పేటు రూపములోను మరియు పొటాషియంను సల్ఫేటు ఆఫ్ పొటాష్ రూపములో వేయాలి. నికోటియానా టబాకమ్ వంగడాలను దేశీ రకాలు అంటారు. వాటికి పొడవైన మొక్కలు, పొడవైన, వెడల్పైన ఆకులు. సాధారణంగా పింక్ పువ్వులు ఉంటాయి.టబాకమ్లో ప్రత్యేక వంగడాలు సిగరెట్, బీడి, హుక్కా నమలటం, నశ్యం పొగాకుకు దొరుకుతాయి. పొగాకు కింద వున్న మొత్తం విస్తీర్ణంలో 25% ఎఫ్.సి.వి.కింద 31% బీడి, 26% నమిలేది, హుక్కా 7.5% నాటు, 10.5% చుట్ట, చెర్రూట్లు లంక, బ పొగాకులు సాగు చేయబడుతున్నాయి. పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

**సాగుచేసే వంగడాలు:**

ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా సిగరెట్ పొగాకు, నాటు పొగాకు, బర్లీ పొగాకు, బీడి పొగాకు సాగు చేస్తారు.

**సిగరెట్ రకాలు:**

ముఖ్యమైన సాగుచేసే వంగడాలు: ఎఫ్.సి.వి. పొగాకు, కేంద్రపోగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ) స్పెషల్, కనకప్రభ, ధనబాయి, డెలెస్ట్, వర్జీనియాగోల్డ్, వైట్ గోల్డ్, 16/103 నాటు పొగాకు రకాలు: తోక ఆకు యన్ -1, కర్ర విత్తనం యన్-2, నీటివిత్తనం, కందుకూరు పెద్ద, సురకత్తి, జవలన్, ఏనుగుదేవి, సంఘుమెడ విత్తనం, గొర్రెగొమ్ము, డి.జి. -3, యన్.జి-3, డి.ఆర్ 1. బర్లీ పొగాకు రకాలు: అతి సామాన్యంగా పెంచే వంగడాలు: 1. బర్జి-21, 2. కెపై-8 3. కెపై-16,4, హెచ్.డి.బి.ఆర్.జి. తలలు నరకటం, పిలకలు తీసివేయటం: (ట్రాపింగ్, డిసక్కరింగ్)

తల నరకడం (టాపింగ్) చర్యలో పుష్పగుచ్ఛం బయటకు వచ్చే ముందుగాని, వచ్చిన తరువాత గానీ కొనమొగ్గను తీసివేయడం జరుగుతుంది. తలనరికిన తర్వాత గ్రీవపు మొగ్గలు క్రియాశీలమై పిలక అనే ప్రకాండాలను ఉత్పత్తి చేస్తాయి. పిలకలు తీసివేయటాన్ని "డీ సక్కరింగ్" అంటారు. తల నరకటం పిలకలు తీసివేయటం. లక్ష్యం, మొక్క పోషకాలను పుష్పాలకు విత్తనాలకు పోకుండా ఆకులకు మళ్ళించటమే. ఫలితంగా ఆకు పరిమాణం పెరుగుతుంది. పొగాకు దిగుబడి, నాణ్యత పెరుగుతాయి.

మొదటి పువ్వు తెరుచుకున్నప్పుడు మామూలు టాపింగ్ క్రింద తక్కువ



టాపింగ్తో పోలిస్తే అదే సమయంలో చేస్తారు. కానీ అదే సమయంలో మరో 2 ఆకులు ఎక్కువ తీస్తారు. టాపింగ్ లేనిదానితో పోలిస్తే గరిష్ట క్యూరింగ్ చేసిన ఆకు దిగుబడి లభిస్తుంది. అయితే తేలిక నేలల్లో పెంచిన ఎఫ్.సి.వి.పొగాకును మాత్రమే టాపింగ్ చేస్తారు.

కానీ ఇదే పొగాకు భారీ నేలల్లో లేదా ఎరువు వేసిన నేలల్లో టాపింగ్ చేయరు. పిలకలు పట్టుకోవడానికి వీలుగా ఉండే పరిమాణం చేరుతుండగా సాధారణంగా 2,3 సార్లు పిలకలను చేతితో తీసిస్తారు. పిలకలు తొలగించిన వెంటనే ఆకు, కాండం కలిసి చోట ఒక చుక్క కొబ్బరి నూనె వేసి పిలకలను అదుపులో ఉండవచ్చు. ఈ నూనె గ్రీవపు మొగ్గల అభివృద్ధిని నిరోధిస్తుంది. అయితే ఆకులపై పడినచో ఆకు నాణ్యత దెబ్బతింటుంది. అందువలన సి.టి./ఆర్. ఐ వాళ్ళు 'సక్కరవుట్ 3.5% మొక్కకు 10 మిల్లీలీటర్లు చొప్పున పైనుండి 5-6 ఆకుల మొదళ్ళలో వేయుట ద్వారా లేక వేప నూనె ఎమల్షన్ రసాయనం వాడుట ద్వారా పిలకలను నిరోధించవచ్చును.

పంట బాగా పెరిగితే టాపింగ్ ఆలస్యంగా చేయడం మంచిది. ఉత్తరం వైపు తేలిక నేలల్లో సాగుచేసి పొగాకులో బడ్ టాపింగ్ 24 ఆకులు ఉంచి, తరువాత దక్షిణ వైపు తేలిక నేలలు, సాంప్రదాయ నల్లనేలల్లో లేత ఆకుపచ్చ రకాలను మొదటి పుష్పం విచ్చుకునే దశలో, నీటి ఆధారిత / వర్షాధార నాటు పొగాకులో 14-16. ఆకులు ఉంచి, లంక పొగాకులో 12-14 ఆకులు ఉంచి మిగిలినవి తీసేస్తారు. బర్జీ పొగాకులో గోదావరి జిల్లా, గుంటూరు, తెలంగాణాలో వరుసగా 21-24 ఆకుల స్థాయి వద్ద, 14-16 ఆకుల స్థాయివద్ద, 24-26 ఆకుల వద్ద చేస్తారు.

# వ్యవసాయ వ్యర్థాలతో ఎన్నో లాభాలు..!



వ్యవసాయ రంగంలో ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, ప్రత్తి, చెరకు, మరియు ఇతర వాణిజ్య పంటల నుండి పలు రకాలైన వ్యర్థాల ఉత్పత్తి జరుగుతుంది. ఈ వ్యర్థాలను వృధాగా వదిలివేయకుండా ప్రత్యామ్నాయాలుగా వినియోగిస్తే, వీటి నుండి పలు ప్రయోజనాలు పొందవచ్చు.

**సేంద్రియ ఎరువుగా...** వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ ఎరువు గా వినియోగిచడం మనకు తెసిన పద్దతే.. ఎప్పటికి నుండో చేస్తున్నదే. ఒక హెక్టార్ భూమిలో గల వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ ఎరువు గా తయారు చేస్తే సుమారు 3టన్నుల వరకు సహజ పోషకాలు నేలకు అందిచవచ్చు. వరి గడ్డిని పశువులు కొట్టంలో పరిచి పశువులు వ్యర్థాలను సేకరించి వ్యవసాయ భూములలో వేస్తే 2-3 కిలోల సహజ నత్రజని లభిస్తుంది. పశు వుల వ్యర్థాలను ఎరువుగా వినియోగిస్తే సేంద్రియ ఎరువుల వినియోగం పెరిగి రసాయన ఎరువుల వినియోగంను తగ్గించవచ్చు.

**పశువుల దాణాగా...** పంటల కోత తరువాత వ్యసాయ వ్యర్థలను సాధారణంగా పశువులకు మేతగా వేస్తారు. అయితే ఈ వ్యర్థాలను నేరుగా పశువుల దాణా గా వినియోగిస్తే తక్కువ పోషక విలువలు కలిగి ఉండడం వలన తక్కువగా జీర్ణమవుతాయి. అందుచేత ఈ వ్యర్థాలకు పోషక విలువలు జోపించుడానికి వీటికి యూరియా మరియు మోలాసిస్ వెయ్యాలి దీనితో పశువులు వీటిని సులువుగా జిర్ణం చేసుకోగలుగుతాయి. పప్పు జాతి పంటల వ్యర్థాలను పశువులు దాణాగా వేస్తే అధిక పోషకాలు పశువులకు చేరి పాలు, మాంసం ఉత్పత్తులు పెరుగుతాయి.

**శక్తివనరులుగా...** వ్యవసాయ వ్యర్థాల నుండి శక్తిని పొందడానికి ప్రస్తుత కాలంలో పర్యావరణ పరంగా ప్రాముఖ్యతను సంతరించుకుటుంది . ఈ వ్యర్థాలను శక్తి వనరులుగా ఉపయోగిచడం వలన తిరిగి పెట్రోలియమ్, బొగ్గు వంటి సహజ వనరులు భారం తగ్గిచబడుతుంది. అంతే కాకుండా వ్యవసాయ వ్యర్థాలను విలువ చేయడం సులభం. వీటి నుండి శక్తిని పొందడానికి తక్కువ ఖర్చు అవసరం అవుతుంది. వ్యర్థాల నుండి శక్తిని పొందడానికి మరియు ప్రకృతి పరంగా కూడా ప్రయోజనకారిగా ఉంటాయి.

**ఇంధన నూనెగా...** వ్యవసాయ వ్యర్థాలు ఉండే లీగ్నన్, సెల్లులోస్ ల నుండి మిధనల్, ఇధనాల్ వంటి జీవసంధ నూనెలను తయారు చేయవచ్చు. బయోమీదనేషన్ అను ప్రక్రియా ద్వారా వ్యవసాయ వ్యర్థాలను నశింపజేసీ , వాటి నుండి నాణ్యమైన బయోగ్యాస్ మరియు ఇంధన నూనె లభిస్తుంది. ఇధన నూనెతో పాటుగా ఈ వ్యర్థాల నుండి లభించే అవశేషాలను వ్యవసాయ భూములకు ఎరువుగా వాడవచ్చు.వ్యవసాయ వ్యర్థాలను పంట కాలం తరువాత అలాగే వదిలివెయ్యకుండా తిరిగి చాలా రకాలల్లో వినియోగించి వ్యవసాయ దిగుబడులను పెంచవచ్చు.పంట వ్యర్థాలను అదే నేలలో కలియ దున్నడం వలన తరువాత పంట కాలానికి సహజ సిద్ధంగా సేంద్రియ పదార్థం అదించబడుతుంది. వ్యర్థాలను నేలపై సహజంగా వాడడం వలన నేలలోని తేమను పరిరక్షిస్తుంది.వ్యర్థాలు కుళ్ళి నేలలో చేరి నేల స్వభావన్నీ మార్చి పోషకాలు, ఎంజైముల స్థాయిని స్థిరపరుస్తాయి. నేలలోని సహజ నత్రజని అనుకూల పరిస్థితులు ఏర్పరుస్తాయి.పంటను ఆశించే చీడపీడలు, గ్రుడ్లును కప్పి ఉంచితే తరువాత పంట కాలంలో వాటి ఉధృతి ని తగ్గిస్తాయి. వ్యవసాయ వ్యర్థాలను వృధా పోనివ్వకుండా సమర్థంగా వినియోగిస్తే వ్యవసాయ దిగుబడులను పెంచుకోవడమే కాకుండా, సామాజికంగా, పర్యావరణ పరంగా వాటి నుండి మంచి దిగుబడి పొందవచ్చు.

# దూడల పోషణలో మెళుకువలు..!



మేలైన యాజమాన్యంవల్ల దూడలు త్వరగా ఎదిగి, 2 1/2 సంవత్సరాలకు ఎదకు రావాలి. 3 1/2 సంవత్సరాల వయస్సులోనే మొదటి ఈత ఈని, పాలివ్వాలి. అప్పుడే రైతు ఒక పశువు జీవితకాలంలో ఎక్కువ పాలను పొంది అధిక లాభాలు ఆర్జించే అవకాశ%శీ% ఉంటుంది. నేటి దూడలే రేపటి పాడిపశువులు కనుక దూడల పోషణ, ఆరోగ్య పరిరక్షణ, ప్రత్యుత్పత్తి వంటి విషయాల్లో తగు జాగ్ర త్తలు పాటిస్తే పాడిపరిశ్రమ ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చు.

పుట్టిన దూడల గురించి జాగ్రత్తలు: ఆవుదూడల కంటే 3 నెలల వయ స్సున్న గేదె దూడల్లో ఎక్కువ మర ణాలు సంభవిస్తాయి. కావున 3 నెలల వరకు ఆరోగ్య పరిరక్షణముఖ్యం. పుట్టిన వెంటనే దూడపై ఉన్న శ్లేష్మ (జిగట)ను పరిశుభ్రమైన 4-5 నెలలు గోనె సంచితో తుడవాలి. ముక్కు లోని జిగట పిండివేయాలి.పుట్టిన అరగంట నుంచి గంట లోగా దూడ నిలబడుతుంది.

దూడ బొడ్డును 11000 పొటా షియం పర్మాంగనేటు ద్రావణంతో బాగా కడిగి శుభ్రం చేయాలి. బొడ్డును రెండున్నర అంగుళాల దారంతో కట్టి, మిగతా భాగం కత్తిరించి, టింక్చర్ ఆయోడిన్ పూయాలి. అలా చేయడంవల్ల బొడ్డు రంధ్రం మూసుకుపోయి, బొడ్డు వాచి, చీముపట్టడం, శ్వాసకోశ జబ్బులు, కీళ్ళవాపులు మొదలైన రోగాల నుంచి దూడలను కాపాడవచ్చు.

దూడ కట్టే ప్రదేశం పొడిగా, మురికి లేకుండా బాగా గాలివెలుతురు ప్రసరించేలా ఉండాలి. మండు వేసవిలో దూడలపై గోనెసంచులు కప్పి నీటితో తడపాలి. గేద దూడలు పుట్టినప్పుడు 30-40 కిలోల బరువుంటాయి. పుట్టిన గంటలోపే దూడ బరువులో పదో వంతు అనగా సుమారు రోజుకు మూడు లీటర్ల జున్ను పాలు తాగించాలి.

జున్ను పాలలో వ్యాధినిరోధక శక్తి నిచ్చే విటమిన్ 'ఎ' మాంసకృ తులు ఉండటంవల్ల దూడకు 24 గంటల్లో తాగినన్ని జున్ను పాలివ్వాలి. మూడు రోజులు జున్ను పాలు తాగించి, ఆ తర్వాత తల్లి నుంచి వేరుచేసి మామూలు పాలు తీసి పాత్రల్లో పోసి తాగించవచ్చు.

జున్ను పాలు లభించని ఎడల పావులీటరు వేడినీళ్లలో ఒక గుడ్డు కలిపి, అర స్పూన్ ఆముదం నూనె, 10,000 యూనిట్ల విట మిన్ ఏ, అరలీటరు వేడిపాలు, 50-60 మి.గ్రా. అరోమైసిన్రోజుకు మూడుసార్లు తాగించాలి.మోతాదుని మించి పాలు తాగిస్తే అజీర్తివల్ల దూడ పారుకుంటుంది.పాలలో కాల్షియం తప్ప దూడ పెరుగుదలకు దోహదపడే ఇనుము, మైలతుత్తం (కాపర్), జింక్, మాంగనీసు లాంటి ఖనిజ లవణాలుండవు. కనుక ఖనిజలవ ణాలు గల ఇటుకలను దూడలు న్నచోట వేలాడకట్టాలి.నెలలోపు దూడలను బయటకు వదిలినపుడు నోటికి బుట్టలు కట్ట డంవల్ల మట్టి తినటం అరికట్టవచ్చు.

పోషణ: సాధారణంగా పోషణ సరిగా ఉంటే గేదె దూడలు రోజుకు 400-500 గ్రా. చొప్పున పెరిగి, ప్రత్యుత్పత్తి వ్యవస్థ త్వరగా వృద్ధిచెంది, 25-35 నెలల వయస్సులో 450-500 కిలోల బరువు పెరిగి ఎద కడతాయి. పోషక పదార్థాల లోపాలున్నప్పుడు, గిడసబారి కుర మేతలు చగా ఉండటం, పొట్టకింద నీరు చేరటం, వెంట్రుకలు అస్తవ్యస్తంగా మారటం, వెంట్రుకలు రాలటం, మేత బారిన ప తొట్లు, నీటి తొట్లు, నేలను నాకటం, ఒకదాన్నొకటి నాకటం లాంటి లక్షణాలకు లోనై వ్యాధులకు లోనవు తాయి.

ఆరోగ్య పరిరక్షణ: దూడలు వ్యాధి మేత బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పొడిగా, శు భ్రంగా, గాలి, వెలు వల తురు బాగా ఉండాలి.

మేత తొట్లు, నీటితొట్లు, సున్నంతో బాగా వారాని కోసారి కడిగి శుభ్రమైన నీరు ఇవ్వాలి. పేడ ఎప్పటికప్పుడు తీసివేయడం వల్ల ఈగలు, ఇతర క్రిములు దూ పాలు వృద్ధి చెందవు. వ్యాధిని వ్యాపింపచేసే ఈగలు, పిడుదులు, చీమలు, నల్లులు క్రిమిసంహారక మందులు వాడి నివారించాలి. దూడ పుట్టిన 5-6 రోజుల్లో అపరిశుభ్రత పరిసరాల వల్ల, పాలు పరిశుభ్రంగా లేనిచో దూడలలో తెల్లపారుడు వ్యాధి వల్ల మరణిస్తాయి. వెంటనే గుర్తించి మాత్రలు/ బిళ్లలు వెయ్యాలి.దూడ పుట్టిన తరువాత ప్రతినెలకొకసారి నట్టల మందులు వాడి ఏలికపాములు, బద్దెపురుగుల, పొట్ట జలగల బారి నుండి దూడలను రక్షించాలి.

పాడికి ఆధారం పచ్చి మేత. పచ్చి మేత మేపిన పశువులు ఆరోగ్యం గా ఉంటాయి. పశు గ్రాసాలను పుష్కలంగా మేపడం వల్ల 25% పాల దిగుబడి పెరుగుతుంది.పశుగ్రాసాలలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు అధికంగా లభ్యమవుతాయి. కాబట్టి పశు గ్రాసాల వాడకం వల్ల ఖరీదైన సమీకృత దాణాపై ఖర్చు తగ్గి పాడి పరిశ్రమ లాభదాయక మవుతుంది. పశుగ్రాసాల సాగును ఆహార ధాన్యాలకు, వాణిజ్య పంటలకు అంతరాయం కలుగకుండా చేపట్టవచ్చు.

పశుగ్రాసాల సాగుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించలేనివారు, కూరగాయలు సాగు చేయువారు, తోటలున్నవారు, బీడుభూములున్న వారుకూడా సాగు చేయడానికి అనువైన పశు గ్రాసాలు అందుబాటులో ఉన్నాయి. పశుగ్రాసాలను వాణిజ్యపరంగా పెద్ద ఎత్తున సాగు చేసి , అమ్మి ఆదాయం పొందే అవకాశాలున్నాయి. పశుగ్రాసాల వాడకం వల్ల పశువుల్లో పునరుత్పత్తి ప్రక్రియ ఉంటుంది. ప్రత్యేకంగా పశుగ్రాసాలకు భూమి కేటాయించలేని వారు ఇతర పంటల సాళ్ళ మధ్య మిశ్రమ పంటగాను, పండ్ల తోటల సాళ్ళ మధ్య పశు గ్రాసం పండించడం అలవాటు చేసుకోవాలి. వాతావరణం, నీటి వనరులను బట్టి వ్యవసాయంతో పాటు పచ్చిమేతలు సాగు చేసుకోవడం మంచిది. ఈ విధంగా చేయడం వల్ల పశుగ్రాసాల కొరత తగ్గించవచ్చు.పశు గ్రాస రకాలు : పశుగ్రాసాలు పంట కాలం బట్టి ఏకవార్షికలు, బాహు వార్షికలు విభజించవచ్చు. ఒక సంవత్సరం కాలంలో పంట పూర్తి అయి ఒకటి అంతకు మించిన కోతలలో పశుగ్రాస దిగుబడినిచ్చే రకాలను ఏకవార్షికలు అంటారు. బాహు వార్షికలు అనగా ఒకసారి నాటితే 4-5 సంవత్సరాల పాటు పలు కోతలలో దిగుబడి ఇచ్చే రకాలు.

పశుగ్రాసాల ఎంపిక : ఒకటి లేదా రెండు పాడి పశువులు గల సన్న మరియు చిన్నకారు రైతులు తమ పొలం మరియు ఇంటి చుట్టూ సుబాబుల్ లేదా అవిస లాంటి పశుగ్రాసపు చెట్టు వేస్తే సంవత్సరం పొడవునా రోజుకు 10-12 కిలోల పచ్చి మేత లభిస్తుంది. అర ఎకరం భూమిలో నీటి ఆధారంగా పండించే పశుగ్రాసాలతో రెండు పాడి పశువులను లాభసాటిగా పోషించవచ్చు.పశుగ్రాస ఎంపికలో నీటి వసతి ముఖ్య పాత్ర వహిస్తుంది. నీటి పారుదల సక్రమంగా ఉండి భూమిని కేవలం పశుగ్రాసాల సాగుకి కేటాయించినచో బహువార్షికలు వేసుకోవాలి. పశువులకు పచ్చి మేత వేసేటప్పుడు గడ్డి జాతి పశుగ్రాసం సాగు చేసే వారు. పచ్చి మేతకు సద్వినియోగం: పాడి పశువులకు రోజుకు 30-40 కిలోల పచ్చి మేత అవసరం ఉంటుంది. పచ్చి మేత పుష్కలంగా అందిస్తే 5 లీటర్ల పాల దిగుబడి ఎలాంటి దాణా అవసరం లేకుండా పొందవచ్చు. పశు గ్రాసాన్ని ముక్కలుగా కత్తిరించి మేపాలి. దీని వల్ల పశువులకు 10-15 % ఎక్కువ గ్రాసాన్ని సంగ్రహిస్తాయి.దీని వల్ల 70% మేరకు మాత్రమే తిని కండలను తొక్కి మల, ముత్రాలతో పాడు చేస్తాయి. చిన్న చిన్న ముక్కలుగా కాండాలను కత్తిరించి మేపితే 90% మేత సద్వినియోగం అవుతుంది. అనేక రకాల పశు గ్రాసాలను కలిపి వృధా కాకుండా ఒకేసారి వినియోగపడే నట్లు చేయవచ్చు. ముక్కలుగా కత్తిరించిన గ్రాసాన్ని బస్తాలో నింపి సులభంగా తక్కువ స్థలంలో నిల్వ చేయవచ్చు. రవాణా చేయడం కూడా సులభంగా ఉంటుంది. ముక్కలు చేసిన పశుగ్రాసాలలో విటమిన్లు, ఖనిజ లవణాలు, మోలాసిస్ వంటివి తేలికగా కలపవచ్చు. రుచి కూడా పెరుగుతుంది. కాబట్టి ఎక్కువ పశువులున్నా రైతులు చాప్ కట్టర్ యంత్రంతో పచ్చి మేతను కత్తిరించాలి.

# అక్కడ మనుషులు శిలలుగా మారిపోతారు...



భారతదేశంలో ఎన్నో దేవాలయాలు ఉన్నాయి. అనేక సంస్కృతులు, విశిష్టతలు వాటికి ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రత్యేక కథనాలు కూడా చెప్పుకుంటుంటారు. ఇలాంటి ఒక ప్రత్యేక ఆలయం రాజస్థాన్‌లో బర్మార్ జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాత్మ అనే ఊరిలో ఉంది. ఇక్కడో ఆలయాల సమూహం ఉంది. 'కిరాడు' ఆలయాలుగా ప్రసిద్ధి చెందాయి. వీటికే 'కిరాతకూప' అన్న భయంకరమైన పేరు కూడా ఉంది. సాయం సంధ్య వేళల్లో ఆ పరిసరాల్లో తిరగడానికే భయపడిపోతారు ప్రజలు. సాయంత్రం అయితే ఆ ప్రదేశం అంతా నిర్మానుష్యంగా మారిపోతుంది. అక్కడ ఉన్న ఐదు ఆలయాలలో ఒకటి వైష్ణవాలయం, మరో నాలుగు శైవ క్షేత్రాలు నాలుగు గుళ్లలో సోమేశ్వరాలయం ప్రధానమైనది. ఈ ఆలయాలు అపురూప శిల్ప సౌందర్యంతో కనువిందు చేస్తాయి. అందుకే కిరాడు రాజస్థాన్ ఖజరహోగా పేరుగాంచింది. క్రీస్తుశకం పదకొండో శతాబ్దంలో చాళుక్య రాజులు వీటిని నిర్మించారని చెబుతారు. దాదాపు వందేళ్ల వరకు వీటి వైభవం కొనసాగింది. అలాంటి 'కిరాడు' పేరు చెబితే అక్కడి జనాలు హడలిపోతారు. అక్కడి వచ్చే పర్యటకుల వలన స్థానికులకు ఉపాధి బాగానే ఉంటుంది. కొంత మంది గైడ్‌లుగా వ్యవహరిస్తారు.

కొంత మంది టీలు, భోజనాలు అమ్ముకుని బ్రతుకుతారు. అయితే అసుర సంధ్య వేళ కాగానే ఎవరూ తోడు రమ్మన్నా రారు. పైగా హెచ్చరిస్తారు కూడా. రాత్రి గడిచే కొద్దీ వాతావరణం మారిపోతుంటుంది. కిరాడు ఆలయం ప్రాంతమంతా కిరాతకంగా కనిపిస్తుంది. ఆలయ ప్రాంగణంలో వింత వింత శబ్దాలు మొదలవుతాయి. ఏడుపులు, పెడబొబ్బలు వినిపిస్తాయి.

అయినా మొండిగా రాత్రంతా అక్కడే ఉంటే. తెల్లారే సరికల్లా వారు శిలగా మారిపోతారు. ఇది నిజమో అబద్ధమో తెలియదు. ఎందుకంటే అక్కడ రాత్రి ఎవరూ ఉండరు. ఉన్నవారు తెల్లవారాక ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. మొండిగా రేయంతా అక్కడుండే వారు రాయిగా మారిపోతారని మాత్రం గట్టి నమ్మకం. కొంత మంది పరిశోధకులు వీరి మాటను పట్టించుకోకుండా రాత్రి ఆలయంలో ఉండటానికి ప్రయత్నించారు. అర్ధరాత్రి దాటాక అక్కడ వచ్చే శబ్దాలు విని బెంబేలెత్తిపోయారు. వెంటనే పలాయనం చిత్తగించారు.

ఆలయంలో మనుషులు శిలలుగా మారడం వెనుక స్థానికంగా ఒక కథ ప్రచారంలో ఉంది. సుమారు ఎనిమిది వందల సంవత్సరాల కిందట ఒక ఆధ్యాత్మిక గురువు తన శిష్యులతో కలిసి దేశ సంచారంలో భాగంగా హాత్మ గ్రామానికి వచ్చాడు. అక్కడి కిరాడు ఆలయంలో వాళ్లు కొన్నాళ్లు ఉన్నారు. గురువు శిష్య బృందాన్ని అక్కడే ఉండమని చెప్పి తీర్థ సందర్శనకు వెళ్లాడు. ఆ గురువు మళ్లీ కిరాడు ఆలయాలకు వచ్చే సరికి శిష్యులంతా అనారోగ్యంతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ కనిపించారు.

మాకు అనారోగ్యం కలిగినా గ్రామస్తులు ఎవరూ పట్టించుకోలేదని గురువుకు ఫిర్యాదు చేశారు శిష్యులు. సాటి మనిషి ప్రాణం మీదకు వస్తే పట్టించుకోకుండా పాశానంలా వ్యవహరిస్తారా అంటూ హాత్మ వాసులపై ఆ గురువు మండిపడ్డాడు. రాత్రి దాటాక ఈ ఆలయంలోకి ఎవరు ప్రవేశించినా వారు పాశానులైపోతారని శపించాడు.

గ్రామస్తుల్లో ఒక మహిళ మాత్రం ఆ శిష్యులకు కొంత సేవ చేసిందట. ఆమెకు మాత్రం శాపం నుంచి విముక్తి ప్రకటించాడు గురువు. వెనక్కి తిరిగి చూడకుండా ఆలయ గ్రామం వదిలి వెళ్లిపోవాలని ఆజ్ఞాపించాడు. ఆ మాటతో గుడిలో నుంచి బయల్దేరిన ఆ మహిళ కొంత దూరం వెళ్లాక అత్యుత్సాహంతో వెనక్కి తిరిగి చూసిందట, అంతే అక్కడే శిలగా మారిపోయిందట. ఇప్పటికీ ఆమె విగ్రహం హాత్మ గ్రామశివారులో కనిపిస్తుంది.

## ఎంతకీ పెళ్లి కావడంలేదా?
# అక్కడికెళ్తే ఖాయం...



మహావిష్ణువు యొక్క 108 దివ్యదేశాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నిత్య కళ్యాణ పెరుమాళ్ దేవాలయం తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం జిల్లాలో తిరువిడంద్తై ప్రాంతంలో ఉంది. ఇందులో మహా విష్ణువు నిత్య కళ్యాణ పెరుమాల్‌గా, లక్ష్మీదేవి కోమలవల్లిగా పూజలందుకుంటున్నారు. ఈ దేవాలయాన్ని ఎక్కువగా పెళ్లి కోసం ఎదురుచూస్తున్న యువతీయువకులు సందర్శిస్తుంటారు. ఈ దేవాలయానికి 1000 ఏళ్ల చరిత్ర ఉంది. ఇక్కడ కళ్యాణ పూజ చేసిన అనతికాలంలోనే తప్పకుండా వివాహం నిశ్చయమవుతుందని ప్రగాఢ విశ్వాసం ఉంది. స్థల పురాణం ప్రకారం.. త్రేతా యుగంలో మేఘనాథుడి కుమారుడు బాలి తన రాజ్యాన్ని న్యాయంగా పాలిస్తూ ఉన్నప్పుడు, మాలి, మాల్యవన్, సుమాలి అనే రాక్షసులు దేవతలపై యుద్ధం చేయడంలో సహాయం కోరి అతని వద్దకు రాగా, సహాయాన్ని నిరాకరిస్తాడు. దీంతో రాక్షసులు ఓడిపోతారు. మళ్లీ యుద్ధం చేయడం కోసం రాక్షసులు బాలిని సహాయం అడగగా ఈసారి సహాయం చేయడానికి ఒప్పుకుని యుద్ధంలో రాక్షసులను గెలిపిస్తాడు, కానీ బ్రహ్మహత్యా దోషాన్ని మూటగట్టుకుంటాడు. ఆ దోష నివారణకై బాలి ఇక్కడికి వచ్చి తపస్సు చేయగా, మహా విష్ణువు మెచ్చి వరాహ రూపంలో దర్శనమిస్తాడు. మహర్షి కుని, తన కుమార్తెతో సహా స్వర్గానికి చేరుకోవాలనే కోరికతో నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ కునికి మాత్రమే స్వర్గలోక ప్రవేశం లభిస్తుంది, ఆమె కుమార్తె వెళ్లలేకపోతుంది. నారద మహర్షి ఆ యువతి దగ్గరికి వచ్చి నీకు ఇంకా పెళ్లి కానందున ఇలా జరిగిందని చెప్పగా, తనను వివాహమాడమని వేరే మునులను కోరుతుంది. ఒక కలవ మహర్షిని పెళ్లాడి, 360 మంది ఆడపిల్లలకు జన్మనిస్తుంది. తన కుమార్తెలను వివాహమాడమని ప్రార్థిస్తూ కలవ మహర్షి నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ నారాయణుడు ప్రత్యక్షం కాడు. ఒకరోజు దివ్యదేశ యాత్ర చేస్తున్నాని చెప్పి వారి వద్దకు ఒక యువకుడు వస్తాడు. అతను నారాయణుడంత అందంగా కనిపించడంతో ముగ్ధుడైన కలవ మహర్షి తన కుమార్తెలను పెళ్లి చేసుకోమని కోరతాడు. ఆ యువకుడు అంగీకరించి రోజుకు ఒకరిని చొప్పున 360 రోజుల పాటు 360 మందిని పెళ్లి చేసుకుంటాడు. చివరి రోజున, తాను మరెవరో కాదు వరాహ రూపంలో ఉన్న నారాయణుడని నిజం చెప్పి, 360 మంది భార్యలను కలిపి ఒక స్త్రీమూర్తిగా చేసి తన ఎడమ తొడపై కూర్చోబెట్టుకుంటాడు. ఏడాదిలో అన్నిరోజులు వివాహం జరిగినందున ఈయనకు నిత్య కళ్యాణ పెరుమాళ్ అనే పేరు వచ్చింది. పెళ్లి విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులు ఇక్కడ కొలువై ఉన్న కోమలవల్లి అమ్మవారిని దర్శించుకుని, ప్రార్థిస్తే వెంటనే వివాహం నిశ్చయమవుతుందనే నమ్మకం ఇక్కడి ప్రజలలో ఎక్కువగా ఉండటంతో ఎప్పుడూ ఈ దేవాలయం యువతులతో కళకళలాడుతుంటుంది. ఈ దేవాలయం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. చెన్నై నుండి ఈసిఆర్, మహాబలిపురం వెళ్లే బస్సులన్నీ తిరువిడంద్తై మీదుగా వెళ్తాయి.




# ఆంధ్రాలో మరో ఊటి.. ఎక్కడ?

ప్రకృతి అందాల మధ్య అందమైన జలపాతం తలకోన. శేషాచలం అటవీ ప్రాంతంలో వున్న ఈ జలపాతం సంవత్సరం తరబడి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తూనే ఉంటుంది. ఎత్తైన కొండల నుంచి ఎగసిపడుతున్న ఈ జలపాతం అందాలు ప్రకృతికాంతకు మరింత సొబగులు అద్దుతున్నాయి. ఓ వైపు ఆకాశం అంచున వున్న కొండలను తాకుతున్న మేఘాలు, మరోవైపు చిరు జల్లల మధ్య జలపాతాన్ని సందర్శించడం ఓ అద్భుతమైన అనుభవం.దచిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో వున్న తలకోన జలపాతం ప్రత్యేకత మరే జలపాతానికి లేదు. బాకారాపేట నుంచి 25 కిలోమీటర్లు లోపలికి వెళితే మనకు దట్టమైన అడవుల మధ్య కనిపిస్తుంది తలకోన జలపాతం. జలపాతం కంటే ముందు మనకు దర్శనమిస్తాడు సిద్దేశ్వర స్వామి. పురాతన ఈదేవాలయంలో స్వామి వారిని దర్శించి మనం జలపాతం వద్దకు వెళ్ళచ్చు. జలపాతం సమీపం లోని అర కిలోమీటర్ వరకు రహదారి వున్నప్పటికి నడిచే వెళితే వచ్చే అనుభూతి మరింత ప్రత్యేకం.

ఎత్తైనా కొండల మధ్య నడుస్తు వెళుతుంటే మేఘాలు మనకు తాకినట్లు కనిపిస్తాయి. అక్కడక్కడ చిన్న చిన్న వాగులు దాటుతు వెళ్ళడం మరింత ప్రత్యేకం. జలపాతానికి దగ్గరలోను మనకు లోయ పక్కన మార్గం కనిపిస్తుంది. నడిచి వెళ్ళాల్సిన దారి. ఇక్కడ నుంచి మనం జలపాతం వద్దకు వెళుతుంటే మనకు లోయలోంచి హెూరున నీరు ప్రవహిస్తున్నశబ్ధం చెవులకు ఇంపుగా వుంటుంది. అటు వెళుతున్నప్పుడు అందమైన చెట్లతో పాటు మనలను ఇబ్బంది పెట్టే కోతులు కూడా వుంటాయి. అంతేకాకుండా వందల అడుగుల ఎత్తైన చెట్లు కనిపిస్తాయి. వీటన్నింటి మధ్య మనం జలపాతం వద్దకు చేరితే అద్భుతమైన అందాలు కనువిందు చేస్తాయి. జలపాతం మొదటి ప్రాంతం దాటి రెండవ ప్రాంతం వద్దకు వెళ్ళడం కొంచెము ప్రమాదకరంగా వున్నప్పటికి అక్కడికివెళితే మరింత అనుభూతిని ఇస్తుంది. జలపాతం వంద అడుగుల ప్రవాహం అక్కడ వుంటుంది. ఇక్కడ జలపాతం దూకుడు ఎక్కువగా వుంటుంది. అయినప్పటికి సాహస వంతులైన యువకులు మాత్రం అక్కడి చేరు జలపాతం దూకుడు కంటే తామే బలమైన వారమంటుం టారు. తలకోనలో తెలుగు, తమిళ చిత్రాల షూటింగ్స్ జరుగుతుంటాయి.అప్పట్లో ప్రముఖ తమిళ డైరక్టర్లు తమ సినిమాలను ఈనెల కోనలో చేసారు. ప్రస్తుతం తమిళ చిత్రాల షూటింగ్స్ ఇక్కడ రెగ్యులర్‌గా జరుగుతుంటాయి. తలకోన అందాలను చూడటానికి ప్రతిరోజు వందల సంఖ్యలో వస్తుంటారు. అయితే శని,అది,సోమ వారాలలో అయితే ఇది వేలకు చేరుకుంటుంది.

# ప్రపంచంలో ఇంత అందమైన నది మరొకటి లేదు..



దక్షిణ అమెరికా ఖండంలోని కొలంబియా దేశంలో ఉన్న ఈ నదిని ఖనిజాల గని అని పిలుస్తారు. ఈ నది రంగును చూసి పర్యాటకులు మంత్రముగ్ధులు అవుతుంటారు. ఆ ప్రాంతంలో మకరేనియా క్లేవిగెరా అనే నీటి మొక్కలు ఎక్కువగా పెరుగుతాయి. వీటి వల్లే ఆ నది రంగు అలా ఉంటుందని స్థానికంగా ఉండే టూరిస్ట్ గైడ్ ఒకరు అంటున్నారు. వివిధ రంగుల్లో పర్యాటకులకు కనువిందు చేస్తున్న ఈ నది పేరు 'కనో క్రిస్టాలీస్'. 'రెయిన్‌బో రివర్' అని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతానికి లక్షల ఏళ్ల చరిత్ర ఉంది. దీనినే 'షీల్డ్ ఆఫ్ గయానా'గా అభివర్ణిస్తారు.

ఈ నది రంగు గురించి అనేక వాదనలు ఉన్నాయి. రాళ్లలో ఖనిజాలు ఉండడం వల్ల ఆ రంగు వచ్చిందని కొందరు అంటారు. అంతేకాకుండా ఖనిజాలతో పాటు రాళ్లు కూడా ఎక్కువగా ఉండడం వల్ల ఇక్కడ మొక్కలు ఎక్కువ ఎత్తు పెరగలేవని చెబుతున్నారు. ఈ మొక్కలు ఏడాదికి కేవలం ఒక సెంటీమీటర్ మాత్రమే పెరుగుతాయి. భూమిలోని ఖనిజాలకు అనుగుణంగా ఈ పూల రంగు ఉంటుంది. అమెజాన్ అడవి, ఆండియన్ పర్వత శ్రేణులు, ఒరినోకియా మైదాన ప్రాంతం ఇక్కడే కలిసి ఉన్నాయి.

నీటి మొక్కలు పెరిగే ఈ ప్రాంతంలో వేర్వేరు జోన్‌లు ఉన్నాయి. గతంలో ఈ నదిని ప్రమాదకరమైన ప్రాంతంగా భావించేవారు. ప్రస్తుతానికి మాత్రం దీనిని మరింత అభివృద్ధి చేసి, గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే బాగుంటుందని పర్యాటకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పరిశుభ్రమైన పాల ఉత్పత్తిలో మెళుకువలు..!



పరిపూర్ణ ఆరోగ్యంతో ఉన్న పాడిపశువు పొదుగు నుంచి నిర్దేశించిన వినియో 'పరిశుభ్రతా ప్రమాణాలను పాటిస్తూ పూర్తిగా పిండిన ద్రవాన్ని పాలుగా పేర్కొనవచ్చు. అయితే పశువు ఈనిన వారం రోజుల తర్వాత తీసినవే పాలుగా పరిగణించబడతాయి. ముర్రుపాలకు, పాలకు జీవ రసాయనకంగానే గాక భౌతికంగా కూడా చాలా తేడాలున్నాయి. ముర్రుపాలు కలిసిన క్యానులలోని పాలన్నీ త్వరగా విరిగిపోయే ముప్పు ఉంటుంది. పశువుల చెల్లించి నుంచే గాక పాలు పిండే వ్యక్తులు, వాడిన పాత్రలు, పరికరాల ద్వారా అనేక సేకరిస్తు వ్యాధిక్రిములు పాలలో ప్రవేశించి అందులో లభించే శ్రేష్ఠమైన మాంసకృత్తులు, ఎక్కువ విటమిన్లు, ఖనిజాల వంటి పోషకాల వల్ల వేగంగా వృద్ధిచెంది వినియోగదారుల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి.

పైగా పాలను త్వరగా రోగగ్రస్త పులియజేసి, విరుగగొట్టి తర్వాత తక్కువ సమయంలోనే స్థాయిత 33 మురిగిపోయేటట్లు చేస్తాయి. పాలు పులియకపోయినప్పటికీ పిండిన తర్వాత వేలాది క్రమక్రమంగా గంట గంటకు సహజమైన సువాసన, రుచి, నాణ్యతలను ప్రమాదం కోల్పోతూ ఉంటాయి. క్షయ, బ్రూసెల్లోసిస్, న్యూమోనియా, మెదడువాపు, ?? గర్భవాతం, కామెర్లు, అతిసారం వంటి అనేక రకాల బ్యాక్టీరియా, వైరస్, అటువ పంగస్ వ్యాధి క్రిములు పాల ద్వారా మనుషులకు సంక్రమించి ప్రాణహాని రసాయ కలిగించే ముప్పు కూడా ఉంది. పాలకు సమీపం నుంచి ఎటువంటి వాసనలైనా త్వరగా పీల్చుకొనే స్వభావం ఎక్కువగా ఉంటుంది గనుక పాకల్లోని పశువుల వ్యర్థాలు, రవాణాలో పక్కనే ఉండే ఘాటైన పదార్థాలు, వంటశాలలో వెల్లుల్లి, ఉల్లి, ఇతర మసాలా దినుసుల వాసనలను పీల్చుకొని వృద్ధి పాలు సహజ వాసనకు దూరమవుతాయి.

ఒకప్పుడు మనం పెరట్లో పిండిన పాలను కొన్ని నిమిషాల్లోనే కాసి పులియ వినియోగించుకోవటం వల్ల అశుభ్రమైన పాలవల్ల వచ్చే సమస్యలు ఒక పట్ల ఇంటికి లేదా స్థానిక వినియోగదారులకు మాత్రమే పరిమితం అయ్యేవి. పాలు ఖచ్చి శుభ్రత పట్ల ఎక్కువ శ్రద్ధ చూపితే పచ్చిపాలను కూడా పొరుగు పట్టణాలకు వచ్చి దే. మంచి నాణ్యతతో తరలించి ఎక్కువ ధరలు పొందే అవకాశాలుంటాయి కేంద్రా 5 పైగా ఇప్పుడు అనేక డెయిరీలు కిలో వెన్నకు 700 రూపాయలకు పైగా ధర పాలను చెల్లించి పొరుగు జిల్లాల్లోనే గాక పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పాలను స్వల్పం ఒక సేకరిస్తున్నాయి. దీనివల్ల అధిక ఆదాయాలు పొందాలంటే పరిశుభ్రత పట్ల తరలిం ఎక్కువ శ్రద్ధ పెట్టవలసిన అవసరం చాలా ఉంది.

ఇప్పుడు ఒక గ్రామీణ కమతంలోని ఒక క్షయరోగగ్రస్త పశువు లేదా పాడి రోగగ్రస్త పాలుపిండే వ్యక్తి వల్ల కలుషితమైన పాలు గ్రామస్థాయి, జిల్లా వాటి 'నే స్థాయిల్ని దాటి రాష్ట్ర-జాతీయ స్థాయిలో పంపిణీ జరిగే పాలలో ప్రవేశించి పాలు త వేలాది మంది పాల వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు కలిగించే బను ప్రమాదముంది. అటువంటి పాలతో కలిసిన లక్షల లీటర్ల పాలు సైతం ఉంచే పాలకు "పు త్వరగా నాణ్యతను కోల్పోయి పాల వ్యాపార సంస్థలు నష్టపోవటం ఎస్.

అటువంటి నష్టాలను నివారించడానికి పాలలో కృత్రిమమైన హానికర యాని రసాయనాలను కలిపే చట్టవ్యతిరేకతకు పాల్పడటం కూడా జరగవచ్చు.

పరిశుభ్రమైన పాలు: పరిశుభ్రమైన పాలలో ఎటువంటి రక్తపు చారికలు, కుదపలు, వెంట్రుకల మెరుగు న్నారు. క్రిమికీటకాలు, అన్య పదార్థాలు



ఉండకుండా, స్వచ్ఛమైన సువాసన కలిగి గే పరిసరా పాలైతే స్వచ్ఛమైన తెలుపు, ఆవు పాలైతే స్వల్ప పసుపు రంగుతో ఉండాలి నిర్మూలి రసాయనాలు కలిసిన పాలు మాత్రమే సాధారణ ఉష్ణోగ్రత స్థితిలో 5. ఎవ గంటకు మించి ఉంటాయనే వాస్తవాన్ని వినియోగదారులు కూడా గ్రహించాలి ఇంటికి చేరిన పాలను ఆలస్యం చేయకుండా వెంటనే కాచుకో యోగి చాలా మంచిది.

అయితే టెట్రాప్యాకింగ్లో ఉన్న పాలు మాత్ర కొన్నినెలల వరకు సాధారణ ఉష్ణోగ్రతలలో నిల్వ ఉంటాయి.నాణ్యత: ప్రస్తుతం ప్రపంచంలోనే మనదేశం పాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. మన పాలు -పాల ఉత్పత్తులకు విదేశాల్లో గిరాకీ క్రమక్రమంగా పెరుగుతోంది. మన ఉత్పత్తుల నాణ్యత పూర్తిగా యంత్రాలతో పాలు పిండే ఆధునిక విదేశీ డెయిరీలలోని పాల నాణ్యతకు దీటుగా ఉండనందున కొన్ని దేశాలు లోగడ మన గ్రామీణ పాడి కమతాలలో చేతులతో పాలు పిండుతున్నారనే నెపంతో దిగుమతులకు కొంతకాలం అభ్యంతరాలు వ్యక్తం చేశాయి.

## ఒక ఎకరంలో 15 రకాల పంటలను పండిస్తున్న మహిళా రైతు..!



మహారాష్ట్రకు చెందిన ఆదర్శ మహిళా రైతు వనిత ఎకరా పొలంలో ఏడాది కాలంలో పదిహేను రకాల పంటలను సాగు చేస్తున్నారు. దీనికోసం ఒక ఎకరా నమూనా సేద్య పద్ధతిని ఆమె అనుసరిస్తున్నారు. మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లా చినీ వనిత స్వగ్రామం.. 35 ఏళ్ల వనితా బాల్ భీమ్ నెట్టి 2014 నుంచి ఒక ఎకరా నమూనా సేద్య పద్ధతిలో పంటలను సాగు చేస్తున్నారు. తన కుటుంబానికి సరిపడా సేంద్రియ, పోషకాహారాన్ని అందిస్తున్నారు. దాంతోపాటు మంచి నికరాదాయాన్ని ఆర్జిస్తున్నారు. నలుగురు ఆడపిల్లలకు చదువు చెప్పిస్తున్నారు. స్తోమత లేకపోవడంతో ఎనిమిదో తరగతి వరకే చదువుకున్నారు. ఆ తరువాత ఆమెకు పెళ్లి చేశారు. అందుకే ఆడపిల్లలకు చదువు ఎంత అవసరమో వనితకు తెలుసు. అందుకే తన నలుగురు కూతుళ్లను పీజీ వరకూ చదివించి వారందరికీ ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయాలనుకున్నారు. నలుగురు ఆడపిల్లల్లో పెద్ద కూతురు డిగ్రీ చదువుతోంది. చిన్న కూతురు ఏడో తరగతి చదువుతోంది. అయితే ఆమె కలను నిజం చేసింది ఎకరా నమూనా సేద్య పద్ధతి.

వనిత, ఆమె భర్త బాల్భీమ్ ఇద్దరూ రైతులే. పంటల సాగుతో పాటు కుటుంబానికి తగిన ఆదాయం కోసం పాడి పశువులను సాకేవారు. అయితే ఎంత కష్టపడినా కూడా కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టమయ్యేది. 2014లో స్వయం శిక్షాన్ ప్రయోగ్ (ఎస్ఎస్పీ), కృషి విజ్ఞాన్ కేంద్రం (కేవీకే) సంస్థలు నిర్వహించిన ఒక శిక్షణా కార్యక్రమానికి వనిత హాజరయ్యారు. అక్కడే వనితకు ఈ ఒక ఎకరా నమూనా సేద్య పద్ధతి గురించి తెలిసింది.గ్రామీణ మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేసేందుకు ఎస్ఎస్పీ శిక్షణ ఇస్తుంది. ఆసక్తి ఉన్న మహిళలందరినీ సిద్ధగిరిలోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళతారు. అక్కడ ఒక ఎకరాలోనే వంద రకాల పంటలను సాగు చేయడాన్ని నేరుగా మహిళలకు చూపుతారు. కుటుంబంలోని సభ్యులందరికీ ఒక అవసరమైన పోషకాలను అందించేలా ఆ పంటలను ఎంపిక చేసి సాగు చేస్తున్నారు.

ఆ ఒక్క ఎకరా పొలంలోని పంటల వైవిధ్యం చూసి వనిత కూడా తన కుటుంబానికి అవసరమైన సేంద్రియ, పోషకాహారాన్ని అందించేందుకు ఒక ఎకరా నమూనా పద్ధతిలో వీలయినన్ని పంటలను సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. అలా నిర్ణయించుకోవడానికి కారణం ఉంది. వనిత భర్త మధుమేహం, అధిక రక్తపోటుతో జన్న బాధపడుతున్నాడు. అందుకే ఆమె కుటుంబ సభ్యుల ఆరోగ్యం గురించి ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారు. కాల సేంద్రియ సేద్యం చేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తన కుటుంబ సభ్యులకు అందించాలనుకున్నారు. పంట ఉత్పత్తులను మార్కెట్లో అమ్మటానికి కాదు. ఈ కారణాలన్నింటి రీత్యా ఆమె ఒక ఎకరా నమూన సేద్యపద్ధతిని పంటల సాగుకు ఎంచుకున్నారు.

%2014 కంటే ముందు తమ ఎకరాతో పాటు మరో రెండెకరాలు కౌలుకు తీసుకొని సాగు చేసేవారు. అందులో రకరకాల పంటలను సాగు చేసేవారు. ఇప్పుడు ఈ మూడెకరాల్లో ఎకరా నమూనా సేద్య పద్ధతిలోనే మిశ్రమ పంటలను సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. 2015లో మొత్తం 15 రకాల పంటలను సాగుచేశారు. అపరాలు, సిరిధాన్యాలు, కూరగాయల పంటలను ఎకరా నమూనా పద్ధతిలో సాగు చేశారు. ఎకరా పొలంలోనే రకరకాల పంటలను కలిపి సాగు వేయడం వల్ల పురుగుమందులు, ఎరువుల ఖర్చు తప్పింది. మరోవైపు భూసారం పెరిగింది. ఆ ఏడాది ఆమెకు మంచి దిగుబడి వచ్చింది. అందులో ఒక క్వింటా తమ ఇంటి అవసరాల కోసం ఉంచుకున్నారు. ఎకరాకు రూ.15 వేల ఖర్చయింది. ఖర్చులు పోను ఎకరాకు రూ. 20 వేల నికరాదాయం వచ్చింది. నా పొలంలో నీటి సంరక్షణ చేపట్టి భవిష్యత్తులో పళ్ల తోటలను సాగుచేయాలనేది నా ఆలోచన అంటారు వనిత.

## వేసవిలో కూరగాయల సాగు..!

ఏ పంటైనా సరే సరైన సమయంలో విత్తితే.. అదే ఆదాయానికి తొలి మెట్టు అవుతుంది. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసి ఎక్కువ దిగుబడులు పొందడానికి అనువైన పంటల్లో ఆకుకూరలు, కూరగాయలు ప్రధానమైనవి. వేసవి పంటలుగా ఇవి రైతులకి మంచి ఆదాయాన్ని తెచ్చిపెడతాయి. ఇక వేసవి విషయానికొస్తే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, అందుకు అనుగుణంగా ఉండే పంటలను ఎంపిక చేసుకోవడం అన్నిటికంటే ప్రధాన్యం. వేసవిలో పాలకూర కాకుండా అన్ని రకాల ఆకుకూరలు ఎంచుకోదగినవే. పంట ఎంపికలో వేసవికి అనుకూలమైన వితనాన్ని ఎంచుకోవడం కూడా ముఖ్యమే.

టమాట: మారుతం, పీ.కే.ఎమ్-1 రకాలు కొంత వరకు ఉష్ణోగ్రతను తట్టుకుంటాయి. అయినప్పటికీ టమాట మరీ ఎక్కువ ఎండ తాకిడి తట్టుకోలేదు. కాబట్టి అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రదేశాల్లో టమాట సూచించదగినది కాదు.వంగ: వేసవికి సరిపడే రకాలు పురే క్లస్టర్ లాంగ్, శ్యామల, భాగ్యమతి, గులాబీలు.బెండ: వేసవిలో పండించేందుకు అనువైనవి ఆర్కా అనామిక, ఆర్కా అభయ.

తీగజాతి విషయానికొస్తే..

దోస: ఆర్.ఎన్. ఎస్. ఎమ్ 1, 3.

కాకర: పాళీ, ప్రాచి, అర్క హరిత

బీర: ఎమ్. ఎస్ %-- 401,403

%సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

మొదటగా ప్రధాన క్షేత్రాన్ని సిద్ధం చేసుకోవడానికి భూమిని 3-4 సార్లు చదును చేయాలి. పశువుల ఎరువుని కలిపి కలియ దున్నాలి. చిన్న మడులుగా చేసుకుని వంగ, టమాట, బెండ వంటి కూరగాయల్ని నాటుకోవచ్చు. తీగ జాతి కాయగూరలు అయితే బొద్దులను 60సెం.మీ దూరంలో వేసుకోవాలి. బోది గట్టుపైన లోపల వైపుగా విత్తుకోవాలి. అదే ఆకుకూరల సాగు అయితే చదునైన చిన్న చిన్న మడులను తయారు చేసుకోవాలి. విత్తనాలను విగా నాటుకోవాలి. అలా చేయడం వల్ల ఒకసారి పండించిన పంటలో నష్టం వచ్చినా మరో విడతలో లబ్ధి పొందవచ్చు. సీడ్లింగ్ ట్రేలలో నారును పెంచుకుంటే మొక్కలు దృఢంగా ఉంటాయి. ఇలా చేయడం వల్ల నారు చీడపీడలకు దూరంగా ఉండటమేగాక నారు మొత్తం ఒకే సైజులో ఉంటుంది. తీగ జాతి మొక్కలను 20-25 రోజుల వయసు గల మొక్కలను ట్రే లలో పెంచుకుని నాటితే త్వరగా కాపు వచ్చే అవకాశం ఉంటుంది. వేసవిలో మొక్కలు సాంద్రత ఎక్కువగా ఉండాలి.



## వెద విధానంలో వరి సాగు..

## "ఆదాయం బహుబాగు"!



ఈ రకమైన సాగు చాలా కాలం నుండి ఆచరణలో ఉంది, కానీ ఇటీవలి సంవత్సరాల్లో మరింత మంది రైతుపొలాలను తడి సంప్రదాయ పద్ధతులమాదిరిగా కాకుండా, పొడి గా ఉండే ప్రత్యక్ష సాగు కు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. వెద విధానపు వరి సాగులో ఎలాంటి ప్రత్యేక భూ తయారీ విధానము(ధమ్ము చేయడం) లేకుండా, పొడిగా ఉండే భూమి దున్నబడుతుంది మరియు విత్తనాలు ఒకే సమయంలో నాటబడతాయి. దీని యొక్క ప్రయోజనం ఏమిటంటే, విత్తనాలు వరసల్లో ఏకరీతి లోతులో నాటబడతాయి మరియు వరసల మధ్య ఏకరీతిగా ఖాళీ ఉంటుంది, ఇది మొక్క ఎదుగుదలకు మంచి అవకాశాన్ని అందిస్తుంది. అయితే సంప్రదాయ పద్ధతిలో ఎకరానికి 25 నుంచి 30 కిలోల విత్తనాలు అవసరం. వెద విధానంలో 13 నుంచి 15 కిలోల విత్తనాలు మాత్రమే సరిపోతాయని తెలిపారు. విత్తనాలు రెండు మూడు రోజులు నానబెట్టి తర్వాత కూలీల ద్వార కానీ లేదా సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్లర్ ఉపయోగించడం ద్వారా ఒక నెల సమయం ఆదా చేయబడుతుంది మరియు వరి నాట్లుపై పెట్టుబడి పెట్టిన మొత్తం కూడా ఆదా చేయబడుతుంది, ఎందుకంటే పొడి ప్రత్యక్ష సాగులో కార్మికుల ఆవశ్యకత తక్కువగా ఉంటుంది.

మరీ ముఖ్యంగా, ఇది సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే విత్తనం యొక్క ఆవశ్యకతను 50 శాతం కంటే ఎక్కువ మరియు నీటి ఆవశ్యకతను గణనీయంగా తగ్గిస్తుంది. పంట ఖర్చు తగ్గించడమే కాకుండా ఇది సంప్రదాయ చిత్తడి నేల వరి కంటే మెరుగైన దిగుబడిని ఇవ్వడం వలన, రాష్ట్రంలో వరి సాగులో పొడి నేరుగా విత్తడానికి ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.ఈ పద్ధతిని గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా అవలంబిస్తున్నారుఇటీవలి కాలంలో కృష్ణా జిల్లా రైతు, తెలంగాణ సీఎం ల మధ్య పొడి ప్రత్యక్ష విత్తే పద్ధతి(వెద విధానపు వరి సాగు) చర్చ.ెలంగాణ సీఎం కె. చంద్రశేఖర్ రావు గారి నుంచి ఫోన్ కాల్ ద్వారా పిలుపు అందుకున్న కృష్ణా జిల్లా ఘంటసాల పాలెంకు చెందిన రైతు ప్రసాద్ రావు మాట్లాడుతూ, వరి సాగు కోసం తాను అవలంబించిన డ్రిల్ సీడింగ్ పద్ధతి సంప్రదాయ పద్ధతి నర్సరీ, ట్రాన్స్ ప్లాంటేషన్ కంటే మెరుగైన ఫలితాలను ఇచ్చిందని వివరించారు.

## పీతల సాగుకు పెట్టుబడి..!



సాధారణంగా పీతలను రెండు విధాలుగా పెంచుతారు. ఒకటి విత్తనం ద్వారా చేపట్టే కల్చర్. రెండోది గుల్లవిడిచిన పీతలను సేకరించి షెల్ గట్టిపడే వరకు పెంచే పద్ధతి. దీన్నే ఫాటనింగ్ అని కూడా అంటారు. హేచరీల నుంచి పిల్లలను సుమారు 100-150గ్రా.ల సైజు ఉన్నప్పుడు తీసుకొచ్చి, పెంపకం చేపడితే దాదాపు ఏడాది పాటు వీటిని పెంచాల్సి ఉంటుంది. కానీ పెద్దసైజు పీతలను మాత్రం మత్స్యకారుల నుంచి కొనుగోలుచేసి, రెండు మూడు నెలల పాటు చెరువులో పెంచుతుంటారు. ఆ తర్వాత శరీరంపై పెంకు గట్టిపడగానే మార్కెటింగ్ చేస్తుంటారు. ఈ బాక్సు కొనుగోలు చేయాలంటే దాదాపు ఒక్కో దానికి ధర రూ.50 పడుతుంది. అంటే వెయ్యి బాక్సులు, పీతలకు కలిపి దాదాపు రూ.లక్షకు పైనే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. పీతలకు దాణాగా ట్రష్ ఫిష్ అందివ్వాలి. కిలో దాణాకు ధర రూ.30-40 వరకు పలుకుతుంది. ఇందులో పీతలకు పెద్దగా ఖర్చేమీ లేనప్పటికీ, ఎప్పటికప్పుడు పీతలను పర్యవేక్షించాలి. కాబట్టి కూలీల అవసరం ఉంటుంది. వారికే అధిక ఖర్చవుతుంది.

సాధారణంగా మీరు 10వేల బాక్సుల్లో పెంచుతున్నారనుకుంటే.. దాదాపు అవి మీకు లక్షల్లో ఆదాయం తెచ్చిపెడతాయి. ఎందుకంటే జాతీయ మార్కెటింగ్తో పోలిస్తే.. అంతర్జాతీయ మార్కెటింగ్తోనే ఇందులో అధిక లాభాలు పొందవచ్చు. మీరు కిలో పీతలు పెంచడానికి ఖర్చు రూ.500 పెడుతున్నారనుకుంటే.. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధర ప్రకారం కిలోకు దాదాపు ధర రూ.750-800 పైనే ఉందని కొందరు రైతులు చెబుతున్నారు. దాదాపు నెల నుంచి రెండు నెలల సమయంలోనే పీతలు గుల్లవిడుస్తాయి. కాబట్టి వాటిని సేకరించి ప్యాక్ చేసి %--% 20గ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పెట్టి మార్కెటింగ్ చేస్తారు. ఇలా ఫ్రీజింగ్ చేసిన పీతలను సింగపూర్, మలేషియాకు ఎగుమతులు చేస్తూ.. మంచి లాభాలు పొందవచ్చని రైతులు అంటున్నారు. ఈ పీతల పెంపకంలో ప్రభుత్వాల ప్రోత్సాహం కరువైందని రైతులు వాపోతున్నారు. అవగాహన కల్పించి కొంతవరకు రాయితీలు ఇస్తూ.. రైతులను ప్రోత్సహిస్తే చేపల పెంపకం కంటే పీతలే ఎక్కువ లాభాలను తెచ్చిపెడతాయని అభిప్రాయపడుతున్నారు.